≫ 91మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 12మందికి పద్మ పరస్కారాలు లభించాయి. ఆధ్యాత్మిక విభాగంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామితోపాటు కమలేశ్ డి పటేల్‌ను పద్మభూషణ్‌కు ఎంపిక చేశారు. తెలంగాణ నుంచి పద్మశ్రీకి ఎంపికైనవారిలో మోదుగు విజయ్‌గుప్తా(సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం), పసుపులేటి హనుమంతరావు(వైద్యం), బి.రామకృష్ణారెడ్డి(సాహిత్యం, విద్య)..ఆంధ్రప్రదేశ్ నుంచి పద్మశ్రీకి ఎంపికైనవారిలో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, కోట సచిదానందశాస్త్రి,సివి రాజు (కళలు), గణేశ్ నాగప్ప, అబ్బారెడ్డి నాగేశ్వరరావు (సైన్స్ అండ్ ఇంజినీరింగ్), సంకురాత్రి చంద్రశేఖర్(సామాజిక సేవ), ప్రకాశ్ చంద్రసూద్((సాహిత్యం, విద్య) ఉన్నారు. పద్మ విభూషణ్‌కు ఎంపికైన వారిలో సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు ములాయంసింగ్ యాదవ్ (మరణానంతరం), బాలకృష్ణ జోషి (మరణానంతరం, గుజరాత్), కర్నాటక మాజీ సిఎం ఎస్ఎం కృష్ణ, తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ ఉన్నారు. పద్మభూషణ్‌కు ఎంపికైనవారిలో ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి భార్య సుధామూర్తి, పారిశ్రామికవేత్త కుమారమంగళం బిర్లా ఉన్నారు.



ఈజిప్టు అధ్యక్షుడు ఎల్‌సిసి, ప్రధాని మోదీ సమక్షంలో బుధవారం న్యూఢిల్లీలో రెండు దేశాల మధ్య జరిగిన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. ముఖ్యమైన నిర్ణయం అమలు.

**వృషభం:** ఆలోచనలు ఫలిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. వాహన యోగం.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కన్య:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ధన లాభ సూచన.

**తుల:** సాహస నిర్ణయాలు అమలు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. చిరు వ్యాపారులకు లాభం.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. పెట్టుబడులు లభిస్తాయి.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తూర్పు లద్దాఖ్‌లో 26 గస్తీ పాయింట్లు కోల్పోయాం



## కేంద్రానికి లేహ్ ఎస్‌పి నివేదిక - బఫర్‌జోన్ల పేరుతో ఆక్రమణకు చైనా యత్నం

**న్యూఢిల్లీ, జనవరి 25:** తూర్పు లద్దాఖ్‌లోని మొత్తం 65 గస్తీ పాయింట్లలో 26 కోల్పోయామని అక్కడి సీనియర్ అధికారి ఒకరు ప్రభుత్వానికి గత వారం నివేదిక అందించారు. ఈ విషయాన్ని జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుతం తూర్పు లద్ధాఖ్ కారాకోరం పాస్ నుంచి చుమూర్ వరకు మొత్తం 65 పెట్రోలింగ్ పాయింట్లు ఉన్నాయి. వాటిలో భారత సాయుధ బలగాలు క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలి. కానీ, 26 చోట్లకు మన బలగాలు వెళ్లలేకపోతున్నాయ్ని అని లేహ్ ఎస్‌పి పిడి నిత్య కేంద్రానికి పంపిన నివేదికలో పేర్కొన్నారు. ఈ నివేదికను ఆమె గతవారం ఢిల్లీలో జరిగిన పోలీస్ అధికారుల సదస్సులో కేంద్రానికి సమర్పించారు. ఆ సదస్సులో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, ఎన్‌ఎస్‌ఎ అజిత్ దోబాల్ కూడా పాల్గొన్నారు. భారత్ గస్తీ నిర్వహించలేకపోతున్న భూభాగాలను కలిపేసుకునేందుకు చైనా యత్నిస్తోందని ఆ నివేదికలో హెచ్చరించారు. ఆ ప్రాంతాల్లో బఫర్‌జోన్లను సృష్టించి సరిహద్దులను వెనక్కి నెడుతోందని పేర్కొన్నారు. అంగుళం తర్వాత అంగుళం ఆక్రమించే ఈ వ్యూహాన్ని సలామీ స్లైసింగ్ అంటారని నివేదికలో పేర్కొన్నారు. బఫర్ జోన్లలోని ఎత్తైన శిఖరాల్లో కెమెరాలు అమర్చి భారత దళాల కదలికల్ని పసిగడుతోంది. బఫర్‌జోన్‌లోకి మన బలగాలు ప్రవేశించగానే చైనా బలగాలు అభ్యంతరం చెబుతున్నాయి. ఆ ప్రదేశాలు తమ భూభాగాలని వాదిస్తున్నాయి. ఆ తర్వాత మరింత బఫర్‌జోన్ ఏర్పాటుకు యత్నిస్తున్నాయని నివేదిక పేర్కొన్నది. చైనా ఏకపక్షంగా సరిహద్దులను మార్చేందుకు యత్నిస్తోందని నెలరోజుల క్రితమే భారత్ ఆరోపించిన నేపథ్యంలో ఈ నివేదిక వెల్లడి కావడం గమనార్హం. గతేడాది డిసెంబర్ 9న భారత్..చైనా బలగాలు ఘర్షణ పడ్డాయి. గల్వాన్ ఘటన తర్వాత రెండు దేశాల బలగాల మధ్య జరిగిన పెద్ద ఘర్షణ ఇదే.

# భారత్ - ఈజిప్టు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం అయిదు ఒప్పందాలపై ప్రతినిధుల స్థాయిలో సంతకాలు



**న్యూఢిల్లీ, జనవరి 25:** రాజకీయ, భద్రత, రక్షణ, ఎనర్జీ, ఆర్థిక రంగాలకు సంబంధించిన అంశాలపై ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పెంపొందించే దిశగా బుధవారం భారత్-ఈజిప్టు దేశాలు అంగీకరించాయి. గురువారం జరిగే గణతంత్ర దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఈజిప్టు ప్రెసిడెంట్ అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసిని ప్రధాని నరేంద్రమోడీ స్వాగతించారు. ఉభయ దేశాల మధ్య ఉగ్రవాద దళాలు సైబర్ స్పేస్‌ను దుర్వినియోగం ద్వారా అంతకంతకు ముప్పు పెరుగుతున్నదని, ఉగ్రమూకలను, వారి కార్యకలాపాలను అంతమొందించేందుకు పరస్పర సహకారాన్ని మరింతగా దృఢపరుచుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయని ప్రధాని మోడీ అన్నారు. ప్రధాని మోడీ, ఈజిప్టు ప్రెసిడెంట్ ఎల్‌సిసి నేతృత్వంలో ప్రతినిధుల స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చల్లో రాజకీయ-భద్రత సహకారం, ఆర్థిక కార్యకలాపాలు, శాస్త్రీయ భాగస్వామ్యం, సాంస్కృతి రంగం, ముఖాముఖి సంబంధాలు, అలాగే ప్రాంతీయ, ప్రపంచ అభివృద్ధి అంశాలు వంటివి ఎజెండాలో ఉన్నాయి. వీటిపై విస్తృతస్థాయిలో చర్చలు జరుగుతాయి. ఈజిప్టు-భారత్ మధ్య ఉన్న యేళ్లనాటి బంధానికి ప్రతీకగా ఈసారి భారత్‌లో నిర్వహిస్తున్న జి-20 సదస్సుకు ఈజిప్టును ప్రత్యేక అతిథిగా భారత్ ఆహ్వానించిందని ప్రధాని మోడీ తెలిపారు. తమ ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కింద రాజకీయ, భద్రత, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక అంశాల్లో సుదీర్ఘకాలం కొనసాగేలా సహకార వ్యవస్థను నెలకొల్పనున్నామని ప్రధాని మోడీ అన్నారు. ప్రత్యేకంగా రక్షణ, భద్రత రంగాల్లో ఇండో-ఈజిప్టు మధ్య సహకారం అపరిమితంగా ఉంటుందని ప్రధాని మోడీ ఈ సందర్భంగా ప్రకటించారు. తమ దేశానికి భారత్ నుంచి పర్యాటకులు ఎక్కువగా రావాలని కోరుకుంటున్నామని ఆ దేశ ప్రెసిడెంట్ ఎల్‌సిసి అన్నారు. తమ రెండు దేశాల మధ్య ప్రాచీనకాలం నాటి నాగరికతలు ఉన్నాయన్నారు. ఇదిలా ఉండగా, ప్రతినిధుల స్థాయి చర్చల సందర్భంగా ఉభయ దేశాల ప్రతినిధి బృందాలు సాంస్కృతిక, యువజన వ్యవహారాల్లో సహకారం, సైబర్ సెక్యూరిటీ, ఐటి, పౌర ప్రసారాలకు సంబంధించి ఐదు ఒప్పందాలపై సంతకాలు చేశాయి. సామాన్యుల జీవితాల్లో మెరుగుదలకు తోడ్పడేలా చిన్న, మధ్యతరహా పరిశ్రమల మధ్య డిజిటల్ సంబంధాలు పెంపొందేలా ఓ శాశ్వతమైన ఏర్పాటుకు నాంది పలకాలని తాను ప్రధానమంత్రి మోడీకి విజ్ఞప్తి చేస్తున్నానని ఈజిప్టు ప్రెసిడెంట్ ఎల్‌సిసి అన్నారు. ప్రస్తుత చర్చల్లో రక్షణ రంగంలో సహకారంపై చర్చలు కొనసాగుతున్నాయని, అందుకు ఉదాహరణే తమ సంయుక్త సైనిక విన్యాసాలని ఆయన అన్నారు. అలాగే ఇక్కడి హైదరాబాద్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసార భారతి, ఈజిప్టుకు చెందిన నేషనల్ మీడియా అథారిటీ మధ్య ఒప్పందంపై ప్రతినిధుల స్థాయిలో సంతకాలు జరిగాయి. తమ దేశాన్ని సందర్శించాల్సిందిగా ప్రెసిడెంట్ ఎల్-సిసి ప్రధాని మోడీని ఈజిప్టుకు ఆహ్వానించారు. అలాగే తమ రెండు దేశాల మధ్య వైమానిక అనుసంధానం దిశగా చొరవ చూపాలని కోరారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 102 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,206

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 102 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,206కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,547మంది కోలుకోగా 1922 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,737కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,075కి చేరగా, 79,88,545 మంది వరకు కోలుకున్నారు.

# 30 మంది సిబిఐ అధికారులకు రాష్ట్రపతి సేవాపతకాలు

## రాష్ట్రపతి చేతులమీదుగా అందుకోనున్న అధికారులు



**న్యూఢిల్లీ, జనవరి 25:** గణతంత్రదినోత్సవం సందర్భంగా కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐలోని 30 మంది అధికారులు అందుకోనున్నారు. అందులోనూ చిన్నారులపై లైంగికనేరాలు, మహంత్ నరేంద్రగిరి హత్యకేసు, లాలూప్రసాద్ యాదవ్‌కేసులను దర్యాప్తుచేసిన అధికారులకు పోలీస్ పతకాలు లభిస్తున్నాయి. సిబిఐలోని ఆరురు అధికారులకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ లభిస్తోంది. 24 మందికి పోలీస్ మెడల్ లభిస్తోంది. వారికి మెరిట్‌సర్వీసెస్ కింద ఈపతకాలు లభిస్తున్నాయి. ఆన్‌లైన్ చిన్నారుల లైంగిక నేరాలు, పోర్నోగ్రఫీ వంటి వాటిపై దర్యాప్తుచేసిన జాయింట్ డైరెక్టర్ విప్లవ్ కుమార్‌చౌదరికి రాష్ట్రపతి పతకం లభించింది. మరో జాయింట్ డైరెక్టర్‌శరద్ అగర్వాల్‌కు సైతం రాష్ట్రపతి పోలీస్ పతకం లభించింది. ఆర్‌జెడి సుప్రీమో లాలూప్రసాద్‌యాదవ్; జార్ఖండ్‌జడ్జి ఉత్తమ్ ఆనంద్ హత్యకేసు, రెండేళ్ల చిన్నారి మృతికేసులు పర్యవేక్షించారు. డిఐజి గగన్‌దీప్ గంభీర్ నేషనల్ హైవే అథారిటీ అవినీతికేసులు పర్యవేక్షించారు. అగస్టా వెస్ట్‌ల్యాండ్ హెలికాప్టర్ల కొనుగోళ్లు, విజయ్‌మాల్యాకేసులు పర్యవేక్షించారు. జస్టిస్ ఎస్‌ఎన్ శుక్లాపై నమోదయిన కేసును కూడా ఈయనే పర్యవేక్షించారు. ఇక అదనపు ఎస్‌పిలు సత్య నారాయన్‌జాట్, తంగలియన్ మ3ఆంగ్, హెడ్‌కానిస్టేబుళ్లు అదూరామ్, గౌతమ్ చంద్రదాస్‌లు కూడా రాష్ట్రపతి విశిష్టసేవాపతకాలను అందు కుంటున్నారు.

# బిజెపి ఓటమి అనివార్యమే త్రిపుర మాజీ సిఎం సంచలన వ్యాఖ్యలు

**అగర్తలా, జనవరి 25:** త్రిపురలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. త్రిపురలోని జియానియా ప్రాంతంలో నిర్వహించిన సమావేశంలో త్రిపుర మాజీ సిఎం మాణిక్ సర్కార్ బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బిజెపి ఓటమి అనివార్యమేనని, ఈ ఎన్నికల్లో కాషాయ పార్టీని ఓడించేందుకు ఓటర్లు తమ తమ ప్రజాస్వామిక హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని కోరారు. గత అయిదేళ్ల పాలనలో బిజెపి ప్రతిపక్షాలను సమావేశాలు సైతం పెట్టించుకునేందుకు అనుమతించలేదన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో యుద్ధానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు మాత్రమే చరిత్ర సృష్టిస్తారని మాణిక్ వ్యాఖ్యానించారు. గత 58 నెలల పాలనలో అరాచకత్వంతో వ్యవహరించిన బిజెపి ఈ సారి త్రిపురలో అధికారంలోకి రాదన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి చర్యల్ని అవలంభిస్తోందంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఇప్పటికే ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలో పర్యటించారన్నారు. కానీ బిజెపి పాలనా వైఫల్యాలకు గాను ఆ పార్టీని ఓడించాలని డిసైడ్ అయ్యారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే బిజెపిని గద్దె దించేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మైనారిటీలు, గిరిజనులు, అన్నివర్గాల ప్రజలు నినదిస్తున్నారని మాణిక్ సర్కార్ వ్యాఖ్యానించారు. జిరానియా సబ్‌డివిజన్‌లో సిపిఐ సంస్థాగత కార్యక్రమాలను రహస్యంగా నిర్వహించుకోవాల్సి వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇక్కడ బిజెపి శ్రేణులు సిపిఐ పని ఇక అయిపోయిందని భావించాయని, కానీ ఈ రోజు జరిగిన సమావేశం వారి అంచనా తప్పని రుజువు చేసిందన్నారు. ప్రతికూల పరిస్థితుల్లో యుద్ధానికి సిద్ధంగా ఉన్న వ్యక్తులు మాత్రమే చరిత్ర సృష్టిస్తారని మాజీ సిఎం అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను హైజాక్ చేసినందుకు బిజెపి ప్రభుత్వాన్ని పారద్రోలాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌధరి పిలుపునిచ్చారు. త్రిపురలో మొత్తం 60 అసెంబ్లీ సీట్లు ఉండగా ఫిబ్రవరి 16న ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 2న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# పాక్‌కు ఆర్థిక సాయానికి ఐఎంఎఫ్ నో.. భారీగా పడిపోయిన విదేశీ మారక నిల్వలు

**ఇస్లామాబాద్, జనవరి 25:** పాకిస్థాన్‌కు మరోసారి ఆర్థిక సాయం అందించేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నిరాకరించింది. తమ ఆర్థిక పరిస్థితిని సమీక్షించేందుకు సహాయక బృందాన్ని పంపాలని పాకిస్థాన్ చేసిన విజ్ఞప్తిని ఐఎంఎఫ్ తిరస్కరించింది. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ సహాయపడుతుందని ఎంతో ఆశించారు. పాకిస్థాన్ కేంద్ర బ్యాంక్ వద్ద విదేశీ మారక నిల్వలు కనిష్ఠస్థాయికి అంటే 4.343 బిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. ఆ దేశానికి అవసరమైన నిత్యావసరాలను దిగుమతి చేసుకోవడానికి ఈ నిధులు కేవలం రెండు వారాలకు మాత్రమే సరిపోతాయి.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.53/VMC/CDB/2022-23, Dt.25-01-2023

1. Improvement of Footpaths at M.G.Road (4 works) Est. Rs.763.00Lakhs(14 Days)

Download/ Receipt of tenders for S.L.No.1 30.01.2023 to 13.02.2023

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.

S/d-
For COMMISSIONER
AE

# రవిశంకర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్

**బెంగళూరు, జనవరి 25:** ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురు శ్రీశ్రీ రవిశంకర్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. బెంగళూరు నుంచి తిరుపూర్ వెళుతుండగా సత్యమంగళం అటవీ ప్రాంతంలో చాపర్ అత్యవసరంగా దిగింది. దట్టమైన పొగమంచు కారణంగా మార్గం కనిపించకపోవడంతో చాపర్‌ను పైలట్ కిందికి దించాడు. తమిళనాడులోని ఈరోడ్ జిల్లా కడంపూర్ హిల్స్ గ్రామం ఉగిన్యాంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో హెలికాప్టర్ దిగడంతో స్థానికులు అక్కడ గుమిగూడారు. ఈ హెలికాప్టర్‌లో రవిశంకర్‌తోపాటు మరో నలుగురు ప్రయాణిస్తున్నారు. అందరూ క్షేమంగానే ఉన్నట్లు సమాచారం. వాతావరణం అనుకూలించే వరకు రవిశంకర్ తన సహాయకులతో పాటు అక్కడే వేచి ఉన్నారు.

# వర్సిటీల్లో మోడీ డాక్యుమెంటరీ ప్రదర్శనపై ఉద్రిక్తతలు జామియా మిల్లియా, జెఎన్‌యుల్లో విద్యార్థుల నిరసనలు

**న్యూఢిల్లీ, జనవరి 25:** జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో బిబిసి డాక్యుమెంటరీని ప్రదర్శించేందుకుప్రయత్నిస్తున్నారన్న సమాచారం తీవ్ర ఉద్రిక్తతలను రేపింది. ఇప్పటికే కేంద్రం అన్ని సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లను బిబిసి సీరియల్‌ను ప్రసారంచేయవద్దని ఆదేశించిన సంగతి తెలిసిందే. ప్రధానిమోడీపై చిత్రించిన ఈసీరియల్ చివరకు ప్రపంచదేశాల్లో తీవ్ర చర్చనీయాంశం అయింది. దీనిపై జామియా మిల్లియా విద్యార్థులు ఈ డాక్యుమెంటరీని చూడాలనినిర్ణయించడంతో పోలీసులు రంగప్రవేశంచేయాల్సి వచ్చింది. కొందరు విద్యార్థినాయకులు బ్యానర్లు చేతపట్టి నినాదాలుచేసారు. సీరియల్‌ను నిషేధించడంపై వారుత ఈవ్రనిరసన ప్రకటించారు. వెంటనే పోలీసులు రంగంలోనికి దిగారు. టియర్‌గ్యాస్, వాటర్‌కానన్లు అక్కడికి చేరుకున్నాయి. ఆగ్నేయ ఢిల్లీలోని యూనివర్సిటీ గేట్లను మూసివేసారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అనధికారిక గుమికూడటాలను అనుమతించబోమని వర్సిటీ అదికారులు సర్క్యులర్ జారీచేసారు. ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థినాయకులు ఈ నిరసన ప్రదర్శనలకు తావిచ్చారు. ఫేస్‌బుక్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రదర్శిస్తామని హెచ్చరించారు. 2002లో గుజరాత్‌ముఖ్యమంత్రిగాపనిచేసిన హాయాంలో ప్రధాని మోడీపై ఈ డాక్యుమెంటరీ తీసారు. ప్రభుత్వంలో ఈ డాక్యుమెంటరీ తీవ్ర వివాదాన్ని రేపింది. విపక్షాలు ఈ సెన్సార్‌షిప్ ఏకపక్షం అంటూ తీవ్ర ధుమారంరేపాయి. ఇదేవిధంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీ విద్యార్థులు కూడా ఈ డాక్యుమెంటరీ ప్రదర్శనకు తావీయడంతో తీవ్ర ఉద్రిక్తతలు రేగాయి. ఇంటర్నెట్, విద్యుత్ సదుపాయాలను బంద్‌చేసారు. చీకట్లోనే డాక్యుమెంటరీని ఫోన్ స్క్రీన్‌లపై వాచ్‌చేసారు. వారి ల్యాప్‌టాప్‌లపైనా ఇతరులకు చూపించారు. చివరకు ఒక నిరసన ర్యాలీతో ఆందోళన విరమించారు. జెఎన్‌యు అధికారులు ఇలాటి చర్యలకు పాల్పడిన వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని ఇలాంటి చర్యలు క్యాంపస్‌లో శాంతి సామరస్యవాతావరణాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. గుజరాత్‌లో మూడురోజులపాటు 2002లో జరిగిన అల్లర్లు, హింసలో సుమారు వెయ్యి మందికిపైగా చనిపోయారు. రాష్ట్రపోలీసులు కూడా తీవ్రస్థాయి అభియోగాలను ఎదుర్కొన్నారు. గోద్రాలో యాత్రీకులను తీసుకెళుతున్న రైలు బోగీని దహనంచేయడంద్వారా 59 మంది సజీవదహనం కావడంపై ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరాయి. దీనితో ఆనాడు ప్రతిగా జరిగిన హింసలో వెయ్యిమందికిపైగా చనిపోయారు.

# పంజాబ్‌లో ఇద్దరు మహిళా అధికారులకు

## ఒకేసారి డిజిపిలుగా పదోన్నతి



**చండీగఢ్, జనవరి 25:** పంజాబ్‌లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి) స్థాయికి పదోన్నతి పొందిన ఏడుగురు పోలీసు అధికారుల్లో ఇద్దరు మహిళా ఐపిఎస్ అధికారులకు చోటు దక్కింది. గురుప్రీత్‌కౌర్ డియో, శశిప్రభ ద్వివేది అనే ఇద్దరు మహిళా అధికారులకు ఒకేసారి డిజిపిలుగా పదోన్నతులు లభించాయి. ఒక రాష్ట్రంలో ఇద్దరు మహిళా అధికారులకు డిజిపిలుగా ఒకేసారి పదవులు లభించడం ఇదే మొదటిసారి అన్నది గమనార్హం. 1993 బ్యాచ్‌కి చెందిన ఐపిఎస్ అధికారియైన గురుప్రీత్‌కౌర్ డియో..పంజాబ్ మహిళా పోలీస్ విభాగంలో మొదటి ఐపిఎస్ అధికారి కూడా.. గతంలో మహిళల వ్యవహారాలతోపాటు అదనపు డిజిపి బాధ్యతల్ని కూడా ఆమె నిర్వహించారు. చీఫ్ ఆఫ్ డ్రగ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్(క్రైమ్), బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అడిషనల్ డిజిపిగా ఆమె పని చేశారు. తన పదోన్నతిపై ఆమె స్పందిస్తూ..డిజిపిగా అవకాశం లభించినందుకు ఆనందంగా ఉందన్నారు. 1993 ఐపిఎస్ బ్యాచ్‌కి చెందిన శశిప్రభ ద్వివేది..2021లో పంజాబ్ లోక్‌పాల్ ఎడిజిపిగా నియమితులయ్యారు. శశిప్రభ ద్వివేది గతంలో మానవ అభివృద్ధి వనరుల ఎడిజిపిగా, స్త్రీ, శిశు వ్యవహారాల ఎడిజిపిగా, పంజాబ్ పోలీస్ ఎలెక్షన్ సెల్ అడిషనల్ నోడల్ ఆఫీసర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. తన పదోన్నతిపై శశిప్రభ ద్వివేది స్పందిస్తూ నిజాయితీగా విధులు నిర్వర్తించాలని, చట్టాన్ని గౌరవించాలని తనశాఖ ఉద్యోగులకు సూచించారు.

# ప్రపంచదేశాల్లో 67.38 కోట్లకు పెరిగిన కేసులు 67.50 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, జనవరి 25:** ప్రపంచదేశాల్లో కరోనా వేరియంట్లరూపంలో విస్తరిస్తోంది. చిన్న చిన్న దేశాలకు ఈ ఉప వేరియంట్లు మరింతగా ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 67.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.50 లక్షలమంది చనిపోయారు. మరో 44,271 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.58కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.01 లక్షల మంది చనిపోయారు. మరో 6780 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.30 కోట్లమందికికరోనాసోకి 15.93 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 11.79 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.05 లక్షలమంద ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.21 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. మరో 17.244 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.65కోట్లకుపైగా నమోదుకాగా మరో 14. లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.76 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.46 లక్షలమందిచనిపోయారు. మరో 10,253 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.56 కోట్లకుపైగానమోదుకాగా మరో 6.40 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,474 మందిచనిపోయారు.

# కాంగ్రెస్‌ను వీడిన ఎకే ఆంటోనీ తనయుడు



**న్యూఢిల్లీ, జనవరి 25:** ప్రధాని మోడీపై బిబిసి తీసిన డాక్యుమెంటరీ తీవ్ర వివాదానికి దారి తీసింది. ఈ డాక్యుమెంటరీని వ్యతిరేకిస్తూ పోస్ట్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. తాను చేసిన ట్వీట్‌ను వెనక్కి తీసుకోవాలంటూ వచ్చిన ఒత్తిడి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బిబిసి డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులన్నింటిని బ్లాక్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇదివరకే సామాజిక మాధ్యమ సంస్థలకు ఆదేశాలు ఇచ్చింది. దీనిని సెన్సార్‌షిప్ అంటూ విపక్షాలు తప్పుపడుతున్నాయి. నిజాలు ఎప్పటికైనా బయటకు వస్తాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా వ్యాఖ్యానించారు. ఈ సమయంలో గాంధీ కుటుంబసన్నిహితుడు ఏకే ఆంటోనీ తనయుడు అనిల్ ఆంటోనీ నుంచి మోడీకి అనూహ్య మద్దతు లభించింది. బిజెపితో అభిప్రాయభేదాలు ఉన్నప్పటికీ, రాజ్యాంగ సంస్థలపై బిబిసి అభిప్రాయాలు వెల్లడించడం మన సార్వభౌమత్వాన్ని అణగదొక్కడం కిందికే వస్తుందంటూ తీవ్రంగా స్పందించారు. 2002 గుజరాత్ అల్లర్ల కేసులో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఆయనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవంటూ సిట్ ఇచ్చిన క్లీన్‌చిట్‌ను సుప్రీంకోర్టు సమర్థించిన విషయం విదితమే. ఇక అనిల్ చేసిన ట్వీట్‌పై కాంగ్రెస్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. ఈ క్రమంలోనే ఆయన రాజీనామా చేశారు.

27వ వర్ధంతి
26 జనవరి 2023



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 27వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE

## పెద్దేరు ఎడమ కాలువ పనులు వెంటనే పూర్తిచేయాలి



**మాడుగుల, జనవరి25 ప్రభాతవార్త**

మాడుగుల మండలంలో అసంపూర్తిగా నిలిచి పోయిన పెద్దేరు ఎడమ కాలువ పునులు వెంటనే పూర్తి చేసి గిరిజనులకు సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న, గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇ.నరసింహామూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె భవాని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అసంపూర్తిగా నిలిచిపోయి పెద్దేరు ఎడమ కాలువను పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ పెద్దేరు ఎడమ కాలువ ద్వారా ఎల్ గవరవరం ఓంద్రివీధి ఎల్ క్రిష్ణపురం గదబవీధి పాతగవరవరం, కామకోటం, కోండ్లపాడు కొండవీధి, గ్రామాల్లో మూడు పంచాయితీలకు 1500 ఎకరాలకు సాగునీరు అందించాలని ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం కాలువ పనులకు భూసేకరణ చేసి రైతులకు డబ్బుకూడ చెల్లించి పనులు మొదలు పెట్టి అసంపూర్తిగా పనులు చేసి వదిలేశారని విమర్శించారు. గిరిజనులు భూములకు సాగునీరు అందిస్తే రెండు పంటలు పండించు కోవడంతో పాటు వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఉపముఖ్యమంత్రి ఎడమ కాలువ ద్వారా సాగునీరు అందిస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారని అసంపూర్తిగా నిలిచిపోయిన పెద్దేరు ఎడమ కాలువ పనులకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ఉత్తమ బిఎల్వోగా లక్ష్మీనారాయణ



**మాడుగుల జనవరి 25 ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మాడుగుల మండలం ఎల్ పొన్నవోలు వీఆర్వో, బూత్ లెవెల్ అధికారైన వి లక్ష్మినారాయణ రాష్ట్ర స్థాయి ఉత్తమ బిఎల్ఓగా ఎంపికయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ విశ్వ భూషణ్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ బిఎల్ఓ అవార్డు అందుకున్నారు. ఎన్నికల విధులు నిర్వహించడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని పనికి తగ్గట్టు లభించిందని తహశీల్దార్ పి.విరత్నం ప్రశంసిస్తూ అభినందించారు. అలాగే ఉపతహశీల్దార్ వి. సత్యనారాయణ వీఆర్వోలు అతడికి అభినందనలు తెలిపారు.

## 29న సృజన వాణి మాక్ గ్రాండ్ టెస్ట్

**మాడుగుల జనవరి 25 ప్రభాతవార్త**

సృజనవాణి, స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త సహకారంతో ఈనెల 29న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ మాక్ గ్రాండ్ టెస్ట్‌ను నిర్వహించనున్నట్టు నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి 12గం.ల వరకు మాడుగుల మండలం వీరవెల్లి గ్రామంలో గల సృజన వాణి స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఈ పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. ఫిబ్రవరి 5న జరగనున్న ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షా ఎలా ఉంటుంది అని విద్యార్థులకు వారం ముందుగా ఒక నమూనా పరీక్షా నిర్వహించడం వలన విద్యార్థులు ఒక పోటీతత్వం పెంపొందగాలదన్నార అలాగే ఓ.ఎంఆర్ షీట్ ఎలా నింపాలి, ఎలా బాబిల్ చేయాలి అనే అవగాహన విద్యార్థులలో వస్తుందనీ చెప్పారు. ఈ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చి ప్రోత్సహించబడునని తెలిపారు.

## చిరుధాన్యాలపై రైతులకు అవగాహన సదస్సు

**హుకుంపేట, జనవరి 25 ప్రభాతవార్త**



చిరుధాన్యాలను పండించడానికి రైతులు ముందుకు రావాలని గుంటూరు వ్యవసాయ పరిశీలకులు అరుణ్‌కుమార్ కోరారు. బుధవారం సూకూరు సచివాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుధాన్యాల సంవత్సరంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్య పంటలు విరివిగా పండించేందుకు ఈ నేలలో ఎంతో అనువుగా ఉంటాయని అందువలన ప్రతి రైతు చిరుధాన్యాలపై మొగ్గు చూపించాలని కోరారు. ఈ చిరుధాన్యాల పంటకు సంబంధించిన ప్రతి 250 ఎకరంలో ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి విభజిస్తే మంచి లాభదాయకంగా ఉంటాయని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి సరోజినీ మాట్లాడుతూ మండలంలో గతంతో పోలిస్తే ఇప్పుడు చిరుధాన్యాల సాగు తగ్గుముఖం పడుతూ వస్తుందని అందువలన చిరుధాన్యాల ఉత్పత్తి పెరగడం కోసం మేలు రకాలైన విత్తనాలు సబ్సిడీ ద్వారా అందజేస్తామని ఆమె తెలిపారు. స్థానిక సర్పంచ్ ధనసాని సత్యవతి రైతులు నారాయణ గ్రామ పెద్దలు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పాదయాత్రను సంఘీభావం



**హుకుంపేట, జనవరి 25 ప్రభాతవార్త**

తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలుగు దేశం పార్టీ మండల కార్యదర్శి సిరిగం సూర్యకాంతం అన్నారు. తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను సంఘీభావం తెలిపేందుకు అరకు నియోజకవర్గ కిరారి శ్రావణ్‌కుమార్ పిలుపుమేరకు వెళ్తున్న తెలుగుదేశం మండల పార్టీ నాయకులు బైక్ ర్యాలీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలన వల్ల ప్రజలు ఎంతగానో ఇసుక చెందుతున్నారని ప్రజలకు ఏ ఒక్క అభివృద్ధి ఫలాలు అందటం లేదని అలాగే మారుమూల గ్రామాల సైతం రోడ్లు విద్యా వైద్యం అందక ఎంతగానో అల్లాడుతున్నారని రాష్ట్ర ప్రజలకు ఆదుకునే బలమైన నాయకుడు కావాలని అది ఒక్క చంద్రబాబు పరిపాలన అవసరమని తెలుగుదేశం పరిపాలన ఎప్పుడు వస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రభుత్వం కాలంలో విద్యుత్ పెరుగుదల అధిక ధరలు పెరుగుదల నిత్యావసర ధరలు పెరిగి పేద ప్రజలు తీవ్ర గోసలో ఉందని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని వాటి కోసం ప్రజలు తొందరపడవలసిన అవసరం లేదని కోరారు. బాకూరు సర్పంచ్ వెంకటరమణ జ్ఞానప్రకాష్ సత్యవతి సర్పంచ్ తామర నారాయణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కంద మామిడి ఆశ్రమ విద్యార్థులకు వైద్య పరీక్షలు

**పాడేరు, జనవరి25, ప్రభాతవార్త**



ఐ.టి.డి.ఎ పాడేరు ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు పాడేరు డివిజన్‌లోని పాడేరు మండలం మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిగల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికల) కందమామిడిలో చదువుతున్న విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి జమాల్ బాషా తెలియజేశారు. బుధవారం నిర్వహించిన వైద్య శిబిరానికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మినుములూరు ఎం.ఎల్.హెచ్.పిలు, సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత, చర్మవ్యాధులు, దగ్గు, తక్కువబరువు, కంటి చూపు, చెవి, దంత సమస్యలు మున్నగు వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పాడేరు డివిజన్ లో ఉన్న 35 పి.హెచ్.సిల పరిధిలోని వైద్య శాఖ, విద్యా శాఖాధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక ద్వారా త్వరితగతిన వైద్య పరీక్షలను పూర్తి చెయ్యాలని సూచించారు. అత్యవసర వైద్యం అవసరమైన వారిని గుర్తించి ఉన్నతాసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనుమానిత సికిల్ సెల్ ఎనీమియా కేసులను గుర్తించి తదుపరి పరీక్షల కొరకు జిల్లా ఆసుపత్రి పాడేరు తరలించి తదుపరి నిర్ధారణ పరీక్షలు జరిపించాలని సూచించారు. వైద్యాధికారి క్షేత్రస్థాయి సిబ్బంది శిబిరానికి విధిగా హాజరుకావాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గూర్చి ఆరోగ్య విద్యను బోధించడం జరిగింది. కిచెన్ గదిని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. అనంతరం బంగారుమెట్ట అంగన్వాడీ కేంద్రం పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. అర్హులైన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రికార్డులను తనిఖీ చేశారు అంగన్వాడీ సిబ్బంది మరియు ఏ.ఎన్.ఎం సమిష్టిగా సేవలను అందిస్తూ ఎప్పటికప్పుడు వివరాలను రికార్డులో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరానికి జిల్లా టి.బి. పర్యవేక్షకులు వి.కిరణ్, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ (బాలికల) పాఠశాల కంద మామిడి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ కంద మామిడి ఎం.ఎల్.హెచ్.పి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతపల్లి ఐటిఐలో జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ

**చింతపల్లి జనవరి25 ప్రభాతవార్త**



చింతపల్లి స్థానిక ఐటిఐలో ప్రాంగణంలో జాతీయ 13వ ఓటరు దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజా రావు ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు సమావేశం ఏర్పాటు చేసుకుని ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి ఓటు గురించి పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి అందరూ కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణవేణి, సత్యనారాయణ, ఈశ్వరావు, గిరిబాబు, హరి రాము, రామప్రసాద్, ధనుంజయ, ఆనంద్, దొర, శివ, లక్ష్మి, పార్వతి, బుజంగరావు, లింగరాజు, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి



**పాడేరు, జనవరి25,ప్రభాతవార్త**

పాడేరు పట్టణానికి చెందిన డోకుపర్తి రాజశేఖర్(రాజేష్) (38) గుండెపోటు రావటంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఛాతీలో నొప్పి వస్తుందని ఆస్పత్రికి రాజశేఖర్ వెళ్ళాడు. చికిత్స పొందుతూనే రాజశేఖర్ మృతి చెందాడు. వృత్తి రీత్యా డ్రైవర్‌గా చేస్తున్న రాజశేఖర్ ఆకస్మికంగా గుండెనొప్పి రావడంతో మృతి చెందాడనే వార్త తోటి డ్రైవర్లు, స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అందరితో స్నేహంగా ఉంటూ సౌమ్యుడుగా ఉండే రాజశేఖర్ మృతి తీరని లోటు అని స్నేహితులు పేర్కొన్నారు. రాజశేఖర్ మృతదేహాన్నీ పాడేరు పట్టణంలో ఉన్న గృహానికి తరలించారు. గురువారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈయన తండ్రి ప్రసాద్ పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో డ్రైవర్ పనిచేస్తున్నారు. రాజేష్ ఆకస్మికంగా మృతి చెందటంతో పట్టణ వ్యాపారులు వారి కుటుంబానికి సంతాప సానుభూతిని తెలియజేశారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు కీలకం : తహశీల్దారు

**చింతపల్లి, జనవరి 25 ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కీలకం అని దేశ ప్రగతికి దిశా నిర్దేశం చేయడంలో దీని ప్రాధాన్యం వెలకట్టలేనిదని తహశీల్దారు ప్రసాద్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద విధ్యార్థినిలు, ఉపాధ్యాయులు, అధికారులతో ప్రతిజ్ఞ చేశారు. 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ రామారావు హెచ్ఎం కొండలరావు, ఆర్.కృష్ణమూర్తి, వీఆర్వో కృష్ణారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని బహిష్కరించండి

### నూతన ప్రజాస్వామిక విప్లవ పోరాటంలో భాగస్వాములుకండి

**జి.మాడుగుల, జనవరి 25 ప్రభాతవార్త**

గత 70సం.లుగా జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవాన్ని పాలక, దోపిడీవర్గాలు ఘనంగా జరుపుకుంటున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ఆంధ్ర ఒడిశా బార్డర్ స్పెషల్ జోనల్ కమిటీ తెలిపింది. మన భారత రాజ్యాంగమే ఒక వర్గస్వభావంతో కూడుకున్నదని అది ఉన్నతవర్గాలకు సేవచేస్తూ, పీడిత వర్గాలను అణిచిపెట్టడానికి ఒక బలమైన సాధనంగా పని చేస్తుందని అందులో ప్రజల పోరాట ఫలితంగా కొన్ని హక్కులు రూపొందించబడినప్పటికీ, అవి ఆచరణలో అమలుకు నోచుకున్నది చాలా తక్కువని అయినా వాళ్ళు రూపొందించిన రాజ్యాంగాన్ని అమలు చేయడానికి కూడా నేడు పాలకవర్గాలు సిద్ధంగా లేవని ఈ 70 ఏళ్ళలో భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, బడా భూస్వామ్య, దళారీ బూర్జువా, సామ్రాజ్యవాద ఎల్పీజీ విధానాలకు మరింత సేవ చేయడానికి అనుకూలంగా అనేక సవరణల్ని చేసి, రాజ్యాంగ స్వభావాన్ని మార్చివేశారని ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తన బ్రహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఎజెండాను అమలు చేయడానికి నయాభారత్ నిర్మాణం పేరుతో అన్ని వ్యవస్థల్లోకి తమ ఆర్ఎస్ఎస్ భావజాలంతో కూడిన వ్యక్తులను నియమించి ఆచరణలో రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తుందని అంతిమంగా రాజ్యాంగాన్నే రద్దు చేసి మనుధర్మశాస్త్రాన్ని ప్రవేశపెట్టే ఎజెండాతో ముందుకు సాగుతున్నదని నేడు దేశం బ్రహ్మణీయ హిందుత్వ ఫాసిజాన్ని ఎదుర్కొంటుందని దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం తీవ్ర ప్రమాదంలో చిక్కుకున్నాయని నేడు అన్ని పీడిత వర్గాల, సెక్షన్ల ప్రజలు, ప్రజాస్వామికవాదులు, నిజమైన దేశభక్తులు, లౌకికవాదులు బ్రహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని నిజమైన లౌకికవాదం, ప్రజాస్వామ్యం నూటికి 90 మందికి అనుకూలమైన విధానాలను రూపొందించి అమలు చేసే నూతన ప్రజాస్వామిక విప్లవ యుద్ధంలో భాగస్వాములు కావాలనీ, జనవరి 26న జరిపే గణతంత్ర దినోత్సవాలను బహిష్కరించాలని పిలుపునిస్తున్నామని అన్నారు.

## వీధి వ్యాపారులపై ఎందుకింత కక్ష

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

భీమిలి జోన్‌కి హెల్త్ ఇన్‌స్పెక్టర్‌గా కొత్తగా వచ్చిన శంకర్‌రావు వీధి వ్యాపారం చేసుకొని బ్రతుకుతున్న వ్యాపారులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని, ఇది మంచి పరిణామం కాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి శాసన సభ్యులు, మాజీమంత్రి అవంతి శ్రీనివాసరావు కలుగచేసుకొని స్థానిక చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. వీధి వ్యాపారులపై జోనల్ అధికారులు పెడుతున్న ఆంక్షలను నిరసిస్తూ భీమిలి జోనల్ కార్యాలయం వద్ద సుమారుగా 200 మంది వ్యాపారులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో ఇలాంటి అధికారిని ఎన్నడూ చూడలేదని అన్నారు. వీధివ్యాపారం చేసుకొని బ్రతుకుజీవుడా అంటూ బ్రతికేవారిపై ఎందుకింత కక్ష్య సాధింపని నిలదీశారు. కొత్తగా వచ్చిన హెల్త్ ఇన్‌స్పెక్టర్ వీధి వ్యాపారం చేసుకొనే వారిపై మాట్లాడే భాష మరీ దారుణంగా ఉందని అన్నారు. మహిళలు అని కూడా చూడకుండా దుర్భాష లాడుతూ, పరుష పదజాలం వాడుతున్నారని అన్నారు. వీధి వ్యాపారం చేసిన వారిలో పట్టభద్రుల విద్యావంతులు కూడా ఉన్నారని, అయినా సరే ఎందుకింత దురుసుగా ప్రవర్తిస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. హెల్త్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రావు కింది స్థాయి వ్యాపారులపై కూడా అసభ్యకరంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఎటువంటి అధికారిపై కూడా ఇలాంటి నిరసన చెపట్టలేదని కానీ భీమిలిలో కూడా ఇలాంటి సందర్భం వస్తుందని కలలో కూడా ఊహించలేదని గంటా నూకరాజు వాపోయారు. మహిళా వ్యాపారస్తులు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ తల్లి నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక

**భీమునిపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**



భీమిలి పట్టణ ప్రజల ఆరాధ్యదైవం, అమ్మలగన్న అమ్మ శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక, 2022వ సంవత్సరం ఉత్సవాలకు సంబంధించి జమా ఖర్చుల వివరాలు తెలియజేయుటకు సమావేశం ఏర్పాటు చేయడమైనదని శ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ 2022 వారు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం 26న గురువారం ఉదయం 10గం.లకు శ్రీ నూకాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణం జరుగుతుందని కావున భక్తులు యావన్మనంది ఈ సమావేశంలో పాల్గొని 2023వ సంవత్సరంకి సంబంధించి నూతన ఉత్సవ కమిటీ ఎన్నికలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నామన్నారు.

## ఘనంగా ఓటరు దినోత్సవ వేడుకలు

**భీమునిపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.భాస్కరరెడ్డి వారి ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గంలో ఓటరు దినోత్సవ వేడుకలు జరిగాయి. సదరు కార్యక్రమంలో కాలేజ్ స్టూడెంట్స్, అధికారులందరితో ఎం.ఆర్.ఓ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి ఘంట స్తంభం వద్ద మానవహారం చేసి, ప్రతిజ్ఞ చేయడమైనది. తదుపరి ఎం.ఆర్.ఓ. కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో వయోజన ఓటర్లకు సన్మాన కార్యక్రమం, వివిధ కాంపిటీషన్స్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమానాలు అందజేయడమైనది. సదరు కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, జోనల్ కమీషనర్ బి.రాము, ఎంపిడిఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ మూర్తి, ఇన్‌స్పెక్టర్ హరీష్, డిప్యూటీ ఎస్.ఓ., ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది : ఈఆర్ఓ

**యలమంచిలి, జనవరి 25 ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, 18 సం.ల వయసు నిండిన యువతి యువకులం దరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఈఆర్ఓ కె.జ్ఞానవేణి, యలమంచిలి తహశీల్దార్ ఎస్.రాణి అమ్మాజీలు అన్నారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయ ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశం, అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ సర్కిల్ ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించి, కార్యాలయ అధికారులు, విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 సంవత్సరంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు వివరించారు. ఓటు ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉందని, 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ సిటీజన్స్‌ని సత్కరించి, ఓటరు దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఈఓ విశ్వనాథం, డిప్యూటీ తహశీల్దార్ వీరభద్రాచారీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



**భీమునిపట్నం, జనవరి 25, ప్రభాతవార్త**

భారత దేశంలో ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటారు. ఓటరు దినోత్సవం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలకు ఓ పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘానికి ప్రధాని మోడీ కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఓటరుగా నమోదు చేసుకోవాలని, మీ భాగస్వామ్యంతో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని, ఓటు శక్తి ఎంతో ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ కలిసి రాలీ నిర్వహించారు. డైరెక్టర్ డా.ఎ.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.అర్జునరావు, ఎన్ఎస్ఎస్ విభాగం, అధిపతి ఎస్.షరీఫ్, అధ్యాపకులు నిర్వహించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ

**ఆనందపురం జనవరి 25 ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆనందపురం తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ రామారావు, సిఐ రామచంద్రరావు హాజరయ్యారు. ముందుగా తహశీల్దార్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. జాతీయ ఓటర్ల దినోత్సవంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు వేయడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లోకవరపు రామారావు, ఆనందపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు మణికంఠ, సాయి, మండల సర్వేయర్ బాలకృష్ణ, ఎలక్షన్ ఆపరేటర్ రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ లబ్ధిదారులకు ఎస్‌హెచ్‌జి ద్వారా రుణాలు

**ఆనందపురం జనవరి 25 ప్రభాతవార్త**



జగనన్న గృహ లబ్ధిదారులు స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.50 వేలు రుణాలు అందిస్తున్నట్లు ఎంపీడీవో లవరాజు తెలిపారు. బుధవారం ఆనందపురం సచివాలయం, సొంత్యాం సచివాలయం నందు స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లబ్ధిదారులు ఉగాది లోపు ఇల్లును పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సొమ్ముతో పాటు డ్వాక్రా సభ్యులకు రూ.50 వేలు చొప్పున రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని డ్వాక్రా సభ్యులు సద్వినియం పరుచుకోవాలి అన్నారు. రుణాలు కావలసినవారు గృహ నిర్మాణ శాఖ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ఆనందపురంలో 08 మందికి, శొంఠ్యంలో 03 మందికి ఋణములు మంజూరు చేశారు. ఆ కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.లవరాజు, ఆనందపురం సర్పంచ్ చందక లక్ష్మి, మాజీ సర్పంచ్ లంక రాంబాబు మాజీ ఎంపిటిసి కోరాడ వెంకటరమణారావు, ఎంపిటిసిలు, వెలుగు ఎపి, క్లాస్టరు చైర్‌పర్సన్ హాజరయ్యారు.

## లోకేష్ పాదయాత్ర సక్సెస్ కావాలి : కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



**ఆనందపురం, జనవరి 25, ప్రభాతవార్త**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27 నుంచి ఏపీలో యువగళం పేరుతో పాదయాత్రకు సిద్ధమవుతున్న తరుణంలో కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకుంటూ టిడిపి యువ నాయకుడు, వేములవలస పంచాయితీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ప్రత్యేక పూజలు జరిపారు. స్థానిక పైడితల్లమ్మ దేవాలయంలో అతని అనుచరులతో పూజలు నిర్వహించారు. 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్ర సక్సెస్ కావాలని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. పాదయాత్రలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరాడ రమణ, ముడసల శ్రీను, యువత పాల్గొన్నారు.

## ఆనందపురం తహశీల్దార్‌కు ఉత్తమ ఏఈఆర్ఓ అవార్డు

**ఆనందపురం, జనవరి 25 ప్రభాతవార్త**



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎలక్షన్ డేటా పనితీరులో అద్భుత ప్రతిభ చూపిన ఆనందపురం తహశీల్దార్ లోకవరపు రామారావుకు ఏఈఆర్ఓ అవార్డు దక్కింది. ఈ అవార్డును విశాఖ జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున చేతుల మీదగా తీసుకున్నారు. ప్రస్తుతం ఈయన ఆనందపురం ఎమ్మార్వోగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, భీమిలి ఆర్డిఓ భాస్కర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## టీబీ సర్వేపై కేంద్ర రాష్ట్ర అధికారులు ఆరా

**అరకులోయ, జనవరి 25, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన గ్రామాల్లో టీబిపై జరుగుతున్న సర్వేపై కేంద్ర రాష్ట్ర అధికారులు ఆరా తీశారు. దీనిలో భాగంగా బుధవారం అల్లూరి జిల్లా అనంతగిరి, అరకులోయ మండలాల్లో కేంద్ర టీబీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వివేక్ నందగిరి, రాష్ట్ర టిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, అల్లూరి జిల్లా డిటిసిఓ డాక్టర్ జెవిఎస్ నాయుడు పర్యటించి టిబి సర్వేపై తీశారు. పర్యటనలో భాగంగా అరకులోయ మండలంలోని కొంత్రగూడ, గాటు గూడ గ్రామాలను అధికారులు సందర్శించి, టీబి సర్వే ఎంతవరకు వచ్చింది, ఏ విధంగా జరుగుతుందన్న విషయాలను టిబిపై సర్వే నిర్వహిస్తున్న బృందాలను అడిగి తెలుసుకున్నారు.అధికారులు పర్యటనలో భాగంగా అనంతగిరి సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెన్సీలు డాక్టర్ విగ్నేష్, డాక్టర్ విష్ణు, సుంకరమెట్ట ఎంఓ డాక్టర్ బుజ్జిబాబు, అనంతగిరి ఎంవో జ్ఞానేశ్వరి, ఆరోగ్య విస్తరణ అధికారులు బి.లక్ష్మణ్ బి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలి



**యలమంచిలి, జనవరి 25 ప్రభాతవార్త**

ఈ నెల 27 నుండి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని పట్టణ టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన మాజీ పార్లమెంటు సభ్యులు, టీడీపీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ సమన్వయ కర్త ప్రగడ నాగేశ్వరరావులు కోరారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా నియోజకవర్గ పరిశీలకులు బొండా జగన్నాధం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సమయం తక్కువుగా ఉన్నందున మండల, గ్రామ స్థాయి నాయకులంతా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ టీడీపీ తమకేప్పుడు వెన్నుదన్నుగా ఉంటుందని భరోసా ఇస్తుండాలని సూచించారు. నాయకుల మధ్య సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా పార్టీ అధిష్టాన ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దూళి రంగనాయకులు, మున్సిపాలిటీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, సెక్రటరీ రమణ బాబు, నాలుగు మండలాల నాయకులు, మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.

## చింతలపూడి కలసిన వైకాపా నేత వీసం

**నక్కపల్లి, జనవరి 25ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జ్ చింతలపూడి వెంకటరామయ్యను మర్యాద పూర్వకంగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియో జకవర్గం వీసం రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం గాజువాకలోని తన ఇంటి వద్ద కలిసిన సందర్భంలో నియోజవర్గం సంబంధించిన పలు విషయాల ను ఆయన దృష్టి తీసుకెళ్లారు. అనంతరం సత్కరించారు. ఆయనతో పాటు కలసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, చందనాడ సర్పంచ్ తల్లా భార్గవ్‌లు ఉన్నారు.



**జాతీయ ఓటర దినోత్సవం సందర్భంగా నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఓటు హక్కుపై పరిషత్తు ఉద్యోగులు ప్రతిజ్ఞ చేసిన దృశ్యం. ఈఓపి ఆర్ డి.వెంకట్ నారాయణ, ఏపిఓ ఈశ్వర్‌రావు, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు. (నక్కపల్లి ప్రభాతవార్త)**

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త







# ప్రతిష్ఠాత్మకంగా గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ జి-20సదస్సులు

-రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాధ్
-ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి
-అంతర్జాతీయ స్థాయిలో నగరాన్ని తీర్చిదిద్దాలి
-ఈ సదస్సులు రాష్ట్రానికి ఎంతో ఉపయోగకరం
-ఈ ఏడాది మార్చిలో విశాఖలో జరగనున్న రెండు అంతర్జాతీయ సదస్సులు

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ జి 20 సదస్సులు సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈఏడాది మార్చిలో విశాఖలో జరగనున్న రెండు అంతర్జాతీయ సదస్సులను విజయవంతంచేసేందుకు వివిధ పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ విజ్ఞప్తి చేశారు. మార్చి మూడు నాలుగు తేదీల్లో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు విశాఖపట్నంలో నిర్వహించనున్నామని అదే నెల 28, 29, 30 తేదీలలో భారతదేశం నాయకత్వం వహిస్తున్న జీ 20 మిగతా11లో

# గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తుని మారుస్తుంది

-రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలే ఈ సదస్సుకు బ్రాండ్ అంబాసిడర్లు-రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడి
-సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్

విశాఖపట్నం , జనవరి 25, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు మార్చి మూడు నాలుగు తేదీలలో విశాఖలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ఏర్పాట్లను మంత్రి అమర్నాధ్ పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్, నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు బుధవారం పరిశీలించారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ప్రధాన వేదికను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా బీచ్ రోడ్డు లో ఎంజీఆర్ పార్క్‌లో సదస్సుకు వచ్చే అతిధులకు డిన్నర్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో ఆ ప్రాంతాన్ని కూడా వీరు పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి అదికారులతో సమావేశమమై సదస్సు నిర్వహణకు చేపట్టాల్సిన చర్యలు గురించి చర్చించాలి్సన చర్యల గురించి చర్చించారు. ఆ తర్వాత విశాఖ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో మంత్రి అమర్నాధ్ కరికాల వల్లవన్ సమావేశమై గ్లోబల్ ఇన్వెస్టె మెంట్ సదస్సును ఏ విధంగా విజయవంతం చేయాలన్నా విషయమై వారికి వివరించారు. ఈసందర్భంగా పలువురు పారిశ్రామిక వేత్తల నుంచి వీరు సలహాలు,సూచనలు కూడా తీసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్నాధ్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా గత రెండేళ్లుగా ఇన్వెస్ట్మెంట్ సదస్సులు నిర్వహించలేకపోయామని గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు ద్వారా రాష్ట్రంలో ఉన్న వనరులు మానవ వనరులను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు చూపించాలన్నది ప్రదానోద్దేశం అని అన్నారు. ఈసదస్సు వలన రాష్ట్రం ఆర్ధికంగా బలోపేతం అవుతుందని అన్నారు. విశాఖపట్నం-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు, బెంగళూరు-చెన్నై కారిడార్లను అభివృద్ధి చేసి తద్వారా రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకురావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రవెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి అమర్నాధ్ చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి సుమారు 50 వేల ఎకరాల భూమిని సిద్ధం చేశామని ఆయన చెప్పారు. మచిలీపట్నం పోర్టుకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామని భావనపాడు మైనర్ పోర్టుగా ఉంటుందని ఆమన చెప్పారు. అందరికీ అనుకూలమైన పాలసీ తీసుకోస్తాం:ఈ గ్లోబల్ సమ్మిట్ కు ముందే రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త పారిశ్రామిక విధానాన్ని తీసకువస్తుందని పారిశ్రామిక రంగంలో నిపుణులు, పారిశ్రామికవేత్తలతో చర్చించిన తర్వాతే ఈ పాలసీని అమలులోకి తీసుకొస్తామని ఆయన చెప్పారు. ఉమెన్ ఇండస్ట్రీయల్ పార్క్ ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అమర్నాధ్ తెలిపారు. రాష్ట్రంలోని పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను యుద్ధ ప్రాతిపదిక మీద అభివృద్ధి చేస్తున్నామని రామయ్యపట్నం పోర్టుకు 2024లో తొలి నౌక వస్తుందని అమర్నాధ్ చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సులో 200స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని రెండో రోజు ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల మధ్య ఎంవోయూలు జరుగుతాయని అమర్నాధ్ చెప్పారు. గతంలో జరిగిన సదస్సులకు భిన్నంగా ఈ సదస్సు మిగతా11లో





గవర్నర్ చేతుల మీదుగా విశాఖ జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జునకు

# బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు




విశాఖపట్నం, జనవరి 25 ప్రభాతవార్త

జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున బుధవారం బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డును అందుకున్నారు. విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రఎన్నికల సంఘం నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చే బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డు ఓటరు జాబితా సవరణ కార్యక్రమాలు నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఈ అవార్డు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అందుకున్నారు. విశాఖపట్నం జిల్లా నుంచి గాజువాక నియోజక వర్గం ఎన్నికల నమోదు అధికారి డి.లక్ష్మారెడ్డి, ఉత్తమ ఎన్నికల నమోదు అధికారిగా, గాజువాక పోలింగ్ కేంద్రం నెం.159 బూత్ లెవల్ అధికారి సునీత, ఉత్తమ బూత్ లెవర్ అధికారి గాను అవార్డులు అందుకున్నారు.



# అవినీతి చేసేవారెవ్వరిని ఉపేక్షించేది లేదు

## ఎమ్మెల్యే యూవి రమణమూర్తి రాజు

యలమంచిలి, జనవరి 25 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ వ్యక్తం చేసిన డస్ట్ బిన్‌ల అవినీతి ఆరోపణల విషయాన్ని బుధవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా యలమంచిలి పార్టీ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు (కన్నబాబు) దృష్టికి మున్సిపల్ వైస్ చైర్మన్లు తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఆయన మాట్లాడుతూ పట్టణంలో డస్ట్‌బిన్ల పంపిణీ విషయంలో అవకతవకలు జరిగాయన్న సమాచారం నా వద్దకు వచ్చిందని ఈ విషయాన్ని మున్సిపల్ ఉన్నతాధికారులకు తెలియజేశానని తక్షణమే మున్సిపల్ అధికారులపై విచారణ చేపట్టమని చెప్పామన్నారు.



# విశాఖ రైల్వేస్టేషన్‌కు గ్రీన్ రైల్వేస్టేషన్ సర్టిఫికేట్

విశాఖపట్నం, జనవరి 25 ప్రభాతవార్త

విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాటినమ్ యొక్క అత్యధిక రేటింగ్‌తో గ్రీన్ రైల్వే స్టేషన్ సర్టిఫికెట్ పొందింది. ఈస్ట్ కోస్ట్ రైల్వేలోని విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు అత్యధిక గ్రీన్ రైల్వే స్టేషన్ సర్టిఫికేట్‌తో భారతీయ గ్రీన్ రైల్వే స్టేషన్ సర్టిఫికెట్ లభించిందని ప్రకటించడానికి గర్వ పడుతున్నామని సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికెట్‌ను రైల్వే డిఆర్‌ఎం అనూప్ సత్పతి ఐజిబిసి విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ డా.ఎస్.విజయకుమార్ నుంచి ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ ప్రతిష్టాత్మక సర్టిఫికెట్ పొందిన అతికొద్ది రైల్వే స్టేషన్లలో విశాఖపట్నం ఒకటి. ఆరు పర్యావరణ విభాగాల్లో విశాఖపట్నం 100కి 82 పాయింట్లు సాధించిందని ఇండియన్ రైల్వేస్ యొక్క ఎన్విరాన్‌మెంట్ డైరెక్టరేట్, ఐజిబిసి మద్ధతులో గ్రీన్ రైల్వేస్టేషన్ రేటింగ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసిందని ఇది నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ, శక్తి సామర్థ్యం, శిలాజ ఇంధనం యొక్క తగ్గిన వినియోగం, వర్జిన్ మెటీరియల్‌ల వినియోగంపై తక్కువ ఆధారపడడం, నివాసితుల ఆరోగ్యం, శ్రేయస్సు వంటి జాతీయ ప్రాధాన్యతలను సూచిందని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం మాట్లాడుతూ సుస్థిర సౌకర్యాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, ఇంధనం, నీటి సామర్థ్యం, స్మార్ట్ గ్రీన్ కార్యక్రమాలు, ఆవిష్కరణలు, అభివృద్ధి వంటి విభాగాల్లో విశాఖపట్నం రైల్వేస్టేషన్ మెరుగైన పనితీరు కనబరిచిందన్నారు.



# ఆరబిందో రాంప్రసాద్‌రెడ్డి తల్లి శరత్‌చంద్రరెడ్డి నానమ్మ స్వర్గస్తులైనారు

-శరత్ తాత్కాలిక బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

ఆరబిందో రాంప్రసాద్‌రెడ్డి తల్లి (శరత్‌చంద్రరెడ్డి నానమ్మ) బుధవారం సాయంకాలం 4.30నిమిషాలకు స్వర్గస్తులైనారు. శరత్ తాత్కాలిక బెయిల్ కోసం ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడమైనది. 26న రిపబ్లిక్ డే అయినందున 27వ తారీఖు బెయిల్ పై వాద ప్రతివాదనలు కోర్టులో జరుగుతాయని , శరత్ చంద్రరెడ్డికి బెయిల్ మంజూరు అయిన తర్వాత 28వ తారీఖు సాయంకాలం 4గంటలకు విష్పర్ వ్యాలీ ప్రక్కన ఉన్న మహాప్రస్థావన అంత్యక్రియలు జరుగునని తెలిపారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత ఓటరుదే

జిల్లా కలెక్టర్ సుమిత్ సుకర్

10లో




# రాష్ట్రంలో పార్టీల కతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుంది

రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని గరిసింగి గ్రామ సచివాలయం పరిధిలోని పాత వాలాబు, మధ్య వాలాబు, కోడాపల్లిన రామన్నపాలెం, ఇప్పగురువు, పూలగరువు, బుచ్చమ్మపాలెం, పలు గ్రామాల్లో పంచాయచిరాజ్ మంత్రి పర్యటించారు. గిరిజనులకు మౌళిక సదుపాయాలు మరింత మెరుగ్గా





అందిస్తామని హామీ ఇచ్చారు. వారి సమస్యలను పరిస్కరించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాభివృద్ధికి ప్రతి పాదనలు ప్రణాళికలు సిద్ధం చేయాలని అదేశించారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ 1.49కోట్లా రూపాయలతో జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయనన్నుమని తెలిపారు. అనంతరం నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలోని అభివృద్ధి పనులు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అర్హులైన వారికి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు అందజేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల , గ్రామ ప్రజా ప్రతినిధులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు భయపడేదిలేదు

-వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం



విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు చేపట్టనున్న పాదయాత్రకు భయపడేది లేదని ఆయన తండ్రి చంద్రబాబు నాయుడు కు భయపడని జగన్మోహన్‌రెడ్డి , లోకేష్ పాదయాత్రకు భయపడతారని ఎలా అనుకుంటున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం తెలిపారు. బుధవారం ఎస్ కోటలోని రొంగలి జగన్నాధం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా రొంగలి జగన్నాధం మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రతో వైసీపీ పతనం ఖాయమంటూ టీడీపీ పార్టీ కలలు కంటుందని గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవలేని లోకేష్ పాదయాత్ర చేసి ఏంమి ఉద్దరిస్తారని ఆయన ఖాయమంటూ టీడీపీ పార్టీ కలలు కంటుందని గత ఎన్నికల్లో ఎమె మ్లేగా గెలవలేని లోకేష్ పాదయాత్ర చేసి ఏమి ఉద్దరిస్తారని ఆయన ఆరోపించారు. లోకేష్ పాదయాత్రలో ఈసారి టిడిపీ పార్టీ భూస్థాపితం జరగడం ఖాయమని రాష్ట్రంనుంచి టీడీపీ పార్టీని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత ఎన్నికల్లో తెలంగాణా నుంచి టిడీపీ పార్టీని అక్కడ ప్రజలు వెళ్లగొట్టారని ఈ సారి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీ పార్టీని పూర్తిగా భూస్ధాపితం చేస్తారని తెలిపారు. గత టిడీపీ ప్రభుత్వంలో లోకేష్ ఐటి పంచాయితీ రాజ్ శాఖా మంత్రి గా ఉన్నప్పుడు యువతకు మూడు లక్షల ఉదో ్యగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. అలాగే రైతుల రుణహాఫీ, డ్వాక్రామహిళలు రుణమాఫీ చేస్తామని చెప్పి వారినికూడా మోసం చేశారని ఆయన ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం లో ఇంటికో ఉద్యోగం నిరుధ్యోగభృతి అంటూ అబద్దపు వాగ్దానాలు చేసి యువతకు దారుణంగా వంచించిన తండ్రి కొడుకులను ఎవరు నమ్మ్ముతారన్నారు. కలోకేష్ పాదయాత్రలో యువత, మహిళలు రైతులు చెప్పుతో కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టీడీపీలోమిగతా11లో

# టీబీ సర్వేపై కేంద్ర రాష్ట్ర అధికారులు ఆరా



6లో

# బూడిదతో దుమ్మురేగుతున్న మెయిన్‌రోడ్డు

**దుమ్ముతో ఇబ్బందిపడుతున్న ప్రయాణీకులు**

**గోతుల్లో నుండి బయటపడి.. బూడిదలో పడ్డ పేట ప్రజలు**

పాయకరావుపేట. జనవరి 25 ప్రభాతవార్త




పాయకరావుపేట మెయిన్‌రోడ్‌లో దుమ్ములేకపోవడంతో రోడ్డుమీద దుమ్మురేగుతుంది. ఈమెయిన్‌రోడ్‌వేసి పది సంవత్సరాలు పైనే అయ్యింది. కిలోమీటరు పైబడి ఉన్న ఈరోడ్డు సగభాగం పూర్తిగాగోతులతో నిండుకుంది. ఈగోతుల్లో పిక్క మిక్సింగ్‌తో పూడ్చవలసి ఉండగా అదిగో రోడ్డురిపేరుచేస్తాం అంటూ పంచాయితీ కాలయాపన చేసింది. దీంతో ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని వర్షాకాలంలో ఈగోతుల్లోపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటునేపథ్యంలో తాత్కాలికంగా కొంతమంది పట్టణప్రజలు ముందుకు వచ్చి వర్షంనీటితో నిండిఉపెద్దపెద్దగోతుల్లో చిన్నచిన్న చిప్పు బూడిదవేసి తాత్కాలికంగా పూడ్చారు. ఆసమయంలప్రయాణికులు గోతులనుంచి కాస్త ఉపశమనం పొందారు. అయితే ప్రస్తుతం వర్షాలు ఏవీలేకపోవడంతో ఈరోడ్డుమీదవేసిన చిప్పు బూడిద ఎండకు డ్రై అయిపోయి చిప్పు నుండి బూడిదడిపోయి ఏమైనా వాహనాలు ఈచిప్పు వేసిన ప్రాంతంనుండి వెళ్తుంటే విపరీతమైన దుమ్మివస్తుంది. దీంతో ప్రయాణాకులకు రోడ్డుమార్గం కనిపించకుండా ఇబ్బంది పడుతున్నారు.అంతేకాక ప్రయాణికులు శరీరం అంతా అలాగే రోడ్డుప్రక్కన ఉన్న హోటల్సు పలు దుకాణాబూడిదమయం అవుతున్నాయి. ఈవిషయం గుర్తించిన పంచాయితీ ఇటీవల అప్పుడప్పుడుఈచిప్పు బూడిద ఉన్న రోడ్డుమీద నీళ్ళు జల్లుతుంది. నీళ్ళుజల్లిన గంటపాటు రోడ్డుబాగానే ఉంటుంది. మళ్ళీరోడ్డు ఎండకు పూర్తిగా డ్రై అయిపోయి యధావిధిగా వాహనాలు వెళుతుంటే బూడిదపైకి వెదజల్లుతుంది. ఈరోడ్డు మరమ్మత్తులు చేసేందుకు గతంలో పంచాతీర్మానం కూడా చేసింది. అయితే పట్టణప్రజలు స్వచ్ఛందంగా ముందుకువచ్చి తాత్కాలికంగచిప్పు బూడిదవేసి ప్రజలకు తాత్కా లిక ఉపశమనం పొందే విధంగా చేసారు. వర్షాకాలం పోయిన తరువాత ఈరోడ్డు గోతులు పూర్తిగా తారు పిక్కతో మరమ్మత్తులు పంచాయితీ చేస్తుందని అందరూ భావించారు. పైగా ప్రజలు స్వచ్ఛందంగా వేసుకున్న బూడిద రోడ్డునచూస్తూ దానిమీద తాత్కాలికంగా నీళ్లు జల్లుతూ కాలక్షేపం చేసేస్తున్నారు. పంచాయి సిబ్బంది నీళ్ళు చల్లిన గంటలోపే రోడ్డు డ్రై అయ్యి బూడిద వెదజల్లుతుంది. తక్షణం అధికారులుస్పందించి గోతుల్లో వేసిన బూడిద తొలగించి తారుపిక్క మిక్సింగ్ చేసి రోడ్డుపూడ్చాలపలువురు ప్రయాణికులు కోరుతున్నారు. గోతులతో అయోమయస్థితిలో ఉన్న దుమ్ములేపాయకరావుపేట మెయిన్‌రోడ్ గోతుల్లో వేసిన బూడిద దుమ్మును తొలగించి తారుపిక్కమిక్సింగ్ చేసి రోడ్డు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పాల్తేరులో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు క్లినిక్ ప్రారంభం

పాయకరావుపేటరూరల్, జనవరి 25 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరామపురం ప్రాధమికవైద్య ఆరోగ్యకేంద్రం పరిధిలో ఉన్నపాల్తేరు గ్రామంలో బుధ వారం ఫ్యామిలీడాక్టర్ కాన్సప్టు క్లినిక్ ప్రారంభించారు. డాక్టర్ తులసీనవీన, 104 మెడికల్ ఆఫీసర్ బత్తుల రత్న శేఖర్ సంయుక్తంగావైద్యపరీక్షలు నిర్వహించారు. బిపి, షుగర్, థైరాయిడ్, పక్షవాతం, గుండెజబ్బులుఫిట్సు, లైప్రసీ, చర్మవ్యాదులు తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన వారికి పరీక్షలనిర్వహించి మందులు అందచేసారు. అలాగే గర్భిమహిళలు, బాలింతలు, పిల్లలకరక్తపరీక్షలు చేసారు. మంచానపడిఉన్న దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులు, విద్యార్థులనవైద్యులబృందం పరీక్షలు చేసి తగిన విధంగా సూచనలు సలహాలతో పాటఅవసరమైన మందులు అందచేసినట్లు కాంట్రాక్టుహెల్తుఅసిస్టెంటు మలేరియఇంచార్జు నోడల్‌ఆఫీసర్ పిఎస్‌విఎస్ ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానికసచివాలయం హెల్తుసెక్రటరీ కల్పలత, ఆశాకార్యకర్తలు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# శ్రీరాధా రుక్మిణీ సహిత పాండురంగస్వామివారి

**కళ్యాణ మహోత్సవాల ప్రక్రియలో పసుపు దంచే కార్యక్రమం**

పాయకరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ శ్రీరాధారుక్మి ణీసహితపాండు రంగస్వామివారి కళ్యాణమహోత్సవాల కార్యక్రమాలన పురస్క రించుకుని బుధవారం పెళ్ళిపనుల ప్రక్రియలో భాగంగా పసుపునుదంచే వేడుక కార్యక్రమం చేపట్టారు దేవస్థానం ఈవో నరిశేవెంకటాద్రి పర్యవేక్షణలో ఆలయ ప్రధానఅర్చకులు ఇయ్యణ్ణి కృష్ణస్వామిఅలాగే పండితో త్తములు ఇయ్యిణ్ణి నారాయణాచార్యులు, గోమఠం పవన్ వీరంతా శాస్త్రోకంగాపసుపును రోకలిలో వేసి దంచే పెళ్ళితంతు కార్యక్రమం ఎంతో భక్తిప్రపత్తులతో ఆచరించారు. పాంచరాత్రాగ మోక్తప్రకారం శ్రీస్వామివారి దివ్యకళ్యాణమహోత్సములు అతివైభవంగా జరుగుతున్నాయనిఈవో నరిశేవెంకటాద్రి తెలిపారు. పసుపునుదంచే కార్యక్రమానికి ఇందుకు సంభదించిన అవసరమైన సామగ్రీని దాతలు కట్టమూరినూకరాజు సమకూర్చినట్లు ఈసందర్భంగా తెలియచేసారు.

# నా ఓటు నా భవిష్యత్ అనే నినాదంతో విద్యార్థులను ఐక్యం చేయాలి

**ప్రిన్సిపాల్ కె. శైలజ**

నక్కపల్లి, జనవరి 25 ప్రభాతవార్త



నక్కపల్లి ప్రభుత్వజూనియర్ కళాశాలలో ప్రిన్సిఫాల్ కెశైలజ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటర్లదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిజ్ఞ చేసారు. ఈప్రతిజ్ఞా కార్యక్ర మంలోఓటులేని మనిషి రక్షణలేని జీవితం వంటిదని అలాగే నాఓటు నాభవిష్యత్ అనే నినాదంతోవిద్యార్థులను ఐక్యం చేయాలని తెలిపారు. దీంతోపాటు యువత భవిష్యత్ తరాలకుమార్గనిర్ధేశకులు అవుతారని తెలియ చేసారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిఫాల్ కెశైలజతో పాటుగాసహాఅధ్యాపక అధ్యాప క్షేత్రసిబ్బంది, ఎన్ఎస్ఎస్‌పివి అప్పారావు, వాలంటీర్లుతదితరులు పాల్గొన్నారు.

# చెక్కపై గణతంత్ర దినోత్సవ అశోకచక్ర కళారూపకం

నక్కపల్లి, జనవరి 25 ప్రభాతవార్త




భారత 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామానికిచెందిన శిల్పకళాకారుడు దార్లదవి చెక్కపై జనవరి 26గణతంత్ర దినోత్సవ అశోకచక్ర కళారూపకాన్ని ఆవిష్కరించాడు మలిచారు. ఈకళాకృతిని చెక్కేందుకు 2గంటలు సమయం పట్టిందని శిల్పకళాకారుడు దార్లదవితనందర్భంగా తెలిపారు.

# మీ పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపండి

**సారిపల్లెలో విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు**

నక్కపల్లి, జనవరి 25 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలో బుధవారం సాయం త్రం నక్కపల్లి హైస్కూల్లో బడిమానివేసిన విద్యార్థుల ఇంటికి తెలుగు ఉపాధ్యాయులు ఎస్.విజిఎస్.ఆచార్యులు వెళ్ళికారణాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యా ర్థులు హాజరు ప్రతిఒక్కరు వివరించారు.ప్రభుత్వం పాఠ శాలలో అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలకు వస్తేనేవిద్యార్థులు వస్తారని చెప్పారు. తల్లిదండ్రులు పాఠశాలకు తప్పనిసరిగాతమపిల్లలను పంపిస్తామని తెలియచేసారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలి

చోడవరం, జనవరి 25, ప్రభాతవార్త



చోడవరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనకాపల్లి జిల్లా ఆల కార్యదర్శి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ఆంధ్రుల హక్కు అని స్టీల్‌ప్లాంట్ అమ్మేది ఎవరిని కొనిది ఎవరిని మరియు స్టీల్‌ప్లాంట్ ఆ రోజు పోరాటం చేసి 36మంది బలిదానం కూడుకున్న 65మంది ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ఆయుధాలను ఎంపీలు రాజీనామాలతో పోరాటం చేసి సాధించుకున్న స్టీల్‌ప్లాంట్ ను ఈ రోజు బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడానికి సిపిఐ పార్టీలు తీవ్రంగా ఖండిస్తూ వున్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి తన యొక్క ఆలోచన మార్చుకుని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను విరమించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిపై కూడా స్పందించి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను రద్దు కేంద్రంతో పోరాటం చేయవలసిన అవసరం వుందన్నారు. కార్యక్రమంలో రాజాన దొరబాబు, ఎం.మన్మధరావు, జి.గురుబాబు, విన్సరావు నాగురు, కోన లక్ష్మణ్, జి.ఫణీంద్ర, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ముఠాకళాశీలకు పనికి భద్రత కల్పించాలి

చోడవరం, జనవరి 25, ప్రభాతవార్త



చోడవరం ముఠా కార్మిక సంఘం ఏఐటీయుసీ ఆధ్వర్యంలో తిరుపతిలో జరిగే ఏపీ హమాలీ జట్టు ముఠా కార్మిక ఫెడరేషన్ రాష్ట్రమహాసభలు జయప్రదం చేయాలని బుధవారం కరపత్రాలు ఆవిష్కరణ ను చోడవరం కొత్తూరు జంక్షన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు ఎం.మన్మధరావు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 29,30,31 తేదీల్లో తిరుపతి మహానగరంలో ముఠా కార్మికుల రాష్ట్ర మహాసభ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో జరుగుతుందని 29న రాష్ట్రంలో వున్న అన్ని జిల్లాల నుంచి తరలివచ్చిన కార్మికులతో ప్రదర్శన, బహిరంగ సభ 30,31 తేదీల్లో ప్రతినిధుల సభ జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ముఠా కార్మికులకు ఒక పనికి భద్రత కల్పించే విధంగా పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు, గ్రాడ్యుటీ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన శాసనాన్ని రూపొందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఈ విషయంపై చర్చించి సమగ్ర చట్ట సాధనకు పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు.

# విఘ్నేశ్వరాలయంలో మాఘశుద్ధ చవితి శ్రీలక్ష్మీగణపతి హోమం

చోడవరం, జనవరి 25, ప్రభాతవార్త



స్వయంభూ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో మాఘశుద్ధ చవితి బుధవారం సామూహిక శ్రీలక్ష్మీగణపతి హోమాన్ని నిర్వహించారు. ప్రధాన అర్చకులు చలపతి, దవల ప్రసాద్ లు కలిసి ఈ హోమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పోడు హక్కుపత్రాలు.. 1.70 చట్ట విచారణను కోర్టు వెనక్కి తీసుకోవాలంటూ నిరసనలు

**1970 చట్టంపై ప్రభుత్వాలు పిటీషన్ వేయాలి : గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు**

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త



అర్హులై అర్జీలు చేసుకున్న గిరిజనులకు కొండపోడు పట్టాలు ఇవ్వలేదంటూ అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో బుధవారం మూడు పంచాయతీలకు చెందిన గిరిజన భారీ ర్యాలీ తరలివెళ్ళి తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన చేసారు. గిరిజనుల ఐక్యత వర్ధిల్లాలి, వన్ ఆఫ్ సెవిన్టీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలంటూ నినాదాలు చేసారు. మండలంలో గల లోదొడ్డి, వంచంగి, మారేడుబాక పంచాయతీలోగల గిరిజనులు పోడు సాగు చేసుకుంటూ హక్కుపత్రాలకు ఇచ్చిన దరకాస్తులు కన్పించలేదన్నారని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి వివరించారు. మరలా దరకాస్తులు కన్పించినా ఫలితం లేదన్నారు. సాగు చేయని వారికి పట్టాలు ఇచ్చారని రామారావు అన్నారు. పోడుసాగు పరిశీలన చేయడానికి జిల్లా అటవీశాఖాధికారి అనుమతులు కావాలని తహశీల్ధారు రామారావుకు తెలిపారు. రంపచోడవరం ఐటిడిఏ పిఓకు అర్జీలను పంపుతామన్నారు. అనంతరం రామారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వన్‌ఆఫ్ సెవిన్టీ చట్టంపై సుప్రీంకోర్టు విచారణను వెనక్కి తీసుకోవాలని అన్నారు. వన్‌ఆఫ్ సెవిన్టీ చట్టంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు పక్షాన పిటీషన్ వేయాలన్నారు. పోరాడి సాదించుకున్న గిరిజన చట్టాలు జీవోలు తీర్పులు పేరుతో కనుమరుగయిపోతున్నాయని, జీవో నెంబరు 3 అలాగే జరిగిందని రామరావు ఆరోపించారు. ఈకార్యక్రమంలో తహశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు, కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాధం, గిరిజన సంఘ నేతలు కాళ్ళ రాజబాబు, పెయ్యల పాపారావు, జర్తా రాజబాబు, పొత్తూరి సత్యనారాయణ, పి.రాంబాబు, పాండవుల సత్యనారాయణ, భారీ ఎత్తున గిరిజనులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ హాథ్‌సేహాథ్ జోడీ అభియాన్ యాత్రను విజయవంతం చేయండి

**అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కిమిడిదేవి విజ్ఞప్తి**

పాడేరు,జనవరి 25,ప్రభాతవార్త:



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువయువనాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఈనెల 26వ తేదీతో ముగింపు కార్యాక్రమాన్ని పురష్కరించుకొని దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో హాథ్‌సే హాథ్ జోడీ అభియాన్ యాత్ర ఆధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రకాజు ఆదేశాలు మేరకు విశాఖలో ఈనెల 26వ తేదీ నుంచి ప్రారంభించనున్నామని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కిమిడిదేవి పేర్కొన్నారు. హాథ్‌సేహాథ్ జోడీ అభియాన్ యాత్ర 26వతేదీ (గురువారం) నుంచి ప్రారంభించి మార్చి 26వ తేదీ వరకూ ఈ యాత్రను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కిమిడి దేవి తెలిపారు.విశాఖలో ప్రారంభం కానున్న ఈ హాథ్‌సేహాథ్ జోడీ అభియాన్ యాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతీయువకులు, అభిమానులు,అన్ని వర్గాలప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని దేవి కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలనే లక్ష్యంతో అందరూ కలసికట్టుగా పనిచేయాలని రాష్ట్రంలో,దేశంలో ప్రభుత్వాలు మారితేనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని కిమిడి దేవి అన్నారు.రాష్ట్రంలో దేశంలో దుష్టపరిపాలన సాగుతుందని ఈ పాలనకు చమరగీతం పాడేందుకు అందరూ ఐఖ్యంగా ముందుకు రావాలని దేవి పిలుపు నిచ్చారు.ఈనెల 26వ తేదీన విశాఖ జరగనున్న యాత్ర ప్రారంభోత్సవంలో అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కిమిడిదేవి విజ్ఞాప్తి చేసారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

పాడేరు,జనవరి 25,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి సారిగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జిల్లా కేంద్రం పాడేరు-తలారిసింగి ఆశ్రమ పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించడానికి అల్లూరి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.తలారిసింగి మైదానంలో గణతంత్రదినోత్సవ వేడుకలకు భారీ సభావేదికను అలాగే వివిద ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబందించిన ఎగ్జిబిషన్‌ను ఏర్పాట్లు చేసారు.అలాగే వేడుకల్లో ప్రభుత్వ పథకాలకు సంబందించిన శకటాలను ఆయా శాఖల అధికారులు ప్రదర్శన నిమిత్తం సిద్ధం చేసారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గిరిజన విద్యార్థులు వివిద సాంస్కృతిక,సాహస విన్యాసాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమం ముందుగా జాతీయపతాకాన్ని నింగికి ఎగురవేసి గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ చేయనున్నారు.అనంతనం జాతీయ గీతాలాపన,పెరెడ్ సందర్శన,సంప్రదాయ కవాతు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అల్లూరి జిల్లా ప్రగతిపై సందేశం,విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన,అనంతరం అల్లూరి జిల్లా ప్రగతిని చూపే వివిద శాఖల శకటముల ప్రదర్శన,విద్యార్థులకు బహుమతులు అందజేయడం,విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేయడం,అనంతరం ప్రభుత్వ స్టాల్స్ సందర్శన తదితర కార్యక్రమాలతో గణతంత్రదినోత్సవ వేడుకలు ముగియనున్నాయి.

# కలిసిఉంటే కలదు సుఖం.. లేకుంటే భవిష్యత్ కష్టం

**మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తీరుమారాలి-'ఇదేంఖర్మ'లో టిడిపి సీనియర్లు**

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త



పార్టీలో విభేదాలుమాని విడనాడి అంతా కలిసిముందు కుసాగితేనే పార్టీఅధికారంలోనికి వస్తుందని లేకుంటే భవిష్యత్ కష్టతరమవుతుందని మాజీమంత్రి మత్యరాస మణికుమారి తెగేసిచెప్పారు. మంగళవారం మండలంలోని రావనాపల్లి, నల్లగొండ, బంగారంపేట పంచాయితీల్లో జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో భారీప్రదర్శనచేసిన టిడిపినేతలు వైసిపిప్రభుత్వం సాగిస్తున్న అరాచకపాలనను ప్రజలకు వివరించారు. నిత్యావసరధరలు ఆకాశాన్నంటాయన్నారు. వైసిపిపాలనలో రాష్ట్రం ముప్పయి సంవత్సరాల వెనక్కుపోయిందన్నారు. మరలా సిఎంగా చంద్రబాబును గెలిపించుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దన్నారు. అటుపై పాడేరుటిడిపిలో నెలకొన్న విభేదాలపై ఆమె టిడిపిరాష్ట్రనేతలు బొర్రానాగరాజు, బొర్రావిజ యరాణి, మాజీజెడ్పీచైర్మన్ వంజంగికాంతమ్మ, కొట్టగుళ్లిసుబ్బారావు, పాడేరుమాజీఎంపిపి పిన్నయదొర, మణి, బొడ్డువరలక్ష్మి,తదితరులతో కలిసి మాట్లాడుతూ-పార్టీలో గిడ్డిఈశ్వరి అంతా తానే అన్నట్టుగా ఒంటెద్దు పోకడకు పోవడం సరికాదన్నారు. గతంలో త్రిమేన్ కమిటీగా ఉన్ననేతలంతా ఒకరికొకరు సమన్వయంతో ముందుగు సాగామని గుర్తుచేసారు. ఒంటెద్దుపోకడగా వ్యవహరించిననేతలు చరిత్రలో నిలవలేకపోయారన్న విషయాన్ని అంతా గుర్తుంచుకోవాలన్నారు. తామంతా పార్టీవిజయంకోసం, చంద్రబాబును సిఎంచేయడంకోసం పనిచేస్తు న్నామని, తామెవరికీ వ్యతిరేకం కాదన్నారు. తమనెవరూ పార్టీనుండి వెళ్లగొట్టలేరన్నారు. రానున్న ఎన్నికల్లో అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తికే టికెట్ వరిస్తుందని, సీనియర్లను కాదని చంద్రబాబు ఎవరికీ టికెట్ కేటాయించే పరిస్తితిలేదన్నారు. ఎటువంటి పార్టీకార్యక్రమానికి గిడ్డిఈశ్వరి తమను ఆహ్వానించడంలేదని, కేవలం గ్రూపుల్లో మెసేజ్‌లు పెట్టి చేతులుదులుపుకుంటున్నారన్నారు. పార్టీకి ప్రస్తుతం ప్రజల్లో మంచి ఫాలోయింగ్ ఉన్న ఇటువంటిసమయంలో పార్టీలో వర్గవిభేదాలు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు దుచ్చరి చిట్టిబాబు, లోతాభీమరాజు, గాడిశ్రీరామ్మూర్తి, అనిశెట్టిచిరంజీవి, కురుజుశ్రీనుబాబు, బి.శివరామరాజు, ఉండా నాగేశ్వర్రావు, ఖాన్, శ్యామలవరలక్ష్మి, సర్పంచులు జలుమూరి వెంకటలక్ష్మి, పీటాసింహాచలం, మాకాడ బాలరాజు, కాకూరుచంద్రరావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# యు.చీడిపాలెం పాఠశాలలో మెడికల్‌క్యాంపు

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త



బుధవారం మండలంలోని యు.చీడిపాలెం ప్రభుత్వ గిరిజనసంక్షేమ బాలుర పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహిం చారు. వైద్యాధికారి డా.వానపల్లి ప్రకాష్, పనసల విజయ లక్ష్మి, ఇఒ గంగరాజు, ఎఎన్‌ఎంలు, హెల్త్‌అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు పాల్గొని విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు. 119మంది విద్యార్థులకుగాను 95మంది విద్యార్థులు ఈ వైద్యశిబిరంలో పాల్గొని వైద్యపరీక్షలు పొందారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మినియాలరాజుబాబు, సిఆర్టీలు పాల్గొన్నారు.

# బాలలకు హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం

**మండలంలోని పలుచోట్ల జాతీయ బాలికా దినోత్సవం**

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త



బాలలకు వారియొక్క హక్కులు, ఆ హక్కులకు రక్షణగా ఉండే చట్టాలపై అవగాహన అవసరమని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. జాతీయబాలికా దినోత్సవం సంధర్భంగా మంగళవారం మండలంలోని రాజేంద్రపాలెం, సూరేంద్రపాలెం, శింగవరం అంగనవాడి కేంద్రాల్లో సూపర్‌వైజర్ బాలామణి, అంగనవాడి కార్యకర్తలు రమణమ్మ, జిపిరమ్యలత, సచివాలయసిబ్బంది ఆధ్వర్యంలో బాలికాదినోత్సవం నిర్వహించారు. అలాగే రావనాపల్లి బాలికల గిరిజనసంక్షేమ వసతిగృహంలోచైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్‌ఫోరం మండల కన్వీనర్ అచ్చుత్, హెచ్‌ఎం మృధుభాషిణి, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలోనూ, అలాగే రావనాపల్లి, తోటలూరు అంగనవాడికేంద్రాలపరిధిలోని బాలికాదినోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీల్లో బాలలహక్కులు, బాలలచట్టాలపై వివరించారు.

# మొరాయించిన విమానయాన సంస్థ సర్వర్

**అవస్థలు పడిన ప్రయాణీకులు**

గోపాలపట్నం, జనవరి 25, ప్రభాతవార్త



విశాఖ విమానాశ్రయంలో బుధవారం ఒక విమానయాన సంస్థకు చెందిన సర్వర్ మొరాయించడంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలకు గురయినట్టు తెలుస్తుంది. మధ్యాహ్నం విశాఖ నుంచి బెంగుళూరు వెళ్ళవలసిన సదరు విమానయాన సంస్థకు చెందిన విమానం బోర్డింగ్‌పాస్‌ల జారీలో జాప్యం చోటుచేసుకుంది. దీంతో ప్రయాణీకులు అధిక సమయం బోర్డింగ్‌పాస్‌లు తీసుకునేందుకు లైన్లలో వేచివుండాల్సి వచ్చింది. సమయాభావం తగ్గుతుందన్న ప్రధాన కారణంతో విమాన ప్రయాణంపై ఆధారపడే ప్రయాణీకులు ఇటువంటి సమస్యల వల్ల తీవ్ర అసహనానికి గురవుతుండడం పరిపాటిగా మారింది.

# సమస్యలపై అంగన్వాడీ కార్యకర్తల ధర్నా

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త



నిత్యం సేవల్లో నిమగ్నమై ఉన్న తమ శ్రమకుతగిన వేతనాలు ఇవ్వాలంటూ అంగనవాడికార్యకర్తలు మంగళ వారం మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్రయూనియన్ పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సిఐటియు మండలనాయకులు వై. అప్పలనాయుడు మాట్లాడుతూ-అంగనవాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, పర్యవేక్షణలపేరుతో మండలాధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేసారు. అలాగే పనిభారం తగ్గించాలన్నారు. మినీసెంటర్స్‌ను మెయిన్ సెంటర్స్‌గా మార్పుచేయాలన్నారు. కార్యక్రమంలో నేతలు ఎల్.ముత్యాలమ్మ, డివిరమణమ్మ, జిపిరమ్యలత, దేవుడమ్మ, రాజేశ్వరి, వెంకటరమణ,రత్నం, బంగారమ్మ, కళ, అంగనవాడిహెల్పర్లు, అలాగే గిరిజనసంఘంనేత ఎస్.సూరిబాబు పాల్గొన్నారు.

# ఎన్ఏడి ఫ్లైఓవర్ భారీ వాహనాలకు మాత్రమే..

గోపాలపట్నం, జనవరి 25, ప్రభాతవార్త



ఎన్ఏడి కొత్తరోడ్డు ఫ్లైఓవర్‌కు చెందిన అప్పర్ రోటరీ బ్రిడిపై భారీ వాహనాలకు మాత్రమే అను మతినిస్తామని విఎంఆర్‌డిఎ ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాదరాజు, ట్రాఫిక్ ఎసిపి(2) సి.శరత్ కుమార్ రాజులు సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. అత్యంత రద్దీగా వుండే ప్రాంతంగా గుర్తింపు పొందిన ఎన్ఏడిలో ట్రాఫిక్‌ను సులభతరం చేసేందుకు గాను అప్పర్ రోటరీ బ్రిడ్జిపై భారీ వాహనాలను, లోవర్ రోటరీ బ్రిడ్జి గుండా లైట్‌మోటార్ వెహికల్స్‌ను అనుమతిస్తామని తెలిపారు. పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయడం జరిగిన నేపధ్యంలో ప్రయాణీకులు సూచించిన ఆయా మార్గాల గుండా ప్రయాణించి అధికారులకు సహకరించాలని వారు ప్రకటన ద్వారా కోరారు.

# లోకేష్ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా కిడారి శ్రావణ్‌కుమార్ భారీ బైక్ ర్యాలీ

**హైడ్రోపవర్ ప్రాజెక్టు జోలికి వస్తే ఖబడ్దార్ - మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ హెచ్చరిక -భవిష్యత్ విజయం తెలుగుదేశం పార్టీదే - టీడీపీతోనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి**

అరకులోయ, జనవరి 25, ప్రభాతవార్త




తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 వ తేదీ నుండి చేపడుతున్న యువ గళం మహా పాదయాత్రకు సంఘీభావంగా బుధవారం అరకులోయలో ఆ పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి మరియు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో బారీ బైక్ ర్యాలి జరిగింది. డుంబ్రిగుడ మండలం జైపూర్ జంక్షన్ నుండి అరకులోయ ప్రధాన రహదారి మీదుగా జరిగిన బైక్ ర్యాలిలో నియోజకవర్గంకు చెందిన ఆరు మండలాల టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకులు అదిక సంఖ్యలో పాల్గొని జై తెలుగుదేశం జైజై చంద్రబాబు, జైజై లోకేష్, జైజై కిడారి శ్రావణ్ కుమార్ అంటూ నినాదాలతో మారు మ్రోగించారు. బైక్ ర్యాలి మార్గ మద్య మద్యలో మహిళలు కిడారి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గుండెల్లో గునపాం దింపే రోజు దగ్గర పడిందన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలకు తెలియపరిచేందుకు గాను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుండి యువగళం మహా పాదయాత్రను చేపడు తున్నారన్నారు. దీనికి సంఘీభావంగా అరకులోయలో బైక్ ర్యాలి నిర్వహించామని, ఈ ర్యాలికి బారీ స్థాయిలో ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. యువ గళం పాదయాత్ర తో వైసీపీ పతనం ప్రారంభమయ్యిందని, భవిష్యత్ విజయం టీడీపీ దే నని చెప్పారు. కాగా గిరిజన ప్రాంతంలో గిరి యువతకు ఉపాది అవకాశాలు కల్పించే గుండె కాయలాంటి జిఓ నెంబర్ 3 ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దుర్మార్గమన్నారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి కృషి చేయాల్సిన వైసీపీ ప్రభుత్వం అందుక భిన్నంగా వ్యవహరిస్తూ ఇక్కడి ఖనిజ సంపదను దోచుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. హైడ్రో పవర్ జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. గిరి సమస్యలపై తెలుదేశం పార్టీ నిరంతరం పోరాడుతుందని చెప్పారు. కాగా బైక్ ర్యాలి విజయవంతానికి స్థానిక యువ నాయకులు కిల్లో శ్యామ్ నేతృత్వంలో, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, యువకులు కృషి జరిపారు. ఇదిలా ఉండగా బైక్ ర్యాలి మద్యలో స్థానిక న్యాయవాది రత్నరాజును, మాజీ మత్రి కిడారి శ్రావణ్ కుమార్ పార్టీ అరకులోయ నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులుగా ప్రకటించి తన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు బైక్ ర్యాలీగా వస్తూ స్థానిక బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు, రాష్ట్ర మహిళా నాయకురాలు భూర్జ లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, మాజీ వైస్ ఎంపిపి పొద్దు అమ్మన్న, సివేరి సురేష్, కూన రమేష్, దారెల పంచాయతీ సర్పంచ్ పాండురంగ స్వామి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొట్యాడ అప్పారావు, వైస్ సర్పంచ్ గాలి నరేంద్ర, యువ నాయకులు బిడ్డ లక్ష్మణ్, జోగులు, ఆనంద్, నియోజకవర్గం నాయకులు తుడుము సుబ్బారావు, కొర్ర తులసీరావు, నాగేశ్వరావు, సూర్యాకాంతం, గోపాల్, ద్రౌపతి, బిబి లక్ష్మి, రహమాన్, సుబ్బారావు, బాకూరు వెంకటరమణ రాజు, దన్నేరావు, టి సత్యన్నారాయణ, కమిడి బాస్కరరావు, మండ్యగురు స్వామి, ఎన్ సుందర్ రావు, అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు ఎల్‌బి కళావతి, సత్యవతి, మహేశ్వరి, అచ్చులమ్మ, పెరుమాళ నిర్మల, అరకు అసెంబ్లీ అధికార ప్రతినిది కొర్ర నీరజ, లక్ష్మి, కుమారి, బీంపోలు శివ, రాజు, అచ్చిబాబు, ప్రసాద్, రామారావు, నాగరాజు, బాలం నాయుడు, ముత్యాలమ్మ, గంగ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు

# 'యువగళం' పాదయాత్ర రాష్ట్రంలో నవగళం

**పాడేరు టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి అనిశెట్టి చిరంజీవి**

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త



టిడిపి జాతీయకార్యదర్శి నారాలోకేష్ యువగళం పేరుతో చేపట్టబోయే పాదయాత్ర రాష్ట్రంలో ఓ నవగళం అవుతుందని టిఎన్‌టియుసి పాడేరు నియోజకవర్గ ప్రధానకార్యదర్శి అనిశెట్టిచిరంజీవి ఆశాభావం వ్యక్తం చేసారు. బుధవారం స్థానిక విలేకరులకు పంపిన ఒకప్రకటనలో ఇలా పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రజలు ప్రస్తుత వైసిపిపాలనతో విసిగివేసారి పోయి ఉన్నారన్నారు. ముఖ్యంగా ఉద్యోగాలకల్పనలేక యువత విసు గెత్తిపోయి మార్పు కోరుకుంటున్నా రన్నారు. ఈ దశలో నారాలోకేష్ చేపట్టబోయే పాద యాత్రకు రాష్ట్రంలోని అన్నిప్రాంతాల్లో విశేషస్పందన లభించనుందని ఆశాభావం వ్యక్తంచేసారు. ప్రతీఒక్క టిడిపికార్యకర్త,నేత ఈ పాదయాత్రకు తమవంతుగా సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర రానున్న ఎన్నికలకు శంఖారావమన్నారు. పాడేరు నియోజకవర్గంనుండి కూడా తాము పాదయాత్రలో కొంతపాలు పంచుకోనున్నట్టు వివరించారు.

# అయ్యన్నపై మండల వైసిపి పోలీసులకు ఫిర్యాదు

గొలుగొండ జనవరి 25,ప్రభాతవార్త

మఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డిపై వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుపై గొలుగొండ పోలీసుకలు మండల వైసిపి నాయుకులు పిర్యాదు చేసారు. ఈ మేరకు బుదవారం జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు,మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ అధ్వర్యంలో పోలీసుకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే అయ్యన్నపై తగుచర్యలు తీసుకోవాలని ఈ పిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు. మఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై ఇలా తప్పుడు అరోపనలు వ్యాఖ్యలు చేయడం తగదని తక్షణం చర్యలు తీసుకోవానలి కోనినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి గండెం ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలచేతిలో పాశుపతాస్త్రం ఓటుహక్కు

**ప్రతీఒక్కరూ ఓటుహక్కు కలిగి ఉండాలి -ఓటరు దినోత్సవంలో వక్తలు**

కొయ్యూరు, జనవరి25, ప్రభాతవార్త



ఓటుహక్కు ప్రజలచేతిలో పాశుపతాస్త్రమని, కావున 18 సం వత్సరాల వయస్సు నిండిన ప్రతీఒక్కరూ విధిగా ఓటుహక్కు కలిగి ఉండాలని తహశీల్దార్ తిరుమలరావు కోరారు. జాతీయ ఓటరు దినోత్సవం సంధర్భంగా బుధవారం మండలకేంద్రంలోని రాజేంద్ర పాలెం బాలికల ఆశ్రమపాఠశాలలో ప్రత్యేకకార్యక్రమం నిర్వహిం చారు. వక్తలు మాట్లాడుతూ ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఓటుహక్కు ప్రభుత్వాల స్థితి గతులను మార్చగలదన్నారు. పాఠశాల హెచ్‌ఎం,సిబ్బందితోపాటు ఆర్ఐ బాలరాజు, సీనియర్ అసిస్టెంటు దుమంతి సత్యనారాయణ, విఆర్వోలు సత్యనారాయణ, పండయ్య, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు. అలాగే చిట్టింపాడు పంచాయితీ గోపవరంలో ఉప సర్పంచ్ పాడిధారలక్ష్మి, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, విఆర్వో జయవాణి జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించి ఓటుహక్కు ప్రాముఖ్యతను వివరించారు.

## ఉచిత వైద్య శిబిరం



ఆరిలోవ, జనవరి 25, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు రవీంద్రనగర్ ఆఖరి బస్టాండ్ వద్ద ఉన్న సేవా స్ఫూర్తి భవనంలో బుధవారం మహాత్మాగాంధీ కేన్సర్‌హాస్పటల్స్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో దీర్ఘకాల వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో175 మంది మహిళలకు దీర్ఘకాల వ్యాధులకు వైద్య పరీక్షలు జరిపినంతరం రొమ్ము కేన్సర్, గర్భాశయ కేన్సర్ మరియు ఇతర కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసి సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గైనికాలజిస్ట్ డా॥ సుభద్ర, డా॥ బంతిన, ధాన్ ఫౌండేషన్ సమ్మెఖ్య కో-ఆర్డినేటర్ వసంత,హెల్త్ కో-ఆర్డినేటర్ కె. మురళీ కృష్ణ, హెల్త్ అసోసియేట్ అయేషా, మహాత్మా గాంధీకేన్సర్ ఆసుపత్రి మేనేజర్ దినేష్, సేవా స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు పాల్గొన్నారు.

## నేడు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించనున్న కంచికామకోటి పీఠాధీశ్వరులు

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త



విశాఖ బురుజుపేటలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ని గురువారంసాయంత్రం 6గంటలకు శ్రీ కంచికామకోటి పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీ శంకరాచార్య విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారు విచ్చేసి సాయంత్రం5గంటలకు వారి శిష్యులచే శ్రీ అమ్మవారికి ప్రీతికరమైన శ్రీ కనకధారాస్తవము పారయణం జరుగునని ఆలయం ఈవో కె.శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

## వైజాగ్ పటం క్లబ్ రెస్టారెంట్‌ను పునఃప్రారంభించిన ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త



విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం పరిధిలో 38వ వార్డు టౌన్ హాల్ దగ్గరలో ఉన్న వైజాగ్ పటం క్లబ్ రెస్టారెంట్‌ను పున :ప్రారంబించారు.విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు వైజాగ్ పటం క్లబ్ వైస్ ప్రెసిడెంట్ నరవ రాంబాబు, సెక్రటరీ రాధాకృష్ణ ట్రెజరర్ కృష్ణంరాజు, అడ్వైసరీ కమిటీ సభ్యులు, కమిటీ మెంబర్స్ మరియు వైస్సార్సీపీ 31వ వార్డు కార్పొరేటర్ బిపిన్ కుమార్‌జైన్ , 30వ వార్డు ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాలరావు, బాపు ఆనంద్, నాయుడు, రాము మాస్టర్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

### -50వ వార్డు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు వుడాకోలని-2 సచివాలయం మాధవదార తెన్నేటి నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందాలనే ఉద్దేశంతో పని చేస్తునా న్నరని అన్నారు. ఈసంక్షేమ ఫలాలు గడపగడపకు అందుతున్నాయా లేదా అని లబ్ధిదారుల వద్ద నుంచి తెలుసుకునుటకు , వారి సమస్యలను వినతుల రూపంలో తీసుకొనుటకు ఈ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు నూకరాజు, పైడి శ్రీను, 50వ వార్డు నాయకులు బాగాతివిజయ్, కృష్ణారావు,



మాస్టర్ సీపాన రాము, సోనీ , టిఎస్ రెడ్డి, ఏవిఎస్ రాజు, త్రినాథ్ శ్రీను, ఎం వి రెడ్డి సనపల నారాయణ స్వామి రాంబాబు, శివాజీ జగదీష్, రామ్మోహన్ , సంతోష్, సీనియర్ నాయకులు, పైడి ప్రతాప్, బి గోవింద్, కె చిన్న, షేక్ బాబ్జి, సునీల్, పొన్నాడ అప్పారావు, మాస్టర్, గురువోజీ, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ఏయూ మైదానానికి నామకరణ

ఏయూ, జనవరి 25, ప్రభాతవార్త



శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి ఆంధ్రవిశ్వవిద్యాలయం మైదానికి స్థల నామకరణ మహోత్సవానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి ఆహ్వానం మేరకు విచ్చేసిన శుభసందర్భంగా మైదానానికి ఊర్జగా నామకరణ చేశారు. ఏయూ వీసీ ఆఆర్య పివిజిడి ప్రసాద్‌రెడ్డి స్వయంగా స్వామీజీని స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఏయూ ఎంపిక చేసుకున్న విద్యార్థులను అభినందించారు. ఏయూ ప్రారంభం నాటి నుంచి మల్టీ డిసిప్లినరీ విధానం అమలులో ఉందన్నారు. వైవిధ్యత కలిగిన కోర్సులను అందిస్తూ భట్నాగర్ అవార్డు గ్రహీతలను మలిచినదిగా ఏయూ ఖ్యాతి గాంచిందన్నారు. సి వి రామన్, మోక్షగుండం విశ్వేస్వరయ్య వంటి వ్యక్తులు ఏయూలో సేవలు అందించడం జరిగిందన్నారు. దేశం కోరుకునే ఉత్తమమే పౌరులుగా ఏయూ విద్యార్థులు మారాలన్నారు. మీ సంకల్పాలనికి దైవ శక్తి తోడవ్వాలని ఉద్దేశంతో బుధవారం చినజీయర్ స్వామీ జీ ని ఏయూ కు ఆహ్వానించడం జరిగిందన్నారు. అనంతరం ఏయూ ప్రిన్సిపాల్స్, అధికారులు ఉద్యోగులు, విద్యార్థులకు స్వామీజీ ఆశీస్సులు అందించి ప్రసాదం అందజేశారు. ఈసందర్భంగా స్వామిజీ స్వయంగా వీసీ ప్రసాదరెడ్డికి కండువా కప్పి, పండ్లను ప్రసాదంగా అందజేసి ఆశీస్సులు అందించారు.



## 29న శ్రీభువనేశ్వరి అమ్మవారి అధివాసము

జగదాంబ, జనవరి 25, ప్రభాతవార్త

ఓం భువనేశ్వరి సంస్థాన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన మణిపురం ,చెల్లయ్యమ్మతోట, యాతపాలెం గ్రామం, ఆరిపాకపంచాయతీ, సబ్బవరం మండలంలో గల శ్రీభువనేశ్వరి దేవి ఆరాధన పీఠంలో అమ్మవారికి వాకుడు పత్రి (బజీభతి) పత్రితో అధివాసము నిర్ణయించినట్టు శ్రీభువనేశ్వరి సంస్థాన్ ట్రస్టు నిర్వాహకులు మురళీకృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు.దివ్యజ్ఞులైన పండితులుచే అమ్మవారికి మంగళస్నానము, దివ్య పంచామృతాలతో, పాలు, తదితర కర్పూరాది సుగంధి, గంధాదాదులతో మంగళస్నానం చేయించి శుద్ధిచేసి, అలంకరణ చేసి అర్చనాధి కార్యక్రమాలతో శాస్త్రోక్తంగా అదివాసం జరుపుతారన్నారు. భక్తులు పూజా సామగ్రితో హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఆదర్శప్రాయుడు కన్నబాబుకు ఘన సన్మానం

జగదాంబ, జనవరి 25, ప్రభాతవార్త



శ్రీస్వామి వివేకానంద జయంతోత్సవాలకు కన్నబాబు ప్రతి సంవత్సరం హాజరయ్యేవారని ఆయన ఆరోగ్య పరిస్థితి బాగో లేకపోవడం వల్ల రాలేని కారణంగా ప్రముఖ సంగసేవకులు శ్రీవాత్సవ వివేకానంద సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు , సభ్యులు నాగమణి,ఉమాదేవి,వెంకటలక్ష్మి అచయత మొదలైన సభ్యులు స్వయంగా కన్నబాబుగృహానికి వెళ్ళి ఆయనను పరామర్శించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సంఘసేవకుడు, వైసిపి నేత శ్రీవత్సవ మాట్లాడుతూ కనకమహాలక్ష్మా ఆలయం ధర్మకర్త మండల సభ్యులుగా, జగన్నాధస్వామి ఆలయ ధర్మకర్త మండల సభ్యులుగా,పేద ప్రజలకు భూములుదానంచేసిన గొప్ప వ్యక్తిగా ఆయనను కొనియాడారు.ఇటువంటి గొప్ప వ్యక్తి అందరికి ఆదర్శప్రాయుడని ఆయనను అభినందించారు.

## సముద్రాన్ని కాపాడుకోగలిగితే మనల్ని మనం కాపాడుకున్నట్టే

### -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్

విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త



సముద్రతీరం కలుషిత కాకుండా కాపాడుకుంటే, మనల్ని మనం కాపాడుకున్నట్టేనని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. స్థానిక జోడుగుళ్ళపాలెం బీచ్‌లో వ్యర్థాలను తొలగించే కార్యక్రమంలో బుధవారం మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల నుంచి మనకు వచ్చే ఆకిసజన్ 30 శాతమే అయితే సముద్రంలోని మైరైన్‌ప్లాంట్ల ద్వారా 70 శాతం ఆక్సిజన్ వస్తుందన్నారు. అటువంటి సముద్రాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం చేస్తున్నామని, ఇప్పటికైనా ప్రజలు దీనిపై అవగాహనకల్గించుని తీరంలో వ్యర్థాలు వదలివేయవద్దన విజ్ఞప్తి చేసారు. కొద్ది నెలల కిందట తాను,అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సుమారు 20 వేల మంది వాలంటీర్లు బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నామని, అప్పుడు 76 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు బయటికి వచ్చాయంటే, తీరంలో కాలుష్యం ఏ విధంగాఉందోఅర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరదుకళ్యాని, లక్ష్మీపార్వతి, సిపి శ్రీకాంత్, జివిఎంసి కమిషనర్ రాజబాబు, జెసి విశ్వనాధన్, వాకర్ స్క్లబ్, ఎన్జీవో రపతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పరిరక్షణకు మూలం ఓటు హక్కు

### -న్యాయవిశ్వవిద్యాలయం విసి డాక్టర్ సూర్యప్రకాష్

అనకాపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



ఎందరో మహానుభావుల బలిదానాల ద్వారా సాధించిన స్వాతంత్ర్యం మనంవేసే ఓటు ద్వారానే పరిరక్షించబడుతుందని దామోదరం సంజీవయ్య న్యాయవిశ్వవిదాయలయ ఉపకులపతి డాక్టర్ ఎస్.సూర్యప్రకకాష్ అన్నారు. జాతీయ ఓటర్లదినోత్సవం సందర్భంగా గుండాల వద్ద గల సచివాలయాల సమావేశ మందిరంలో ఏరాపటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా మాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సారధ్యంఓ మనం రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, దాని పరిరక్షణకు ఎన్నికలు జరుపుకుంటున్నామన్నారు.ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయడమే రాజ్యాంగాన్ని దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడం అవుతుందన్నారు. నిర్భయంగా నిష్పపక్షపాతంగా సమర్థుడైన నాయకుడికి ఓటు వేయాలన్నారు.ఓటు ద్వారానేమన భవిష్యత్‌నిమనం నిర్నయించుకోవడం జరుగుతుందన్నారు.సభాధ్యక్షత వహించిన జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేసిన తేదీనే జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.ఓటువిలువను అందరికీ తెలియచేయాలన్నారు. ప్రలోభాలకు లోబడకుండా నిర్భయంగా ఆలోచించి ఓటు వేయాలన్నారు. దేశాభివృద్ధికి మీ భాగస్వామ్యం ఓటు ద్వారానే లభిస్తుందన్నారు. ఎన్నికల కమిషన్ వారి ఉపన్యాసాన్ని విద్యార్థులు ఆసక్తిగా వీడియోలో తలిలకించడాన్ని అభినందించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గౌతమి సాలి మాట్లాడుతూ మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అన్నారు. ఇక్కడ ఓటుహక్కుకు పేద, ధనిక ,కుల మత,జాతి ప్రాంతం చదువుభాష అనే భేధాలు ఉండవని, భారతీయుడై 18 సంవత్సరాలునిండితే చాలని చెప్పారు. తర్వాత కొత్తగా ఓటుహక్కు పొందిన విద్యార్థులకు ఓటరు నమోదు కార్డులను అందచేసారు. సీనియర్ సిటిజన్లుఅయిన సారిపల్లి సూర్యనారాయణ, కెప్టెన్ కాంద్రేగుల అప్పారావు, దివ్యాంగులైన కలవలపల్లి మదన్‌లను సన్మానించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎజి చిన్ని కృష్ణ, తహశీల్దార్ గంగాధర్ రావు, రెరవెన్యూ సిబ్బంది వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో గృహనిర్మాణాలకు ఎస్టిమేట్లు వేయండి : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త



ప్రభుత్వం పథకంలో ఇళ్ళ నిర్మాణాలకు ఉపాధిహామీ ద్వారా ఇచ్చే ప్రోత్సాహంపై ఎస్టిమేట్లును సిద్ధం చేయాలని రాజవొమ్మంగి ఉపాధిహామీ ఏపిఓ సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం రాజవొమ్మంగి వెలుగు మీటింగు హాలులో ఉపాధిహామీ సిబ్బందికి వారాంతపు సమావేశం జరిగింది. ఉపాధిహామీ వేతనదారుల సంఖ్యను పెంచాలని, రూ.257లు దినసరివేతన పని కల్పన, ఏడు రిజిష్టర్లను ప్రతీ వారాంతపు సమావేశానికి తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. సామాజిక తనిఖీలో రికవరీపై చర్చించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ బాపన్నదొర, ఏపిఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, పెంటన్నదొర, దుర్గాశ్రీను, రాజబాబు, లోవకుమారి, తులసి తేజస్విని, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు...

## మితిమీరిన యాంటీబయాటిక్స్‌తో ఆరోగ్యానికి ముప్పు

### గీతంలో డబ్లు హెచ్ఓ మాజీ అధికారిని

రుషికొండ, జనవరి 25, ప్రభాతవార్త



వివిధ అనారోగ్యాలకు చికిత్స తీసుకునే సమయంలో మితిమీరిన యాంటీ బయాటిక్ ఔషధాలను వాడటం ప్రజారోగ్యానికి ముప్పుగా పరిణమిస్తోందని ముఖ్యంగా రోగనిరోధక శక్తిని నశింప చేస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అగ్నేయ ఆసియా దేశాల ప్రాంతీయ విభాగ ం మాజీ సలహాదారు యుకె లోని ఇనిస్టిట్యుట్ ఆఫ్ డవలప్‌మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ డాక్టర్ కేథరీన్ అన్నె హెూలోవే పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. యాంటీ బయాటిక్ లను అవసరానికి మించి వాడటం వల్ల యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఎఎమ్మార్) సమస్య పెరుగుతోందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 2050సంవత్సరం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 10మిలియన్ల జనాభా ఎఎమ్మార్ కారణంగా మరిణిస్తారని ఆమె ఆంధోలన వ్యక్తం చేశారు. యాంటీ బయోటిక్ ఔషధాలను దుర్వినియోగం చేయడంతో పాటు రక్షిత మంచినీరు లేకపోవడం అపరిశుభ్ర పరిసరాలలో జీవించడం చేతి శుభ్రత పాటించకపోవడం, ఎ ఎమ్ ఆర్ సమస్య పెరగడానికి దారితీస్తుందన్నారు. దీనిపై ప్రజలలో చైతన్యం తేవలసిన బాద్యత క్లీనికల్ ఫార్మసిస్ట్‌లపై ఉందని అలాగే దీనికి సంబందించిన బోధన అంశాలను పాఠ్యప్రణాళికలో భాగంగా చేయలని సూచించారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్‌స్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి అధ్యక్షత వహించగా స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ పి రామారావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

గొలుగొండ జనవరి 25,ప్రభాతవార్త



మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తు పోలింగ్ కేంద్రాల్లో ర్యాలీలు మానవ హారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఓటరు తమ ఓటు ప్రాముఖ్యతను గురించి సరైన నిర్ణయంతో ముందడుగు వేయాలని జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు అన్నారు. గొలుగొండ యూపిస్కూల్లో ఓటరు నిర్వహించిన ఓటరు దినోత్సవంలో పాల్గొని సీనియర్ ఓటర్లును సత్కరించారు. అలాగే ఓటు నమెదుపై వివరాలు తెలుసుకోనేందుకు ఏన్నికల కమీషన్ అవకాశం కల్పించిదన్నారు. అలాగే ఏటువంటి సందేఊహాలు ఉన్నా నివృత్తి చేసుకోనే అవకాశం ఉందన్నారు. అలాగే కోత్త ఓటు నమెదుకు అన్నివేళలా అవకాశం ఉందని తాహాశీల్ధార్ అనందరావు తెలియజేసారు. అన్ని కేంద్రాల్లో సీనియర్ ఓటర్లును అయా కార్యదర్సులు,విఅర్ఓలు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,గండెం ఈశ్వరరావు,సర్పంచ్‌లు అప్పారావు,విఅర్ఓలు,కార్యదర్సులు,విద్యార్థులు,ఓటర్లు పాల్గోన్నారు.

## అడవిరాజులు పండుగకు సంతూర్ ముగ్గుల పోటీలు



గొలుగొండ జనవరి 25, ప్రభాతవార్త

అడవిరాజులుబాబు పండగ సందర్భంగా చీడిగుమ్మల పంచాయితీలో విప్రో సంతూర్ అధ్వర్వంలో ముగ్గులు పోటీలు ఏర్పాటు చేసారు. ఈ పోటీలలో మహిళలు పాల్గోని అందమైన రంగవల్లు వేసారు. వీటిలో ఉత్తమ ముగ్గులను గర్తించి విజేతలకు బహు మతులు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలల్లో ప్రదమ బహుమతి మిక్సీ,రెండవ బహుమతి కుక్కర్,మూడో బహుమతితోపాటు ప్రోత్సాహక బహుమతులును 10మందకి అందజేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు,సర్పంచ్ చిన్నబ్బాయి,గ్రామ పెద్దలు చేతులు మీదిగా విజేతలకు బహుమలు అందజేసారు. నిర్వహుకులు పాల్గోన్నారు.

## పాత కృష్ణాదేవిపేటలో కల్వర్టు నిర్మాణపనులు

గొలుగొండ జనవరి 25, ప్రభాతవార్త



నర్సీపట్నం దేవీపట్నం రోడ్డులో పాత కృష్ణాదేవిపేట వద్ద రోడ్డు మద్యలో కూలిన కల్వర్టు నిర్మాణంకు 22లక్షలు మంజూరైనట్లు జెయి ప్రసాద్ తెలిపారు. హైవే నిర్మాణ పనులు నుండి ఈ నిదులు కేటాయించారని దీంతో బుదవారం నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రదాన రహదారిలో ఏడాది క్రితం కల్వర్టు కృంగిపోవడంలో రాకపోకలను అంతరాయం ఏర్పాడింది. అప్పటిలో తాత్కాలిక మారామత్తులు చేపట్టి రాకపోకలు అనువుగా ఏర్పాట్లు చేసామన్నారు. అయతే అప్పటిలో ప్రతిపాదనలు చేసిన మేరకు జాతీయ రహదారి నిర్మాణ నిదులు నుండి రెండు మీటర్లు వెడల్పుతో స్లాభ్ కల్వర్లు 20రోజుల్లో నిర్మాణం పూర్తి చేస్తామని తెలియజేసారు. ప్రయానికులు సహకరించాలని ఈసందర్భంగా కోరారు.

## అలరించిన కరోకి సినీ సంగీత విభావరి



జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త

నగరంలోని ద్వారకానగర్ పౌర గ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో పాటే మీ,మా ప్రాణం సంగీత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 'రాగాలు మేళవింప పేరిట' నిర్వహించిన కరోకి సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం సంగీతప్రియులను అలరించింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా గాయకుడు పల్లా వెంకటేష్ మాస్టార్ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. గాయకుడు నాగులాపల్లి ఆలపించిన శుక్లాంబరధరం పాటతో కార్యక్రమం ప్రారంభమయ్యింది.ఈ సందర్భంగా ఎందుకో సిగ్గెందుకో పాటను నాగులాపల్లి, రత్నకుమారి, మణులున్నా-మాన్యాలున్నా, నాగులాపల్లి, గౌరి, నల్లా నల్లని మబ్బుల్లోనా పాటను జగదీష్‌కుమార్,మనుపల్లి, అమ్మ అన్నది ఒక కమ్మని మాట పాటను పల్లావెంకటేష్ మాష్టార్,ఎస్‌వికె రత్నం , సరసాలు చాలు చాలు శ్రీవారు పాటను వివిఎన్ మూర్తి , సుజాతామూర్తి ఆలపించి అందరి మన్ననలు పొందారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, గాయకులు శ్యాంసుందర్, జగదీష్‌కుమార్, భయ్యాశ్రీనివాస్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షణీయ ప్రమాణాలతో హుందాయి రెండు కొత్తమోడళ్లు విడుదల

### -స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ పెయిర్ ఏపీ ప్రభుత్వ సలహాదారు శ్రీధర్‌రెడ్డి



విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త

ఆధునిక సౌలభ్యంతో పాటు ఆకర్షణీయ ప్రమాణాలతో హ్యాండాయి ఒకే రోజు రెండు కొత్త మోడళ్లను విడుదల చేయటం హర్షణీయమని స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ పేయిర్ ఏపీ ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధరరెడ్డి అన్నారు. జయలక్ష్మీ ఆటో మోటివిస్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ అతిపెద్ద ఆటో మొబైల్ డీలరైన లక్ష్మి హ్యాండాయి షోరూంలో ఆయన చేతుల మీదుగా ది న్యూ హోండాయి ఆవురా తో పాటు , 10ఎన్ఐఓఎస్ కార్లను మార్కెట్ లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయాణాలకు అనుగుణంగా హ్యాండాయి తయారు చేసిన రెండు కార్లకు ఉత్తమమైన సెగ్మెంట్ ఫీచర్ల ఉండటంతో మార్కెట్లో కస్టమర్ల నుంచి మంచి ఆదరణ వస్తుందని శ్రీధర్ పేర్కొన్నారు. అనంతరం లక్ష్మీ హ్యుందాయి సీఈవో డా.వి శ్రీనివాసరావుమాట్లాడుతూ కస్టమర్ డ్రైవింగ్ అనుభవాలను వారి ఆకాంక్షలకు మించిన బహుళ ఉత్తమ ఇన్ క్లాస్ ఫీచర్లు , సాంకేతికతలను అందించడం ద్వారా విప్లవాత్మక మార్పులు చేస్తుందన్నారు. ది న్యూ హ్యుందాయి ఏయూ ప్రారంభ ధర రూ. 6,29,600(ఎక్స్ షోరూమ్) నిర్ణయించామన్నారు. ఆదేవిధంగా హ్యుందాయి గ్రాండ్ 10ఎన్ఐఓస్ ప్రారంభ ధర రూ. 5,68,500/- చొప్పున ధరలు నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎన్నడు లేనివిధంగా భద్రతను, ఆధునిక భారతీయ కుటుంబాలకు ప్రపంచ స్థాయి ఉత్పత్తిని అందించే దిశగా మేముపనిచేస్తున్నామని తెలిపారు. కస్టమర్ల ఆనందాన్ని నిర్ధారించడానికి ఇది నిరంతర ప్రయత్నం ఈ బెంచ్‌మార్క్ ను మరింత ఎక్కువగా సెట్ చేస్తుంది. ఈకార్యక్రమంలో కస్టమర్ల శ్రేయోభిలాషులు, అకౌంట్స్ అండ్ ఫైనాన్స్ కిషోర్ కుమార్, లక్ష్మీహ్యందాయి సిబ్బంది , మొదటి కొనగోలు చేసుకున్న వారికి ఈ ప్రారంభ ధర వర్తిస్తుందని సీఈవో ప్రకటించారు.

## క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణకు రాక్స్ ఫార్మా విరాళం

పరవాడ, జనవరి25, ప్రభాతవార



క్షయ, కుష్టు వ్యాధి నియంత్రణకు రాక్స్ ఫార్మా రెండు లక్షల పదివేల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈమేరకు బుధవారం జిల్లా కుష్టు నియంత్రనాధికారి డాక్టర్ పురె ంద్రబాబుకు రాక్స్ ఫార్మా హెడ్ జిఎస్ఎన్ రెడ్డి,హెచ్ఆర్ నాగరాజులు అందజేసారు. రాక్స్ ఫార్మా పరిశ్రమ తమ సామాజిక భాద్యతా నిధుల నుండి ఈ కార్యక్రమానికి అందించినట్లు తెలిపారు.

## ఉత్తమ ట్రాన్స్‌కో సబ్‌ఇంజనీర్‌గా ఎంపికైన సురేష్‌కుమార్



రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ట్రాన్స్‌కో సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్ గణతంత్ర దినోత్సవ పందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకోనున్నారు. రాజమహేంద్రవరం సర్కిల్‌లో ఎంపికై విశాఖపట్టణంలో 26 తేదీన జరిగే కార్యక్రమంలో సియండి చేతులు మీదుగా పురస్కారాన్ని అందుకోవడం జరుగుతుంది.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం..పేస్ యాప్ రద్దు చేయాలంటూ నిరసన

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త



అంగన్వఆడీలకు కనీసం నెలకు రూ.26 వేలు కనీస వేతనంతో మాటు పేస్‌యాప్ రద్దు, పర్యవేక్షణ పేరుతో వేదింపులు ఆపాలంటూ అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వడీ వర్కర్లు హెల్పర్ల యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేసారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మోనూ చార్జీలు పెంపు, గ్యాస్‌ను ప్రభుత్వ సరఫరా, పెండింగ్ బిల్లులు చెల్లింపు, సీనియారిటీ ప్రకారం వేతనాలు, సర్వీసులో ఉన్నవారు చనిపోతే కుటుంబీకులకు ఉద్యోగం, జి.ఓ నెంబరు 1 రద్దు చేయాలంటూ 13 డిమాండ్లతో ఉన్న మెమోరాండంనుసూపర్‌వైజర్లు అరుణలత, అమ్మిరాజు, నాగజయ లక్ష్మిలకు ఫిబ్రవరి 6తేదీ రంపచోడవరం, మార్చి 5తేదీన విజయవాడ, ఏప్రిల్ 5తేదీన చలో డిల్లీ కార్యాక్రమాలకు అంగన్వాడీ వర్కర్లు సిద్ధం కావాలని చిన్ని కుమారి అన్నారు. ఈకార్యక్రమంలో నూక రత్నం, రాజేశ్వరి, సత్యవతి, లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, సుందరమ్మ, రమణమ్మ, మేరీ వర్కర్లు పాల్గొ న్నారు..

## సమస్యల పరిష్కారంపై ఉపాధ్యాయులు దృషి సారించాలి : ఎంపిడిఓ



రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త

పాఠశాలలను సచివాలయ ఉద్యోగులు తనిఖీలను చేసి గుర్తించి సిఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేసి అంశాల పరిష్కారంపై అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులు దృష్టి సారించాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర అన్నారు. బుధవారం రాజవొమ్మంగి మండల విద్యాశాఖ కార్యాలయంలో అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులు సమావేశం జరిగింది. ఈసందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ యుడైస్ పోటోలు ప్రణాళిక, పోటోలు అప్‌లోడ్, జవహర్ నవోదయ అప్లికేషన్ ఆన్‌లైన్ చేయడం వంటి పలు అంశాలను చర్చించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ బాపన్నదొర, సిఆర్పీలు డి.శ్రీనివాస్, మంగరాజు, చవల సతీష్, కొప్పిలి ఆదినారాయణరెడ్డి, నీలాద్రి విష్ణు, అన్ని పాఠశాలల ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సర్దుబాటు బదిలీలు : ఎంఇఓ కె.తాతబ్బాయిదొర

రాజవొమ్మంగి, జనవరి 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో ఉపాధ్యాయులు సర్ధుబాటు, ప్రమోషన్లపై బదిలీలు జరిగాయని మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు. లబ్బర్తి యంపియుపి స్కూల్‌లో ఉపాధ్యాయులు సొర్లం రాజబాబు జగ్గంపేట సమీప రామవరంకు, అమీనాబాద్ కాలనీ యంపియుపి స్కూల్ ఉపాధ్యాయులు మఠం ఉదయ్ మనోహర్ తుని సమీప రేఖవానిపాలెంకు, లబ్బర్తి స్కూల్ ఉపాధ్యాయులు చవల చంటబ్బాయిదొర జగ్గంపేట సమీప గొల్లల గుంట స్కూల్, రేణుక ఇదే మండల లాగరాయి జెడ్‌పి హైస్కూల్, గుమ్మడి సూర్యనారాయణ లబ్బర్తి నుండి రాజవొమ్మంగి జెడ్‌పి హైస్కూల్‌కు సర్ధుబాటు బదిలీలు జరిగాయి. ప్రమోషన్లలో భాగంగా వంచంగి నుండి వాసిరెడ్డి రామకృష్ణ ఏలేశ్వరం మండలం పేరవరం, కొండలింగంపర్తి స్కూల్ నుండి సీతారపురాజబాబు ఏలేశ్వరం మండలం జె.అన్నవరం, రాజవొమ్మంగి నుండి కుంజం విఘ్నేశ్వరరావు లాగరాయి జెడ్‌పి హైస్కూల్‌కు బదిలీలు జరిగాయి. అడ్డతీగల నుండి ఇంగ్లీషు ఉపాద్యాయులు సూర్యనారాయణ జెడ్డంగి జెడ్‌పి హైస్కూల్‌కు బదిలీపై వస్తున్నారన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
విశాఖపట్నం మెయిన్ బ్రాంచ్ (eCB)
29-2-35, గ్రౌండ్ ఫ్లోర్, జిల్లా కోర్టు ఎదురుగా, జగదాంబ సర్కిల్, విశాఖపట్నం-530020
☎ 0891-2567558/2563406 & ఇ-మెయిల్: ubin0901580@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**

సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
1. శ్రీమతి పుక్కల రాములమ్మ, భర్త: కోదండ, డి.నెం 14-15-26, ఎగువ పేట, భీమునిపట్నం, విశాఖపట్నం-531163.
2. శ్రీ మహేష్ పుక్కల, తండ్రి: కోదండ, డి.నెం 14-15-26, ఎగువ పేట, భీమునిపట్నం, విశాఖపట్నం-531163.

డియర్ సర్ / మేడమ్

**విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలిసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మా విశాఖపట్నం మెయిన్ (eCB) బ్రాంచ్ నందలి **శ్రీమతి పుక్కల రాములమ్మ** అనే పేరున గల మీ ఖాతాను తేది **01.04.2022**న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 31.07.2022 నాటికి క్రింద చూపిన విధముగా **రూ.22,89,327.00/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల ఇరవై ఏడు రూపాయలు)** బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (రూ॥) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| టర్మ్ లోన్ | 24.00 లక్షలు | 22,89,327.00 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన **రూ.22,89,327.00/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల ఇరవై ఏడు రూపాయలు)** మరియు మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం తేది. 01.08.2022 నుండి ఒప్పందపు రేటు నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తుల వివరములు**

**ఆస్తి నెం-1:** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం ఎస్.ఆర్.ఒ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, చెంగలరావుపేట వార్డు 7, చట్లలవారి వీధి, టి.ఎస్.నెం.462 నుండి 607, డోర్ నెం. 20-112-64, నందు 52.25 చ॥గ॥ లేదా 43.75 చ॥మీ॥ స్థలం మరియు రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు:** తూర్పు: ఉమ్మడి దారి, దక్షిణం: జి. పైడమ్మ ఇల్లు, పడమర: ఉమ్మడి దారి, ఉత్తరం: రోడ్డు.

**ఆస్తి నెం-2:** విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం ఎస్.ఆర్.ఒ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, మహారాణిపేట వార్డు, జాలారిపేట, బ్లాక్ నెం. 32, డోర్ నెం. 16-25-9, టి.ఎస్.నెం.1204 నందు 50.00 చ॥గ॥ లేదా 41.80 చ॥మీ॥ స్థలం మరియు అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్. **హద్దులు:** తూర్పు: 10 అ॥ రోడ్డు, దక్షిణం: మున్సిపల్ కాలువ, పడమర: 9 అ॥ రోడ్డు, ఉత్తరం: జి. దానమ్మ యొక్క ఇల్లు.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. మరియు అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.

2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది/ నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలిసి వస్తుందని మీరు గమనించగలరు.

3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు **అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు** ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 02.08.2022, స్థలం: విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## జగనన్న ప్రభుత్వంలో ప్రతి గిరిజనుడికీ మేలు : ఎమ్మెల్యే



**చింతపల్లి జనవరి25 (ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఉన్న ప్రతి గిరిజనుడికీ జగనన్న ప్రభుత్వంలో మేలు జరిగిందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రతి గిరిజనుడి తలుపు తట్టి మరీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని ఆమె స్పష్టం చేశారు. ఆమె బుధవారం చింతపల్లి మండలంలోని తాజంగి గ్రామ సచివాలయం పరిధిలోని పాత తాజంగి, రామాలయంవీధి, పేదపేట, రోడ్‌లైన్, పెదగూడ వీధిలైన్, తిక్కరపాడు లైన్, గిద్దల పుట్టు, వంతమామిడి గ్రామాలలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వం ఈ మూడున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 445 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ తమర్బ నర్సింగరావు, స్థానిక సర్పంచ్ వంతాల మహేశ్వరి, ఎంపీపీ అనూష దేవి, వైస్ ఎంపీపీ గోపి నాయక్ శారద, వైస్ సర్పంచ్ గెమ్మెల రవి, జెడ్పిటీసీ పోతురాజు బాలయ్య, సర్పంచ్‌లు దురియా పుష్పలత, లలిత కుమారి, సమిడి గోపాల్, సోమరత్నం, శాంతికుమారి, ఎంపిటిసిలు మఠం రాజులమ్మ, లోవరాజు, నాగమణి, మీనా కుమారి, మోహనరావు, డిసిసిబి డైరెక్టర్ సీతారాం, స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, ఏఎంసీ డైరెక్టర్ అప్పన్న, మండల అధ్యక్షులు మోరి రవి, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాంగి గణబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంగధర రావు, బెన్ను బాబు, మాజీ సర్పంచ్ రామస్వామి, రామారావు, మాజీ సర్పంచ్ రఘు, బాబురావు, సింహాచలం, నూకరాజు, గణేష్, పోతురాజు, వార్డ్ మెంబర్లు కే దేవి, దేవి, జి.రవి, కే.సదాశివ, నారాయణరావు, చంద్రకళ, ఏ జానకి, మోహిని సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అల్లాడ నాగేష్, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడుగులలో జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు

**మాడుగుల జనవరి 25 (ప్రభాతవార్త**



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామధర్మజ ఆధ్వర్యంలో ఓటర్ల జాతీయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పలువురు ప్రతినిధులు ప్రమాణం చేస్తూ భారతదేశ పౌరులమైన మేము దేశ సంప్రదాయాలను కాపాడుతూ రాజ్యాంగాన్ని రక్షిస్తూ స్వేచ్ఛ వాతావరణంలో ఎటువంటి పక్షపాతం లేకుండా కుల, మత వర్గ భాషలకు అతీతంగా నా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకుంటూ ఎన్నికల నియమావళిని పాటిస్తానని ప్రతిజ్ఞ చేశారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల పాత్ర కీలకం -ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం అర్హులందరికీ అందేలా చూడాలి -ప్రభుత్వంపై ప్రతిపక్షాల దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి -వైసిపి ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి**



**చోడవరం జనవరి 25 (ప్రభాతవార్త**

రానున్న 2024 ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ అందిస్తున్న ప్రతి పథకం లబ్దిదారులకు అందేటట్టు చూడాలని సూచించారు. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం చోడవరం శివాలయం ప్రాంగణంలో ప్రభుత్వ విప్పు స్థానిక ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ అధ్యక్షతన జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చోడవరం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వైవి సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చక్కని పాలన జరుగుతోందన్నారు. ప్రజల్లో వైఎస్ జగన్ ప్రభుత్వంపై ఉన్న సానుకూల ధోరణిని ఓట్ల రూపంలో తీసుకురావాల్సిన బాధ్యత సచి వాలయ కన్వీనర్లు, గృహ సారథులపై ఉందన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేస్తే 175 స్థానాలు గెలవడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. ఈ కార్యక్రమంలో సభకు అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రానున్న రోజులు చాలా కీలకమని పార్టీ కార్యకర్తలు నాయకులు ముఖ్యంగా గృహసారథులు సచివాలయ కన్వీనర్లు ప్రత్యేక పాత్ర పోషించాలని కోరారు. అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న మరలా అధికారం చేపట్టాలంటే ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు తీసుకెళ్లి అంకితభావంతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు చోడవరం నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల స్థాయి కన్వీనర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు, సర్పంచులు, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు, ఎంపిటీసీలు, వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## గోవిందమాలను ప్రోత్సహించండి



**మాడుగుల జనవరి 25 (ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో గోవిందమాలను ప్రోత్సహించి భక్తులకు సహకారం అందించాలని గోవింద భక్తుడు జి.వెంకటరావు టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం చోడవరం చేసిన ఆయనను కలసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం అయ్యప్ప మూల దుర్గామాత సింహాద్రి అప్పన్న మాల, శివమాల ఎంతో ప్రాచుర్యం పొందాయని ఆ విధంగానే గోవింద మాలకు కూడా టిటిడి ద్వారా తగు ప్రోత్సాహం అందించి అన్య మతాల వైపు ఎవరు వెళ్లకుండా శ్రీవారికి మరింత ప్రాచుర్యం అందించాలని కోరారు.

## దేశ భవిష్యత్తును శాసించేది ఓటర్ మాత్రమే : తహశీల్దార్



**హుకుంపేట, జనవరి 25 (ప్రభాతవార్త**

దేశ భవిష్యత్తును శాసించేది ఓటర్ మాత్రమేనని అటువంటి ఓటు హక్కు వినియోగంలో ఎంతో జాగ్రత్త అవసరమని తహశీల్దార్ బి.రాజలక్ష్మి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో గల రెవెన్యూ కార్యాలయంలో వీఆర్ఓ డి.కొండబాబు అధ్యక్షతన నిర్వహించిన 13వ జాతీయ ఓటర్ దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తు శాసించేది ఓటరైతే దేశాన్ని పాలించే నాయకున్ని ఎన్నుకునేది సక్రమంగా లేకపోతే దేశ భవిష్యత్తు ఎటు పోతుందో ఎవరికీ తెలియదని ఆమె అన్నారు. మండల పరిధిలో మొత్తం 55 పోలింగ్ బూతులు ఉన్నాయని 44148 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్ అయినా బుర్గం రాజులను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే కొత్తగా వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డులను పలువురు మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పలువురు బాలికలకు ముగ్గురు పోటీ గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే పలువురు విద్యార్థులతో మానవహారం నిర్వహించి ఓటు మన ప్రాథమిక హక్కు ని నోటు మాటలు ఓటు వేయకు అంటూ పరు నినాదాలు చేసి భారీగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ రంగారావు సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణమూర్తి మండల సర్వేయర్ పి శ్రీను సర్వేయర్ కృష్ణమోహన్ వీఆర్పి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ సుత్తమ్మతల్లి అమ్మవారు

**భీమునిపట్నం, జనవరి, 25, (ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలం, చిప్పాడ గ్రామంలో శ్రీ శ్యామలా గుప్త నవరాత్రుల సందర్భంగా శ్రీ సుత్తమ్మతల్లి అమ్మవారు ఎర్రని 250కేజీలు చెర్రీ పళ్ళమాలలతో కూడిన అవతారంలో ప్రత్యేక అలంకరణలో ప్రజలకీ దర్శన ఇవ్వడం జరిగింది. ఈ ఎర్రని పళ్ళను తీసుకోవడానికి గల ముఖ్య కారణం. అమ్మవారికి ఎరుపు రంగు అంటే ఎంతో ప్రీతికరం. ఎంత ఇష్టం అంటే, తన శిరస్సు మీద ఉన్న కిరీటం మీద, పైన ఉన్న మణిఎర్రగా ఉంటుంది. కిరీటం మధ్య భాగంలో ఉన్న కెంపు ఎర్రగా ఉంటుంది. అమ్మవారి చెవులకు ఉన్న చెవిపోగులు, దిద్దులు కూడా ఎర్రని రాళ్లతో అలంకరించబడి ఉంటాయి. అమ్మవారి ముక్కెరకి ఎరుపు అలంకరించబడి ఉంటుంది. అమ్మవారి మెడలో ధరించిన హారములు రత్నముల ఎర్రని కురువిందమణులతో కనిపిస్తాయి. అమ్మవారి పెదవులు లేత ఎరుపు రంగుతో స్వతహాగా చిరునవ్వుతో ప్రకాశిస్తూ ఉంటాయి. అమ్మవారి వడ్డాణం కూడా ఎర్రని రాళ్ళ కట్టు బడితో ఉంటుంది. చేతికి ఉండే గాజులు ఎర్రని కెంపు రాళ్లతో నిండి ఉన్నవే. చేతి వ్రేళ్ళకు ఉన్న 10 ఉంగరాలు కూడా ఎర్రని మణులతో కలిగి ఉన్నవే. కాళ్లకు ఉన్న పారాణి ఎరుపు. ఎరుపు రంగు చీర ధరించి ఉంటుంది. ఎర్రని పుష్పమాలను ధరించి ఉంటుంది. ఇవన్నీ బాగా గమనిస్తే సంపూర్ణమైన ఎరుపుతనం కలిగి ఉంటుంది అమ్మవారు. అంత ఇష్టం రక్తవర్ణము అంటే ఆభరణాలు మాత్రమే కాకుండా, శరీరం అంతా పాదాల నుండి శిరస్సు వరకూ ఎర్రనిరంగులో దర్శనం కల్పించాలి అనే ఉద్దేశంతో ఈ పళ్ళను తీసుకోవడం జరిగింది. పై కార్యక్రమం అంతట సుత్తమ్మతల్లి భవాని పీఠం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చిప్పాడగ్రామం పరిసర ప్రాంతాల మహిళలు, భవాని పీఠము భక్తులు తదితరులు పాల్గొన్నారు.



జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో బుధవారం 13వ నేషనల్ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం (మాధవధర, ప్రభాతవార్త)

## ఎన్ఆర్‌డిసి రీజనల్ మేనేజర్ సీతం సందర్శన



**మాధవధార, జనవరి 25 (ప్రభాతవార్త**

రీజినల్ మేనేజర్ సీతం కళాశాలను సందర్శించారు. స్థానిక సీతం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యారంగం, పరిశ్రమల మధ్య ద్వైపాక్షిక జ్ఞాన బదిలీ తప్పనిసరి అయిఉండాలని కళాశాల తోడ్పాటుతో ఏర్పాటు చేసిన పరిశ్రమ - అకడమిక్ కనెక్ట్ అనే సెషన్‌లో సీనియర్ రీజినల్ మేనేజర్ డాక్టర్ బి.కే సాహు అభిప్రాయపడ్డారు. అలాగే మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులలో పారిశ్రామిక పరిశోధనా ధోరణిని పెంపొందించే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్‌డిసి), ఎన్ఆర్‌డిసితో సాంకేతిక వినిమయానికి అనేక మార్గాలు ఉన్నాయని, పరిశోధన నిధులకు సంభావ్యత ఉందని, సీతం నుండి ఏదైనా ప్రతిపాదన కోసం ఎన్ఆర్‌డిసి తలుపులు తెరిచి ఉంచుతుందని డా.సాహు వివరించారు. సీతం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు, ఈ సాంకేతికత మార్పిడి ప్రయత్నం పట్ల తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఎన్ఆర్‌డిసి అందించిన సాదర స్వాగతం, సంభావ్య అవకాశాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రధానోపాధ్యయులు డా.డీవి రామమూర్తి తదితర సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధిపతులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 18 సం.లు నిండిన ఓటరు కార్డు దరఖాస్తు చేసుకోవాలి

**రంపచోడవరం, జనవరి 25 (ప్రభతావార్త**



ఏజెన్సీలోని 18 సం.లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్ కార్డ్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. బుధవారం ఏజెన్సీలోని ఏడు మండలాల్లో ఓటర్ హక్కులపై జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులు, వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగస్తులు, వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయ కార్యదర్శులతో వాలంటీర్లతో ర్యాలీ కార్యక్రమానికి రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ ముఖ్యఅతిథిగా హాజరై మోటార్ సైకిల్ ర్యాలీని పిఎంఆర్సిలో ప్రారంభించారు. పిఎంఆర్సి నుండి స్థానిక తహశీల్దార్ కార్యాలయం మీదుగా జరిగిన ర్యాలీలో సబ్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ వివిధ శాఖల అధికారులతో సిబ్బందితో వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులతో విద్యార్థులతో ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం లెనోవా కళాశాల ప్రాంగణంలో ఓటు హక్కు వినియోగంపై సమావేశం నిర్వహించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు బాధ్యతయుతంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలపరుచుకునే బాధ్యత మన అందరిపై ఉందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. రంపచోడవరం తహశీల్దార్ పాదిలి వెంకటేశ్వరరావు, సర్పంచ్ మంగ బొజ్జయ్య డిప్యూటీ తహశీల్దార్ ఎంవి సత్యనారాయణ, ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్‌బాబు, ఎంవివి సత్యనారాయణ దొర, రంపచోడవరం పంచాయితీ కార్యదర్శి ఎన్.రమేష్, సీనియర్ అసిస్టెంట్లు దూడ ఇందిరాబాయ్, లక్ష్మణరావు, వీఆర్వోలు, గణపతి రెడ్డి, ప్రభాకర్‌రావు, వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు కళాశాలలకు సంబంధించిన అధ్యాపకులు విద్యార్థులు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్లు దినోత్సవం



**పాడేరు, జనవరి25,(ప్రభాతవార్త**

జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా పాడేరు మేజర్ పంచాయితీ సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి అధ్యక్షతన జాతీయ ఓటర్లు దినోత్సవం బుధవారం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రతి ఒక్కరు కూడా 18 సం.ల నిండిన యువతీ యువకులు కొత్త ఓటును చేయించుకోవాలని మీరు చేయించుకున్న కొత్త ఓట్లు ఒక ఆయుధంగా వాడుకొని మంచి నాయకుల్ని ఎన్నుకోవాలని మంచి నాయకుల్ని గెలిపించి మన ప్రాంతం మన దేశానికి మన గ్రామం అభివృద్ధి చేసే నాయకుడిని ప్రతి ఒక్కరు కూడా ఓటుని వేసి గెలిపించుకోవాలని సర్పంచ్ ఉషారాణి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు,, మాజీ అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ కొట్టగుళ్లి సుబ్బారావు, ఉప సర్పంచ్ బూరెడ్డి రామానాయుడు, పంచాయితీ ఈవో కృష్ణారావు, వార్డు మెంబర్లు శంకర్రావు, లక్ష్మీ గంగమ్మ, సచివాలయం సెక్రటరీ దివాకర్, విజయ్ సచివాలయం సిబ్బంది మూడు సచివాలయం వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ బాధ్యత ఓటరుదే: కలెక్టర్

**పాడేరు, జనవరి 25, (ప్రభాతవార్త**



ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ఓటరుదేనని, ఓటరు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తనకు నచ్చిన మంచి వ్యక్తిని ఎన్నుకోవటం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతుందని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞను చేయించిన కలక్టర్, మొదటిసారిగా ఓటు హక్కు పొందిన యువతకు ఎపిక్ కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా అత్యధిక పర్యాయాలు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఐటిడిఎలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఐటిడిఎలో కూడా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఓటర్లందరూ ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచాలని, నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ వివిఎస్ శర్మ, ఇన్‌చార్జ్ ఎఓ చిన్నికృష్ణ, తహశీల్దార్లు బివి రామారావు, వి.త్రినాధ నాయుడు, ఐటిడిఎ సహాయ ప్రాజెక్ట్ అధికారులు ఎం.వెంకటేశ్వరరావు, వి.ఎస్.ప్రభాకర్‌రావు, కలక్టరేట్, ఐటిడిఎ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ ముందు నిరసన



**పాడేరు, జనవరి25,(ప్రభాతవార్త**

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటిక సత్యనారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పల నరసయ్య మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్టీల్ ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలని, స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌కరణ చేస్తే చూస్తూ ఊరుకోమని వామపక్షాల నాయకులు హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్, స్టీల్ ప్లాంట్, రైల్వే, తదితర ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేయటానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీనికి ప్రజలంతా తిప్పి కొట్టాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని అదేవిధంగా ఆదివాసి ప్రాంతంలో హైడ్రోప్లవర్ ప్రాజెక్టు పేరుతో ఆదివాసుల భూములు అదానీ అంబానీలకు కట్టబెట్టే పరిస్థితి తీసుకొచ్చారని, దీనివల్ల గిరిజనులు నష్టపోయే ప్రమాదం ఎక్కువ ఉందని హైడ్రోప్రోవర్ ప్రాజెక్టు జోలికి వస్తే తాటతీస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమర్ లక్ష్మణ్ రాజశేఖర్ దాసు రాధాకృష్ణ ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు మాజీ సర్పంచ్ చల్లంగి నారాయణకు ఘననివాళి

**పాడేరు, జనవరి25,(ప్రభాతవార్త**



పాడేరు మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ టీడీపీ నాయకులు కీ.శే.చల్లంగి నారాయణ ప్రధమ వర్థంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కీ.శే.చల్లంగి నారాయణ వర్థంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి ఎం. మణికుమారి, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఎం.వరహాలురాజు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి బొర్రా విజయరాణి, చల్లంగి లక్ష్మణరావు, పెదబయలు మాజీ ఎంపిపి ఉమామహేశ్వరరావు, డి.బుజ్జి, పాడేరు మాజీ సర్పంచ్ పిన్నయ్యదొర, ఎస్.నాగబ్బాయి, బొడ్డేటి వరలక్ష్మి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కీ.శే. నారాయణ కుమారుడు మాధవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అవగాహన

**భీమునిపట్నం, జనవరి 25, (ప్రభాతవార్త**



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భం గా జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీముని పట్నం నందు విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్క రూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఏ విధమైన ప్రలోభాలకు, ఒత్తిడిలకు లోను కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ యు.మాణిక్యనాయుడు కోరారు. ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయులందరూ ఓటరు ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు త్రినాధరావు సారిపల్లి, గొట్టేటి రవి, జె.మాధవి ఎం.మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**జి.మాడుగుల, జనవరి 25 (ప్రభాతవార్త**

పాడేరు డివిజన్ జి.మాడుగుల మండలం గెమ్మెలి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ (బాలుర) పాఠశాల పెదలోచలిలో చదువుతున్న విద్యార్థు లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిం దని పాడేరు అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.లీలాప్రసాద్ తెలియజేశారు. బుధవారం నిర్వహించిన వైద్య శిబిరానికి తనిఖీ చేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గెమ్మెలి వైద్యాధికారి, సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మొత్తం 204 మంది విద్యార్థులకు గాను 95 మందికి పరీక్షించడం జరిగింది. రక్తహీనత, చర్మవ్యాధులు, దగ్గు, తక్కువబరువు, కంటి చూపు, చెవి, దంత సమస్యలు మున్నగు వ్యాధులతో బాధపడుతున్న 24 మందిని పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. పాడేరు డివిజన్‌లో ఉన్న 35పి.హెచ్.సిల పరిధిలోని వైద్యశాఖ, విద్యా శాఖాధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళికా ద్వార త్వరిత గతిన వైద్య పరీక్షలను పూర్తి చెయ్యాలని సూచించారు. ఉన్నత వైద్యం అవసరమైన 10 మందిని గుర్తించి ఉన్నతాసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం



**అరకులోయ, జనవరి 25 (ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలల జాతీయ సేవా పథకం, రాజనీతి శాస్త్రి విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్ల దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళా శాలల ప్రిన్సిపాల్స్ డా.కె. భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్.రామకృష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైందని అన్నారు. ముఖ్య అతిధిగా పాడేరు సబ్ కలెక్టర్ వి.అబి షేక్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18సం. వచ్చిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును పొందాలన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 13వ ఓటర్ల దినోత్సవం సందర్భం గా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, సీనియర్ సిటిజెన్స్‌కు, బెస్ట్ బూత్ లెవిల్ ఆఫీసర్లకు సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఈపిఐసి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎ.వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత కళాశాల అధ్యాపక, అధ్యాపకేత బృందం పాల్గొన్నారు.

## వాహనాల బహిరంగ వేలం

**అరకులోయ, జనవరి 25 (ప్రభాతవార్త**

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్, అరకు నందు ఈ నెల 28న అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్, అల్లూరి సీతారామరాజు జిల్లా వారి ఆధ్వర్యంలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు సిఐ ఎ.గణపతిబాబు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ వేలంపాటలో పాల్గొనవచ్చని ఆయన అన్నారు.

## ఆపత మిత్ర వాలంటీర్లకు కిట్ల పంపిణీ

**ఎస్.రాయవరం, జనవరి25 (ప్రభాతవార్త**



గతనెల 12న సామర్లకోట ఈటిసి సెంటర్లో ఆపత మిత్ర వాలంటీర్లకు పన్నెండు రోజుల పాటు శిక్షణ పొందిన వారికి బుధవారం విశాఖపట్నం జిల్లా సీఈవో శ్రీరామ్ మూర్తి చేతుల మీదుగా కిట్లు పంపిణీ చేసినట్లు వైఎస్సార్సిపి సోషల్ మీడియా సభ్యులు చేపల రాజు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఆపత మిత్ర వాలంటీర్ల విధులు, చేపట్టవలసిన కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు ఎస్.రాయవరం మండలం నుండి చేపల రాజు, అండిబోయిన శ్రీను, చోడిపల్లి వాసు, ప్రసాదుల శివ ప్రసాద్ పాల్గొన్నారని, వీరు తీసుకున్న శిక్షణపై అధికారులు పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ సీఈవో సత్యన్నారాయణ, ఏవో శర్మ, డిటీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**నక్కపల్లి మండలం తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రి**



**నక్కపల్లి, జనవరి 25 (ప్రభాతవార్త**

13వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నక్కపల్లి హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల మేజిస్ట్రేట్, తహశీల్దార్ డి.సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సీనియర్ సిటిజన్లు నవర నూకరాజు శర్మ (ట్రైప్ మాష్టారు) కొల్నాటి అప్పారావులను సత్కరించారు. ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్రమణ్య శాస్త్రి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజులు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాలకులను ఎన్నుకునే క్రమంలో ఓటుహక్కును మించిన ఆయుధం మరొకటిలేదని, సామాన్యునిచేతిలో పాశుపతాస్త్రంగా ఉపయోగపడుతుందని ఓటు హక్కుపై 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అర్హులకు ఓటరు గుర్తింపు కార్డులందజేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీకోసం నీవు జీవిస్తే నీలోనే నిలిచిపోతావు.. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు అనే అమూల్యమైన ఆనాడు అంబేద్కర్ మహాశయుడు చెప్పినమాటలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఓటు వజ్రాయుధం వంటిదని కేంద్రప్రభుత్వం 2011 జనవరి 25 నుండి ఈ కార్యక్రమాలను ప్రజల్లో అవగాహన కల్పించేలా నిర్వహిస్తుందన్నారు. ఓటరుగా నమోదుకావడానికి, దరఖాస్తు సమర్పించాలన్నారు. కొత్త ఓటర్ల ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని, 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటుహక్కును అందరూ తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్ మాట్లాడుతూ ఓటు తలరాతలు మార్చే సుదర్శన చక్రమని, చరిత్రను తిరిగి వ్రాయగల గాండీవం అని అన్నారు. ఓటు సద్వినియోగంతోనే ప్రజాస్వామ్య మునకు మనుగడ అన్నారు. అనామకులను అందలం ఎక్కించాలన్నా, మహామహులను మట్టి కరిపించాలన్నా ఓటు ద్వారా సాధ్యమన్నారు. ఓటు అనే ఆయుధానికి ఓటరు విచక్షణ అనే శక్తిని జోడించాలన్నారు. అనంతరం ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వినియోగం అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో గెలుపొందిన విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రములు, ముఖ్య అతిధుల చేతులు మీదుగా ప్రశంసాపత్రములు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్.ఎమ్. రాణీలలిత, ఎపిక్ డి.టీ. టి.తాతాచారి, నీరజ, ఆర్.ఐ.లు శ్రీపాద సత్యభాస్కర ప్రసాద్, నర్సింగరావు ఉపాధ్యాయులు ఎన్.అప్పారావు, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సత్యవతి, కుందూరు రాజు వీఆర్వోలు కామరాజు, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పనులు వసూలపై దృష్టి పెట్టండి : ఈవోపిఆర్‌డి వెంకటనారాయణ

**నక్కపల్లి, జనవరి 25 (ప్రభాతవార్త**



మండలంలోని ఆయా పంచాయితీల్లో ఇంటి పన్నులు వసూలు విషయమై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని, ఈవోపిఆర్ డి.వెంకట్ నారాయణ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ప్రధానంగా లక్ష్యాలకు అనుగుణంగా ఇంటిపన్నులు వసూలు చేయాలని నిర్లక్ష్యం వద్దని అన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్మాణ విషయంలో దృష్టి పెట్టాలని, ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కీలక భూమిక పోషించాలని అన్నారు. ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ నిబంధన మేరకు ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఏ ఒక్కరు నిబంధనలు అధిక్రమించినా చర్యలు ఉంటాయని వారికి తెలియజేయాలని ఆదేశించారు. కార్యదర్శులు ఎం.శ్రీను పీవీపీ రాజశేఖర్, నర్సింగరావు, కిరణ్ సాయి లక్ష్మి, అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లి ఎండిఓ దెందుకూరుకి ఉత్తమ పురస్కారం



నక్కపల్లి, జనవరి 25 ప్రభాతవార్త

మండల పరిషత్ అధికారిగా పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్న, దెందుకూరి సీతారామరాజుకు ఉత్తమ పరిస్కారం లభించింది. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన, దెందుకూరు సీతారామరాజుకు జిల్లా కలెక్టర్ అభినందిస్తూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ ప్రశంస పత్రాన్ని అందజేయనున్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలో జరిగే గణతంత్ర వేడుకల్లో గురువారం కలెక్టర్ చేతుల మీదుగా అందు కొనున్నారు. దెందుకూరు సీతారామరాజుకు ఉత్తమ పురస్కారానికి ఎంపిక కావడంతో మండల పరిషత్ సిబ్బందితోపాటు ఎంపీపీ రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీలు సర్పంచులతోపాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పిఎసిఎస్ పూర్వపు వేంపాడు అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు తదితరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎండిఓ మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉందని, కష్టపడిన కష్టానికి గుర్తించి ఎంపిక చేయడం పట్ల జిల్లా కలెక్టర్, జెసి డిపిఓలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు నా ఒక్కడిదే కాదని, మండల పరిషత్ ఉద్యోగులు, సచివాల సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, మండలంలో ఉన్న వివిధ విభాగాల అధికారులందరిని ఆయన అన్నారు.

## అతి విచారణలో కృంగిపోవడమే బై పోలార్ డిజార్డర్



పీఎం పాలెం, జనవరి 25 ప్రభాతవార్త

మనలో కొంతమంది అత్యంత ఉత్సాహంగా ఉంటూ అంతలోనే అతి విచారణలో కృంగిపోవడం జరుగుతుంది. కొన్ని భావోద్వేగాలు స్థిరంగా ఉండటం వలన వాళ్ళు కొంత ఒత్తిడికి గురవుతారు. ఈ రకమైన మానసిక వ్యాధిని బైపోలార్ డిజార్డర్ అంటారు. దీనివలన మనిషి శారీరకంగా మానసికంగా కృంగిపోతాడు. ఇది ఎవరిలోనైనా రావచ్చు స్త్రీలలో పురుషులలో కూడా రావచ్చు, వృద్ధాప్యంలో కూడా రావచ్చు. ఇది రెండు దశలలో ఉంటుంది అలా ఉత్సాహంగా ఉన్న దశను మ్యానిక్ దశ అంటారు. అలాగే చాలా విచారంగా ఉన్న దశను డిప్రెసివ్ దశ అంటారు. దీనికి కారణాలు ఏమనగా - మెదడులో గల న్యూరో కెమి కల్స్‌లో జరుగు ఇంబాలన్స్ వలన మూడ్ చేంజెస్ అనేది వస్తుంది. మనం పెరిగిన వాతావరణం జన్యుపరంగా, వంశపారంపర్యంగా, చిన్ననాటి నుండి చూసిన కుటుంబ కలహాలు భిన్న పరిస్థి తులు, ఆర్థిక సంక్షోభాలు అనుకున్న కోరికలు జరగకపోవడం, వ్యసనాలకు బానిసైన వారు, చదువు ముందుకు సాగకపోవడం మెదడులో గల భావోద్వేగాలకు సంబంధించిన భాగంలో సమస్య ఏర్పడడం వలన మొదలగునవి. అయితే ఈ వ్యాధి లక్షణాలు - ఏమనగా ముఖ్యంగా మ్యానిక్ దశలో గల లక్షణాలు ఏమనగా- ఇందులో హయ్యర్ మూడు ఉంటుంది. ఎక్కువగా యాక్టివిటీ, అతి సంతోషం, నిద్ర తక్కువ, చాలా కోపంగా ఉండడం, ఎక్కువ ఖర్చులు పెట్టడం, పనిమీద ఏకాగ్రత లేకపోవడం, వాళ్ల కోసం వాళ్లు పెద్ద గొప్పగా చెప్పుకోవడం, అనుమానాలు అహంకారాలు, తనలో తను మాట్లాడుకోవడం, తనలో తాను ఏడవడం, నవ్వడం అలాగే డిప్రె సివ్ దశలో గల లక్షణాలు ఏమనగా - ఇందులో లోవర్ మూడు ఉంటుంది. చాలా ఎక్కువగా బాధపడడం ఎప్పుడూ నెగిటివ్‌గా ఆలోచించడం, యాక్టివిటీ తక్కువ చేయడం, యాక్టివిటీ లేక పోవడం, నిద్ర ఎక్కువ లేదా తక్కువ, ఆత్మహత్యా ప్రయత్నాలు చేయడం, ఆత్మనున్యతా భావం కలగడం, కుటుంబాన్ని పట్టించుకోకపోవడం, మొదలగునవి. చికిత్స ఏమనగా- సైకలాజి కల్ ఎడ్యుకేషన్ ఇవ్వడం, కాగ్నిటెడ్ బిహేవియర్ థెరపీ, మీ జీవితంలో ఉద్యోగం, విశ్రాంతి, కుటుంబ సంబంధ బాంధవ్యాలు సమతులనుగా వ్యవహరించాలి, మానసిక వ్యాధులకు వచ్చే మందులను సడన్‌గా మానేయకూడదు, దీనివలన వీళ్ళు మానసిక వ్యాధులు మరల మరల వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ఏదైనా అన్నిటికంటే ముఖ్యమైనది ప్రారంభంలోనే చికిత్స తీసుకోవడం, మందులు సకాలంలో సరైన కాలం వాడాలి, మద్యపానం, ధూమపానం మానేయాలి. పై విధంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు బైపోలారు డిజార్డర్‌పై అవ గాహనలో భాగంగా లక్షణాలు, చికిత్స, కారణాలు విపులంగా వివరించారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

మాడుగుల జనవరి 25 ప్రభాతవార్త



అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇందుకు యువత గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచాలని డిప్యూటీ తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఓటు హక్కు కోసం ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని ప్రతి యువత 18 ఏళ్లు నిండగానే ఓటు హక్కుకు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ను సన్మానించారు. అంత కుముందు తహసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల జంక్షన్ వరకు విద్యార్థులచే అవగా హన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ సూరి , ఎన్నికల అధికారి త్రిమూర్తులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యువగళానికి పైలా బృందం



మాడుగుల జనవరి25 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి, యవనేత నారా లోకేష్ చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభించనున్న యువగళం పాదయాత్రకు మద్దతు పలకడానికి తెలుగుదేశంపార్టీ మాడుగుల నియోజకవర్గం సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు సారథ్యంలో వందమంది శ్రేణులు కుప్పం తరలి వెళ్లారు. బయలుదేరి వెళ్లిన వారిలో నియోజకవర్గంలోని మాడుగుల, దేవరాపల్లి, చీడికాడ కె.కోటపాడు మండలాలకు చెందిన తెలుగు యువత,టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పైలా యువసేన అభిమానులు తదితరులు ఉన్నారు

### గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సు

## రాష్ట్ర భవిష్యత్తుని మారుస్తుంది

7వపేజీ తరువాయి

జరగబోతుందని కొన్ని పరిశ్రమలకు సంబంధించిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, జరగుతాయని చెప్పారు. అలాగే కచ్చితంగా రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి యాజమాన్యాలతో అగ్రిమెంట్ కుదుర్చుకుంటామనికూడా తెలిపారు. ఇప్పటికే జాతీయ అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానాలను పంపించామని సుమారు 2000 నుంచి 2500మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకాబోతున్నారని తెలిపారు. ఇది ఇలావుండగా ఈసదస్సులో 13 రంగాలకు సంబంధించిన అంశాలపై చర్చ జరుగుతుందని ఇందులో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్ ఎగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఆటోమొబైల్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రానిక్స్ అండ ఐటీ రెన్యువబుల్ ఎనర్జి, పెట్రోలియం మరియు పెట్రో కెమికల్స్ హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఎక్విప్మెంట్స్, ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ ఇంఫ్రాస్ట్రక్చర్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్ ఎమ్మెస్ ఎం ఇ స్టార్టప్స్, అండ్ ఇన్నోవేషన్ టెక్సై ్టల్స్ అండ్ ఆపరల్స్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ ఫార్మాస్యూటికల్ అండ్ లైఫ్ సైన్సెస్ రంగాలపై చర్యలు జరుగుతాయని అని పేర్కొన్నారు. ఈ సదస్సులో రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన చెప్పారు. కాగా ఈసదస్సుకు రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలే బ్రాండ్ అంబాసిడర్ వ్యవహరిస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి మౌలిక సదుసాయలు, వనరులు తదితర అంశాలపై వీరే ప్రమోట్ చేస్తారని చెప్పారు.

### రూ.1,87,000కోట్ల నుంచి...పెట్టుబడులు ప్రారంభమవుతాయి

ఇలా ఉండగా గత ప్రభుత్వ హయాంలో నాలుగు పార్టనర్షిప్ సమ్మిట్లు జరిగాయిని తద్వారా 18లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయని 30లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని ప్రతిపక్ష నాయకులు డబ్బాలు కొట్టుకుంటున్నారని అందులో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి చెప్పారు. వాస్తవానికి ఆ నాలుగుసమ్మిట్ల ద్వారా 1,87,000కోట్ల రూపాయల పెట్టుబడులు మాత్రమే వచ్చాయని ఈగ్లోబల్ సమె ్మట్లో ఇక్కడ నుంచే పెట్టుబడుల తొలిమెట్టు ప్రారంభమవుతుందని దీనిని మించి పెట్టుబడులు ఏ మేరకు వస్తామన్నది త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. కాగా ఈసదస్సు ను తాము రాజకీయంగా వాడుకోవాలనను కోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్ మాట్లాడుతూ నిబద్ధత నమ్మకం కలిగిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా ఉన్న విధానం అందుబాటులో ఉందని చెప్పారు. మేజర్ ఇండస్ట్రీయల్ కారిడార్ లు రాష్ట్రంలోనే ఉన్నాయని తెలిపారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు కలిగిన రాష్ట్రం కూడా ఇదేనని, ఆరు మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు ఆంధ్రప్రదేశ్లో ఉన్నాయని అని చెప్పారు. ఈకార్యక్రమంలో పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన, రాష్ట్ర ఎంఎస్ఎంఈ బోర్డు చైర్మన్ రవీంద్రనాథ్ సిఐఐ చైర్మన్ రవీంద్రానాథ్, సిఐఐ చైర్మన్ ధీరజ్ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు ప్రజాగర్జనను విజయవంతం చేయండి : అఖిలపక్ష నాయకులు

గాజువాక, జనవరి25, ప్రభాతవార్త.



విశాఖ స్టీల్‌ప్లాంట్ కాపాడుకునేందుకు ఉద్యమాలని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వంకు తాకే విధంగా ఉద్యమాలను నిర్మిస్తామని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. గాజువాకలో అఖిలపక్ష రాజకీయ, వ్యాపార, కార్మిక సంఘాల నాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాగర్జన అందరూ మద్దతు తెలపారన్నారు. సీ ్టల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అయితే ఈ ప్రాంతమంతా ఏడారిగా మారుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించి ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ నిర్విర్యం చేస్తుందని ఆరోపించారు. మరో చైర్మన్ మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజాగర్జన మద్దతుగా ఈనెల 27న గాజువాక భారీ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. గర్జనకు రాష్ట్రంలో అన్ని రాజకీయ, ప్రజా గర్జన మద్దతుగా ఈనెల 27న గాజువాక భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. వైసీపీ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉక్కు ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలిపామని ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, తిప్పల రమణారెడ్డి, కెఎస్ఎన్‌రావు, పులి రమణారెడ్డి, నీరుకొండ రామచంద్రరావు, రాంబాబు, ఉరుకూటి అచ్చిబాబు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వెంకటఅప్పారావు, వై.మస్తానప్ప, జి.గణపతిరెడ్డి, బొడ్డు పైడిరాజు, వరసాల శ్రీనివాసరావు, నమ్మి సింహాద్రి, జీఆర్‌కె నాయుడు, చిత్రాడ సన్యాసిరావు, రెడ్డి, కారు రమణ, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, తాటికొండ జగదీష్, రాసరి సురేష్‌బాబు, కొమ్మినేని శ్రీనివాసరావు, మహాలక్ష్మీనాయుడు, మద్ది అప్పలరాజు, డేవిడ్, మంగా వెంకటరావు, విళ్లా రామ్మోహన్‌రావు, పంచదార్ల ఉగ్రం, జె.రామకృష్ణ, వి.ప్రసాద్, గంగవరం గోపి, బొడ్డు నరసింహపాత్రుడు పాల్గొన్నారు.

## 24గంటల్లో బాధితులకు న్యాయం



గాజువాక, జనవరి25, ప్రభాతవార్త.

పశ్చిమగోదావరికి చెందిన కంబాల శ్రావణి తన బంధువుల ఇంటికి షీలానగర్ ఇటీవల వచ్చింది. నాత్యపాలెంలోని ఆలయానికి వెళ్లే క్రమంలో ఆటో ఎక్కి తన బ్యాగును ఆటోలో మర్చిపోయి దిగేసింది. దీంతో బాధితులు గాజువాక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు ఇచ్చారు. అయితే గాజువాక క్రైం సీఐ పి.సూర్యనారాయణ ఎంతో ఛాకచాక్యంగా 24గంటల్లోనే ట్రేస్‌ఔట్ చేసి ఆటోను ఛేదించి తన బ్యాగును బుధవారం అందజేశారు. ఆ బ్యాగులో మూడు తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసుల తీరుకు హర ర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సై మహేశ్వరరావు, పీసీఎస్ జయంద్ర తదితరులు పాల్గొన్నారు

### రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం



గాజువాక, జనవరి25, ప్రభాతవార్త.

నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు విశాఖ సిటీ పోలీసు వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించుటకు దృశ్య శ్రావణ సాధనాలను ఉపయోగిస్తున్నారు. బుధవారం గాజువాక పోలీస్ స్టేషన్ పరిధి పాత గాజువాక జంక్షన్ పరిసర ప్రాంతంలో గాజువాక ట్రాఫిక్ సీఐ ఆర్ సత్యనారాయణరెడ్డి, ఎస్సై పి.అప్పలనాయుడు ఆధ్వర్యంలో దృశ్య శ్రవణ పరికర అమర్చబడిన సుప్ర వాహనం సహాయంతో ఇది వరకు మన నగరంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలకు సంబంధిన సీసీ కెమెరాలలో రికార్డు కాబడిన వీడియో క్లిప్స్‌ను ప్రదర్శించి, రోడ్డు ప్రమాదాలలో వాహనదారు చేసే తప్పిదాలు, వాటిన మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడం వలన అరికట్టగటయో తెలియపరచారు.

### విశాఖ ఉక్కు గర్జనకు

## మద్దతు తెలిపిన వైసీపీ మహిళలు



గాజువాక, జనవరి25, ప్రభాతవార్త

ఈనెల 30వ తేదీన జరిగే విశాఖ గర్జన మద్దతుగా డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో బుధవారం సాయింత్రం పాత గాజువాక కూడలిలో సంఘీభావం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ తరుపున పూర్తి మద్దతును ప్రకటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మంత్రి రాజశేఖర్, పరదేశి, మస్తానప్ప, మహేష్‌రెడ్డి, ధర్మాలశ్రీను, వెంకటేష్, ప్రమీల, రామలక్ష్మీ, మంజుల, కరణం లక్ష్మీ, జుత్తుల లక్ష్మీ, ఈశ్వరి, కెపద్మ, కనకలక్ష్మీ, ఉమ, లక్ష్మీ, అన్నపూర్ణ, శాంతి కుమారి, ముంతాజ్, నిర్మల, పుష్ప, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

### ఉక్కు కాంట్రాక్టు కార్మికులు, కార్మిక కుటుంబాలు పాల్గొని

## విజయవంతం చేయాలి




గాజువాక, జనవరి25, ప్రభాతవార్త

ఈనెల 30వ తేదీన ఉక్కు త్రిష్నా గ్రౌండ్‌లో జరిగే భారీ బహిరంగ సభలో ఉక్కు కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంభ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బీసీ గేట్ వద్ద జనరల్ షిఫ్ట్ వెళ్తున ్న కార్మికులకు నినాదాలతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ అమ్మడాన్ని వెనక్కి తీసుకోవాలని 32మంది బలిదానంతో విశాఖ ఉక్కు ఆంధ్రుఎల హక్కు అనే నినాదంతో పోరాడి సాధించుకున్న ఉక్కు పరిశ్రమను ఎట్టిపరిస్థితుల్లోను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడాన్ని సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ఈనెల 30న జరిగే బహిరంగ సభలో ప్రసంగిచనున్నారని అన్నారు. అందరూ కలిసి కట్టుగా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పిట్టారెడ్డి, జి.శ్రీనివాసరావు, నమ్మి రమణ, మార్టుపూడి పరదేశి, నందికి తాతారావు, బొడ్డు పైడిరాజు, గొందేశి సత్యారావు, తిప్పల గురునాథ్‌రెడ్డి, పితాని భాస్కర్‌రావు, వంశీ, బోర శశిభూషన్‌రావు, ఉరుకూటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు, ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బంది అందరూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం (పీఎం పాలెం, ప్రభాతవార్త)**



## లోకేష్ పాదయాత్రకు బయపడేదిలేదు

7వపేజీ తరువాయి

మరొక మాయాలమరాఠి అయ్యన్నపాత్రడు ఈయన వీర తాగుబోతు, గంజాయివ్యాపారి, తాగిన మయకంలో పగలు ఒకమాట రాత్రి ఒకమాట మాట్లాడుతాడు టీడీపీ అధికారంలోకి వస్తే హోంమంత్రి అయిపోయి వైసీపీ అంతు తేలుస్తానని కలలు కంటున్నాడని ఇలాంటి పిచ్చి పేలాపనలకు ఎవరు భయపడేది లేదని అన్నారు. అయ్యన్నపాత్రడు కు ఆయన కొడుకుకు సమయం దగ్గిరపడిందని ప్రజలే వారిపై తిరగబడతారని ఆయన తెలిపారు. టీడీపీలో మరోక పిచ్చినేత ఆ పార్టీ అధ్యక్షుడు అచ ్చంనాయుడు టీడీపీ అధికారంలోకి వస్తే ఈయనకూడా హోంమంత్రి అయిపోయి వైసీపీ అంతుతేలుస్తానని ప్రగడ్బాలు పలుకు తున్నాడని వచ్చేఎన్నికల్లో టీడీపీ ఎంతమందితో కలిసి వచ్చినా సింహం సింగిల్ గా వచ్చినట్లు వైసీపీ పార్టీ సింగల్‌గా పోటీ చేస్తుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమం ఈరెండే జగనన్నకు రెండుకళ్ళు లాంటివని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లి వైసీపీ ప్రభుత్వం ఏర్పాడుతుందని రాష్ట్ర ప్రజలు జగనన్నే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. టీడీపీ పార్టీ ఎన్ని దొంగ యాత్రలు చేసినా ప్రజలు వైసీపీ వెంటే వున్నారని తెలిపారు. అదేవిధంగా ఇటీవలే టిడిపి పార్టీ చేపట్టిన బాదుడే బాదుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానిక కార్యక్రమాలను ప్రజలు పట్టించుకోలేదని అందువలన పాదయాత్ర పేరుతో ప్రజలను మాయమాటలు వెలుబుచ్చేందుకు మరోక పేరుతో దొంగ యాత్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంఓ కొసమెరుపు ఎంటంటే ఈసారి ఎస్ కోట నియోజకవర్గంలో వైసీపీ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ స్థానికులుకే కేటాయిస్తారన్న వార్తలు గట్టిగానే వినపిస్తున్నట్లు తెలుస్తోంది.స్థానిక ఎమ్మెల్యే అయితే ప్రజలకు అందుబాటులో ఉంటారనేది అదిష్టానం బావిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు.

## ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ జి 20సదస్సులు

7వపేజీ తరువాయి

సదస్సు విశాఖలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నామని చెప్పారు. ఈ సమావేశానికి 45దేశాలకు చెందిన సుమారు 250మంది ప్రతినిధులు పాల్గొననున్నారని అని చెప్పారు. ఇటువంటి జి 20 సదస్సులు దేశంలోని 50ప్రాంతాలలో నిర్వహించనున్నారని మౌలిక సదుపాయాల అంశంపై విశాఖ నగరంలో జీ 20 సదస్సు జరగబోతుందని మంత్రి అమర్నాథ్ తెలిపారు. ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన ఈ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం ఆతిధ్యమివ్వటం మనమంతా గర్వంగా భావించాలని ఈ సదస్సును విజయవంతం చేయడం ద్వారా రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరనున్నాయని ఆయనచెప్పారు. ప్రపంచ ఆర్థిక రంగంలో 75శాతం ఆదాయాన్ని సమకూర్చుతున్న దేశాలు ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరు కావడం గమనార్హమని మంత్రి అమర్నాథ్ తెలిపారు. గతంలో విశాఖనగరంలో అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులు దృష్టిలో పెట్టుకుని నగరంలో తత్కాలిక సుందరీకారణ పనులు చేపట్టారని ఈసారి ఆ విధంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞాప్తి చేశారు. పనుల నాణ్యత కూడా అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని ఆయన సూచించారు. నగర సుందరీకరణకు సంబంధించి ఏ పనులు చేయాలో ఇప్పటికే ఒక జాబితా సిద్ధాం చేశామని వీటిలో ఏ పనులు చేయాలో ఇప్పటికే ఒక జాబితా సిద్ధం చేశ్యామని వీటిలో ఏ పనులనైన పరిశ్రమల యాజమాన్యాలు తీసుకుని పూర్తి చేయవచ్చని ఆయన సూచించారు. ఆర్కేబీచ్ నుంచి భీమిలి వరకు ఉన్న బీచ్‌రోడ్డు నుంచి భీమిలి వరకు ఉన్న బీచ్ రోడ్డు ను అభివృద్ధి చేయడం నగరంలో ఉన్న పర్యాటక కేంద్రాలను విదేశీయులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దడం వంటి పనుల శరవేగంగా చేపట్టాలని ఆయన సూచంచారు. అలాగే అరకు కాఫీ మ్యూజియం వంటి అనేక పర్యాటక ప్రదేశాలను సుందరీకరించాలని అమర్నాథ్ కోరారు.

# కార్మికుల సమస్యలపై కమీషనర్‌కు వినతి



**సాలూరు, జనవరి 25 ప్రభాతవార్త :**
కార్మికులకు ముఖ హాజరు మినహాయించాలని ఇతర సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పట్టణ ము న్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం కమీషనర్ హెచ్. శంకర్రావుకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారి సమస్యలపై మాట్లాడుతు మున్సిపల్ రంగంలో ఉన్న అన్ని విభాగాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఒక హాజరు మినహాయించాలని కోరారు. అం తేకాకుండా చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చేలా ఆప్కాస్ నుండి అనుమతులు ఇ ప్పించాలని, పిల్లలకు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీ సుకోవాలన్నారు. అలాగే పెరిగిన జనాభాకు తగినంత మంది కార్మికులను పెంచి పని భారం తగ్గించాలని, గత ఏడాది అక్టోబర్, సెప్టెంబర్ బకాయి ఉన్న హెల్త్ అలవెన్స్‌లు ఇవ్వాలని వారి సమస్యలను వివరించారు. కార్మిక సంఘం అధ్యక్షుడు టి.రాముడు, శంకర్, రవి, ఇందూ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**చీపురుపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**
స్థానిక శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపంలో నిర్మాణం జరుపుకుంటున్న అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం కోసం స్థానిక భక్తుడు రూ.ఒక లక్ష విరాళంగా అందజేశారు. అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణం నిమిత్తం గరివిడి మండలం విపి రేగ గ్రామ సర్పంచ్ శ్యాంశెట్టి ఈశ్వరరావు కుటుంబ సభ్యులు రూ. 1,00,116 విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తాన్ని ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్యాడ విష్ణు, దాసరి రవిశంకర్, అప్పికొండ ఆదిబాబూ, ఎస్‌విజి శ్రీనివాసరావు, కడగల రామరావులకు బుధవారం చీపురుపల్లి లోని తన స్వగృహంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు.

# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం



**పాచిపెంట, జనవరి 25 ప్రభాతవార్త :**
జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఓటరు ప్రాధాన్యతను వివరించారు. ముందుగా ప్రతిజ్ఞ చేస్తూ భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై, విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య, సాంప్రదాయాలను, స్వేచ్ఛను నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబడతామని ,మతము కులము జాతి వర్గ భాష, తేడా లేకుండా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని తెలియజేస్తున్నామన్నారు. వయోవృద్ధులకు, ఘన సన్మానం చేసి దుశ్శాలవతో సత్కరించారు. అదేవిధంగా కార్యాలయం ఆవరణలో ముగ్గులు పోటీని నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానమంత్రి చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది వీఆర్వోలు శ్రావణిపలువురు ఓటర్లు పాల్గొన్నారు.

# వైసీపీ సచివాలయాల కోఆర్డినేటర్‌గా మజ్జి గణేష్



**నెల్లిమర్ల, జనవరి 25 ప్రభాతవార్త :**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లిమర్ల నగర పంచాయితీ సచివాలయాల కోఆర్డినేటర్‌గా నగర పంచాయితీ పరిధిలోని తూర్పుమహారాజుపేట (కొండపేట)కు చెందిన వైసిపి నాయకుడు మజ్జి గణేష్ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ జిల్లా అద్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) నియామక ఉత్తర్వులను జారీ చేశారు. గణేష్ రాజకీయ గురువు, వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ, నగర పంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు సిఫార్సుల మేరకు గణేష్ నియామకాన్ని ధృవీకరిస్తు అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. చిక్కాల సాంబశివరావు కు ప్రధాన అనుచరుడుగా వ్యవహరిస్తూ గత 10 సంవత్సరాలు కాలంగా కొండపేటలో పార్టీ అభివృద్ధికి, పటిష్టతకు గణేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. పలు సార్లు అధినాయకులనుంచి ప్రశంసలు అందుకున్నారు. తాజాగా నగర పంచాయితీ సచివాలయాల కోఆర్డినేటర్‌గా నియమిం చడం గణేష్ సేవలకు గుర్తింపు నిచ్చినట్లయిందని సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు అమలు, పాలనా వ్యవహారాలకు కోఆర్డినేటర్ గణేష్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించనున్నారు. తూర్పుకాపు సామాజిక వర్గానికి చెందిన మజ్జి గణేష్‌కు వైసిపి మంచి పదవి లభించడం పట్ల తూర్పుకాపు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్‌ను చిక్కాల సాంబశివరావుతో పాటు నగర పంచాయితీ ఛైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు వైస్ ఛైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, నాయకులు చిక్కాల సంతోష్ కుమార్, రవ్వా నాని, బూర సత్తిబాబు,మైపాడ ప్రసాద్, కొండపేట నాయకులు పైల భారతి, మురళి, మొయిద శ్రీనివాసరావు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.తనకు పదవీ అవకాశం కల్పించిన జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనువాసరావుకు, ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, చిక్కాల సాంబశివరావు, చిక్కాల అరుణకుమారిలకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే



**బొబ్బిలి, జనవరి 25 ప్రభాతవార్త :**
అర్హులందరకు సంక్షేమ పథకాలు అని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పల నాయుడు అన్నారు. బుధవారం 8వ సచివాయలం 18వ వార్డులో గడపగడకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రజలతో మమేకపై ఇంటింటి వెళ్లి ప్రభుత్వ పథకాలు ఎన్నివచ్చాయని, ప్రభుత్వం నుంచి ఇంకెన్ని రావలసి ఉందని అడిగి తెలుసుకున్నారు. పథకాలు అమలుతో ప్రజలు సంతృప్తి చెందుతున్నారన్నారు. పథకాలు వాలంటీర్ల ద్వారా సక్రమంగా అందుతున్నాయని తెలపడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, ఇంటిగోపాలరావు, చెలికాని మురళీ కృష్ణారావు, శంబంగి వేణుగోపాలనాయుడు, తెంటు పార్వతీ, మున్సిపల్ కమీషనర్ పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు లేనిపోని రూల్స్ పెట్టడం తగదు!

## టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 25 ప్రభాతవార్త :**
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు ప్రపంచంలో ఎక్కడా లేని రూల్స్ పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు అన్నారు. అశోక్ బంగ్లాలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ డీజీపీ వ్యవహరించని రీతిలో ఏపి డీజీపీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాత్రి ఆరు దాటకూడదు.. మైకు వాడకూడదంటూ రూల్స్ పెట్టడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. టీడీపీ నగర అధ్యక్షుడు ప్రసాదుల ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ వారం స్పందనలో ఇచ్చిన సమస్యలపై అధికారయంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గ్రీవెన్స్‌లో సమస్యలు ఒక గంటలో పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం సిగ్గు చేటన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బొద్దుల నర్సింగరావు, గంటా పోలినాయుడు, కంది మురళీనాయుడు, ఆల్తి బంగారుబాబు, విజ్జపు ప్రసాద్, మైలపల్లి పైడిరాజు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

## సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్




**కురుపాం, జనవరి 25 ప్రభాతవార్త :**
ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటు ఒక ఆయుధం వంటిది అని దానిని వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీనియర్ ఓటర్లు అయిన ఆవు అచ్చుయ్య, లక్ష్మణ్ లను శాలువా కప్పి సన్మానించారు. అనంతరం తహశీల్దార్లు కార్యాలయం నుండి బస్ స్టాండు వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటు యొక్క విలువను తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్. రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించడంలో కీలకపాత్ర పోషించాలి

## - ఎంపిపి చల్ల చలంనాయుడు



**బొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**
అర్హులైన ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని చల్ల చలంనాయుడు కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో బుధవారం ఎంపిడిఒ ఎ.వేదవతి అధ్యక్షతన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రగామ కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి చల్ల చలంనాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఈఓపిఆర్డీ సుగుణకరావు, వైఎస్ ఎంపిపి గొండేల ఈశ్వరరావు, సర్పంచ్‌లు కర్రోతు శ్రీనివాసరావు, ఈదుబిల్లి కృష్ణ ఎండ నారాయణమ్మ, ఎంపిటిసిలు తాళ్ళపూడి ఆదినారాయణ, బంఆరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌జెడి అధికారులు ఆకస్మిక తనిఖీ



**రామభద్రపురం, జనవరి 25 ప్రభాతవార్త :**
మండల పరిధిలోగల భూశాయివలస గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆర్‌జెడి విద్యాశాఖాధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. లోపాలను పాఠశాలలో గుర్తించారు. విద్యార్థుల సామర్థ్యం తగ్గింద అన్న అంశాలను పరిశీలించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యాపరమైన అంశాలను విశేషంగా మెరుగుపరచాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ, ఎ.తిరుమల ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# తాటిగూడ ఉన్నత పాఠశాలలో ఓటర్ల ప్రతిజ్ఞ



**గరివిడి, జనవరి 25 ప్రభాతవార్త :**
జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు తాటిగూడ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్ ఓటు హక్కు ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు పొందాలని, ఓటు వినయోగించాలని ఆయన కోరారు.

# సమస్యలపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ఆరా!



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 25 ప్రభాతవార్త :**
నగరంలోని 6వ డివిజన్ ప్రశాంత నగర్‌లో బుధవారం సాయంత్రం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఆరాతీశారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అమలు తీరుపై అడిగి తెలుసుకున్నారు. నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో అనేక డివిజన్లలో ఇప్పటికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ పి.వి.డి.ప్రసాదరావు, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, వైసిపి నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, రెడ్డి గురుమూర్తి, బొద్దాన అప్పారావు, పొంతపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
గురువారం, 26 జనవరి 2023

# లోకేష్ పాదయాత్రకు భయపడేదిలేదు

## - వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి



**శృంగవరపుకోట, జనవరి 25 ప్రభాతవార్త :**
టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు చేపట్టనున్న పాదయాత్రకు భయపడేది లేదని, ఆయన తండ్రి చంద్రబాబుకు భయపడని జగన్, లోకేష్ పాదయాత్రకు భయపడతారని ఎలా అనుకుంటున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, రొంగలి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రొంగలి జగన్నాథం తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని రొంగలి జగన్నాథం క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రొంగలి జగన్నాథం మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రతో వైసీపీ పతనం ఖాయమంటూ టీడీపీ పార్టీ కలలు కంటుందని, గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవలేని లోకేష్ పాదయాత్ర చేసి ఏమి ఉద్ధరిస్తారని ఆయన ఆరోపించారు. లోకేష్ పాదయాత్రతో ఈసారి టీడీపీ పార్టీ భూస్థాపితం జరగడం ఖాయమని, రాష్ట్రం నుంచి టీడీపీ పార్టీని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత ఎన్నికల్లో తెలంగాణా నుంచి టీడీపీ పార్టీని అక్కడ ప్రజలు వెళ్లగొట్టారని ఈసారి ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీ పార్టీని పూర్తిగా భూస్థాపితం చేస్తారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో లోకేష్ ఐటి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగా ఉన్నప్పుడు యువతకు మూడు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మొసం చేశారని ఆరోపించారు. అలాగే రైతుల రుణమాఫీ, డ్వాక్రా మహిళలు రుణమాఫీ చేస్తామని చెప్పి వారినికూడా మొసం చేశారని ఆయన ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ బృతి అంటూ అబద్ధపు వాగ్దానాలు చేసి యువతను దారుణంగా వంచించిన తండ్రి, కొడుకులను ఎవరు నమ్ముతారన్నారు. లోకేష్ పాదయాత్రలో యువత, మహిళలు, రైతులు చెప్పుతో కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. యువగళం పేరుతో నిర్వహిస్తున్న లోకేష్ పాదయాత్ర యువత చెప్పుతో కొట్టి పాదయాత్రను ముగిస్తారని ఆయన తెలిపారు. టీడీపీలో మరొక మాయలమరాఠి అయ్యన్నపాత్రుడు... ఈయన వీర తాగుబోతు, గంజాయి వ్యాపారి.. తాగిన మయకంలో పగలు ఒకమాట రాత్రి ఒకమాట మాట్లాడుతాడని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వస్తే హోంమంత్రి అయిపోయి వైసీపీ అంతు తేలుస్తానని కలలు కంటున్నాడని, ఇలాంటి పిచ్చి పేలాపనలకు ఎవరు భయపడేది లేదన్నారు. అయ్యన్నపాత్రుడుకు, ఆయన కొడుకుకు సమయం దగ్గిరపడిందని, ప్రజలే వారిపై తిరగబడతారని ఆయన తెలిపారు. టీడీపీలో మరోక పిచ్చి నేత, ఆంబోతు ఆపార్టీ అధ్యక్షుడు అచ్చంనాయుడు... టిడిపి అధికారంలోకి వస్తే ఈయన కూడా హోంమంత్రి అయిపోయి వైసీపీ అంతుతేలుస్తానని ప్రగల్భాలు పలుకు తున్నాడని వచ్చే ఎన్నికల్లో టీడీపీ పార్టీ ఎంతమందితో కలిసి వచ్చినా సింహం సింగిల్‌గా వచ్చినట్టు వైసీపీ పార్టీ సింగిల్‌గా పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం ఈ రెండే జగనన్నకు రెండు కళ్ళు లాంటివని ముఖ్యంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాలలో సీఎం జగన్ పెను మార్పులు తీసుకువచ్చారన్నారు. సీఎం జగన్ మూడు లక్షల మందికి ఉద్యోగవకాశాలు కల్పించారని అలాగే 30 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి వారికి ఇళ్లలు కూడా కట్టిస్తున్నారని తెలిపారు. దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా జగన్ చరిత్ర సృష్టించారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ వైసీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, రాష్ట్ర ప్రజలు జగనన్నే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. టీడీపీ పార్టీ ఎన్ని దొంగ యాత్రలు చేసినా ప్రజలు వైసీపీ వెంటేవున్నారని తెలిపారు. అదేవిధంగా ఇటీవలే టిడిపి పార్టీ చేపట్టిన బాదుడే బాదుడు, ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాలను ప్రజలు పట్టించుకోలేదని, అందువలన పాదయాత్ర పేరుతో ప్రజలకు మాయమాటలు వెలుబుచ్చేందుకు మరొక పేరుతో దొంగ యాత్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కొసమెరుపు ఎమిటంటే ఈసారి ఎస్.కోట నియోజకవర్గంలో వైసీపీ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ స్థానికులకే కేటాయిస్తారన్న వార్తలు గట్టిగానే వినవస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే అయితే ప్రజలకు అందుబాటులో ఉంటారనేది అదిష్టానం బావిస్తున్నట్లు సమాచారం.

# 30, 31 తేదీల్లో బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయంతం చేయండి

## జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సంఘం అధ్యక్షుడు ప్రసాద్




**కార్పొరేషన్, జనవరి 25 ప్రభాతవార్త :**
ఈ నెల 30,31 తేదీల్లో జరిగే బ్యాంకు ఉద్యోగుల సమ్మెను విజయ వంతం చేయాలని జిల్లా బ్యాంకు ఉద్యో గుల సమన్వయ సంఘం అధ్యక్షుడు బి.వి. ప్రసాద్ కోరారు. యు.ఎఫ్.బి.యు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం సాయంత్రం ఎస్.బి.ఐ మెయిన్‌బ్రాంచ్ వద్ద నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేటు పరం చేయడంలో ఉత్సాహం చూపుతున్న కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కారంలో నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో సంవత్సరాల తరబడి కొనసాగుతున్న ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఐదురోజుల వర్కింగ్‌డేస్‌ను అమలు చేయాలని, పెన్షన్ అప్‌డేట్, నేషనల్ పెన్షన్ సిస్టం రద్దు (ఎన్‌పిఎస్) వేతన సవరణ తదితర డిమాండ్లపై ప్రభుత్వం మొండివైఖరిని అవలంభించడం తగదన్నారు. జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయసంఘం అధ్యక్షుడు కె.మురళీ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ బ్యాంకింగ్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లపై కేంద్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా యు.ఎఫ్.బి.యు ఇచ్చిన రెండు రోజుల సమ్మెను జిల్లాలో విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్‌బ్యాంకు యూనియన్ నాయకులు రమేష్, గుప్తా, ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకుడు దొర, కోఆర్డినేషన్ కమిటీ నాయకులు శ్రావణ్, నాయక్, శ్రీనివాసరావు, చిన్నారావు, హరీష్, మనోజ్‌వర్మ, రవికుమార్, భానూజీరావు తదితరులు పాల్గొన్నారు.

# అయినా..మనిషి మారలేదు!

**విజయనగరం (ప్రభాతవార్త)**
అసలు ఏం జరుగుతోంది విజయనగరం తెలుగుదేశంలో..?
ఒక పక్క రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితులు తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మారుతున్నాయనే మాట గట్టిగా వినిపిస్తోంది.. మరోపక్క విజయనగరం నియోజకవర్గంలో అశోక్ గజపతి రాజు అభ్యర్థి అయితే విజయం తథ్యమని ఊరంతా ఒకటే మాట.. ఈ మాట ఆనోట ఈనోట విజయనగరం ప్రస్తుత ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి చెవిన పడి ఆయన అప్రమత్తమై ఓటమి తప్పించుకోడానికి ఆల్రెడీ పెద్ద కసరత్తే ప్రారంభించారు. తనకు తానుగా సర్వేలు చేయించుకుని ఎక్కడ తన పరిస్థితి బలహీనంగా ఉందో.. ఇంకెక్కడ ప్రత్యర్థి బలంగా ఉన్నారో వాకబు చేసుకుని అన్ని చోట్ల పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు సామదానబేధ దండోపాయాలతో చకాచకా అడుగులు వేస్తున్నారు. ఆ ప్రయత్నాల్లో భాగంగా సాక్షాత్తు అశోక్ బంగ్లాలోనే వేగులను ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు ప్రత్యర్థి వ్యూహాలను తెలుసుకుంటూ తదనుగుణంగా ముందుకు వెళ్తున్నారు. ఇది ఆయన ప్రతి ఎన్నికల్లోనూ అనుసరించే వ్యూహమే.. అయితే ఈసారి మరింత పకడ్బందీగా ఇప్పటి నుంచే అమలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యేగా ఉంటూ.. మొన్ననే శాసనసభ ఉపసభాపతిగా పదోన్నతి పొంది.. విజయనగరం నియోజకవర్గానికి గుండెకాయ వంటి కార్పొరేషన్ తన చేతుల్లో.. చెప్పుచేతల్లో ఉంచుకుని చక్రం తిప్పుతూ.. అనునిత్యం ప్రజల మధ్య ఉండే అధికార పార్టీ నాయకుడు వీరభద్రస్వామే ఇంత ముందుగా బరిలోకి దిగిపోతే.. గత ఎన్నికల్లో విజయనగరం నియోజకవర్గంలో కుమార్తె ఓడిపోయి.. తాను ఎంపిగా పరాజయం పాలై.. ప్రజల మధ్య ఉండరనే అపప్రదను నాలుగున్నర దశాబ్దాలుగా మూటకట్టుకుని.. అసలు మనిషి మరేదీ లేదని.. అనిపించుకునే అశోక్ గజపతిరాజు ఇంకెంత అప్రమత్తంగా..సన్నద్ధంగా ఉండాలి..!
ఊహు..అదే రాజు..అదే తీరు.. నిమ్మకు నీరెత్తిన వైనం.. అదే బంగళా.. అదే నాలుగు గోడల నడుమ పంచాయతీలు.. అవే కర్ర మెట్లు.. ఎప్పుడు దిగివస్తారో తెలియని ప్రభువు.. చుట్టూ అదే కోటరీ.. వారి మాట మీదే లాటరీ.. అవే ప్రెస్‌మీట్లు..



అలాగే అర్థం కాని స్టేట్మెంట్లు.. అనవసర జడ్జిమెంట్లు.. ఎప్పుడో ఒకసారి ఆవేశం వచ్చి జనంలోకి వెళ్ళినా మర్నాడో.. ఆ మరునాడో షరామామూలే..! ఇదీ తెలుగుదేశం పరిస్థితి..

## జాతీయ స్థాయి టెక్వాండో పోటీలకు

# జి.అమృత వర్షిణి ఎంపిక



**విజయనగరం (ప్రభాత వార్త) :**
ఈ నెల 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలి నందు జరుగుచున్న 39వ జాతీయస్థాయి జూనియర్స్ టెక్వాండో చాంపియన్‌షిప్ పోటీలకు విజయనగరానికి చెందిన క్రీడాకారిణి జి.అమృత వర్షిణి ఎంపికయ్యారు. ఆమెకి జిల్లా టెక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యులు, కార్యదర్శి సి.హెచ్. వేణుగోపాల్ రావు అభినందనలు తెలియజేశారు.

జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు,
అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
26 REPUBLIC DAY India
మండల మహిళా సమాఖ్య
గరుగుబిల్లి మండలం

పెదిరెడ్ల అప్పలనాయుడు
ఎపిఎం
సిసిలు :- సి.హెచ్. తిరుపతి బి. రామినాయుడు
సి.హెచ్.ప్రసాద్ కె.కృష్ణ వి.లక్ష్మణరావు
కంప్యూటర్ ఆపరేటర్ & సిబ్బంది
గరుగుబిల్లి మండలం - పార్వతీపురం మన్యం జిల్లా

# పుకార్లు నమ్మకండి కష్టపడి పనిచేయండి

## లలిత కుమారికి చంద్రబాబు అభయం



**విజయనగరం (ప్రభాత వార్త) :**

తెలుగుదేశానికి సంబంధించి ఏదైనా నియామకం జరిగినా... మార్పులు చేర్పులు జరిగినా అధికారికంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆమోదంతో ఓ నియామక పత్రం విడుదల అవుతుంది. అప్పుడే అది అధికారికం అవుతుంది. అంతే తప్ప నేనే నియోజకవర్గ ఇన్‌ఛార్జిని, నేనే ఎమ్మెల్యే అభ్యర్థిని ఎవరికివారు చెప్పుకుంటే ఎలా? కానీ ఎస్.కోటలో మాత్రం అచ్చం ఇదే జరుగుతోంది. 40 ఏళ్లుగా ఉంటున్న కోళ్ల కుటుంబాన్ని కాదని, నిన్నగాక మొన్నొచ్చిన ఓ ఎన్నారై ఆ్రలేడీ తనకు తాను నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ప్రచారం చేయించుకుంటూ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి సవాల్ విసిరారు. దీంతో లలితకుమారికి చిర్రెత్తుకొచ్చింది. వెనువెంటనే టీడీపీ అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లి గత 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేసిన మా కుటుంబాన్ని కాదని, బతుకుదెరువు కోసం ఏనాడో ఊరొదిలి వెళ్లిపోయి ఇప్పుడు కాసిన్ని డబ్బులు సంపాదించుకుని వచ్చి అక్కడా ఇక్కడా కొన్ని కార్యక్రమాలు చేపట్టి, ఆ మాటున కొన్ని వస్తువులు పంపిణీ చేసి తాను సమాజ సేవకుడిని అని చెప్పుకునే వ్యక్తికి ఎలా టిక్కెట్ ఇస్తారు? మరి నా సంగతి ఏమిటని అడిగేశారు.

ఎవరెవరో ఎక్కడెక్కడో మీటింగులు పెట్టుకుని తమకు తామే ఇన్‌ఛార్జులుగా ప్రకటించుకుంటున్నారని, ఇలా అయితే నా గతేం కావాలని ప్రశ్నించగా ఆమెకు అక్కడ భరోసా దక్కినట్లు తెలిసింది. దీనికి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆమెను అనునయించినట్లు తెలిసింది. ఎన్నికలకు చాలా దూరం ఉందని, ఇప్పుడిప్పుడే ఏదీ తేల్చలేదని, అలా తేల్చలేమని, పుకార్లు, ఇతర అధికారికం కాని సమాచారం విశ్వశించవద్దని, ఇప్పటికైతే మీరే ఇన్‌ఛార్జి అని, పార్టీ కార్యక్రమాలు, ఇతర పనులు కూడా మీరే చూడాలని ఆయన లలిత కుమారికి చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆమె రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ పార్టీ పనుల్లో పాల్గొంటున్నట్లు తెలిసింది.

వాస్తవానికి ఇటీవలనే రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఎన్నారై ఎస్.కోట నియోజకవర్గంలో కలియదిరుగుతూ ఎల్.కోట, ఎస్,కోట, కొత్తవలస, వేపాడ, జామి మండలాల్లోని తన కొప్పల వెలమ కులానికి చెందిన కొందరిని తన వైపు లాక్కుని సొంత ఎజెండాతో సేవా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. ఎన్నారై కావడం, కొత్త ముఖం కావడం, డబ్బుకు కొరత లేకపోవడంతో సహజంగానే యూత్, కొందరు కార్యకర్తలు ఆయన వైపు మొగ్గుచూపుతూ వస్తున్నారు. ఎన్నారైకి ఇన్‌ఛార్జి ఇప్పించేలా పావులు కదుపుతున్నట్లు తెలుసుకున్న లలిత కుమారి ఆయనను అడ్డుకుని తన పెద్దరికాన్ని కొనసాగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమెకు చంద్రబాబు నుంచి హామీ దక్కినట్లు తెలుస్తోంది. దీంతో ఆమె, ఆమె అనుచకులు ఇది లలితమ్మ అడ్డా... పూనకాలు లోడింగ్ అంటూ జనంలోకి వెళుతున్నారు.

## గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం



**విజయనగరం, జనవరి 25 (ప్రభాత వార్త) :**

జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో గురువారం ఉదయం గణతంత్ర వేడుకల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారు. పలు ప్రభుత్వ శాఖలు ప్రగతిని ప్రతిబింబించే విధంగా శకటాలను ప్రదర్శించనున్నాయి. ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కూడా బహూకరించనున్నారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. గణతంత్ర వేడుకల ఏర్పాట్లను రెవెన్యూ డివిజన్ అధికారి ఎం.వి.సూర్యకళ, తహశీల్దార్ బంగార్రాజు తదితరులు పర్యవేక్షించారు.

## తలవరం పాఠశాల విద్యార్థులకు గోల్డ్‌మెడల్



**వీరఘట్టం, జనవరి 25 ప్రభాతవార్త :**

మండలంలోని తలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న రౌతు హారిక, అత్తిలి కృష్ణ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్‌లు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పాడ అప్పారావు బుధవారం విలేకర్లకు తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో బాల్ బ్యాడ్మింటన్ అండర్ 17 విభాగంలో రౌతు హారిక రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం నిలిచిందన్నారు. వాలీబాల్‌లో అండర్ 17 విభాగంలో అత్తిలి కృష్ణ రాష్ట్రస్థాయిలో ప్రధాన స్థానం లభించినట్లు తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం లభించడంతో పిఎం చైర్మన్ అల్లు శ్రీనివాసరావు, సర్పంచ్ ఎస్.మధుసూధనరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పీడీ రామకృష్ణకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## జిల్లా స్థాయి ముగ్గులు పోటీల్లో వెలుగుకు ద్వితీయ బహుమతి



**గరుగుబిల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా ఓటు హక్కుపై చైతన్యం కలిగిస్తూ బుధవారం జిల్లా స్థాయిలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గరుగుబిల్లి వైయస్సార్ క్రాంతి పథంకు చెందిన గ్రామైక్య సంఘాల అధ్యక్షులు ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ మేరకు ఉల్లి భద్ర, కొంకడివరం, కోటవానివలస, గ్రామాలకు చెందిన వివోఏలు చింతల ఉష, శ్రీదేవి ఓలేటి పావనిలు, ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తో పాటు మెమొంటోను అందుకున్నారు. మండల వెలుగు తరఫున ముగ్గుల పోటీల్లో ద్వితీయ బహుమతి చేసుకోవడం పట్ల మండల వెలుగు వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం పెదిరెడ్ల. అప్పలనాయుడు,సీసీలు చందాన.తిరుపతిరావు బొంగు రామినాయుడు,వి.లక్ష్మణరావు, కింజంగి.కృష్ణ, చింతాడ. ప్రసాద్ లుహర్షంవ్యక్తం చేశారు.

## రైతు వ్యతిరేక విధానాలపై రైతు సంఘం నిరసన



**పాచిపెంట, జనవరి 25 ప్రభాతవార్త :**

పాచిపెంట మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని బుధవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. రైతు సంఘం మండల కార్యదర్శి బోను గౌరి నాయుడు సిఐటియు నాయకులు చింత పోలిరాజు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు బోను గౌరీ నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీ రైతు ఉద్యమ స్ఫూర్తితో కేంద్రం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. పార్టీలు కతీతంగా రైతులందరూ కూడా ఒకే తాటిపై కదిలి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలకు భిన్నంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా అన్ని జిల్లాల్లో ట్రాక్టర్ ర్యాలీలు జరపాలని కోరారు. సోమనాదం కమిటీ సిఫార్సులు అమలు చేయాలని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే చట్టం పార్లమెంట్లో అమలుచేయాలని రైతు సంఘం ఇచ్చిన పిలుపుల్లో భాగస్వాములు కావాలని డిమాండ్ చేశారు. నరేంద్రమోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగం నాశనం చేసే విధానాల్ని వేగవంతం చేయడానికి ముందుకు వెళుతుందని ఇటువంటి పరిస్థితుల్లో జాతీయ ఉద్యమ స్ఫూర్తితో అలాగే ఢిల్లీలో వీరోచిత పోరాటం చేసిన రైతాంగ స్ఫూర్తితో ప్రజలందరూ కదిలి వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందని లేదంటే వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థల చేతులకి పెట్టి దేశానికి అన్నం పెట్టే రైతుకు తిండి లేకుండా చేసే విధానాల్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమని అన్నారు. దీనికి వ్యతిరేకంగా 26వ తేదీ జరిగినటువంటి కార్యక్రమంలో రైతాంగమంతా కదిలి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. 26వ తేదీన పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జరిగినటువంటి కార్యక్రమానికి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### జాతీయ ఓటర్ల దినోత్సవంలో సెంచూరియన్ యూనివర్శిటీ వీసీ పిలుపు



**విజయనగరం (ప్రభాత వార్త) :**

యువత భాగస్వామ్యంతోనే భాతర దేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో విలువలను కాపాడగలమని సెంచూరియన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా.జి.ఎస్.ఎన్. రాజు పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయనగరం కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల సంపూర్ణ భాగస్వామ్యంతో రిపబ్లిక్ ఇండియాగా అవతరించిన భారతదేశం ఎన్నో విలువలకు, విశిష్టతలకు నిలయమని పేర్కొన్నారు. ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని దానిని సక్రమమైన మార్గంలో వినియోగించి ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం తమకు కల్పించిన ఓటు హక్కును నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కులాలను, మతాలను చూసి కాకుండా వ్యక్తిత్వాన్ని చూసి ఓటు వేయాలని మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని కలెక్టర్ ఎ. సూర్యకుమారి సూచించారు. అర్హత కలిగి ఓటు హక్కును పొందకపోతే.. రేపన్న రోజున ప్రశ్నించే హక్కును కోల్పోతారని కావున త్వరితగతిన అందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఎస్పీ దీపికా ఎం. పాటిల్ సూచించారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచించారు. కార్యక్రమంలో భాగంగా కొత్తగా నమోదైన యువ ఓటర్లకు గుర్తింపు కార్డులను కలెక్టర్, జేసీ, ఇతర అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎం. గణపతిరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ సూర్యనారాయణ, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



**శృంగవరపుకోట, ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియొగించుకోవాలని ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి తెలిపారు. బుధవారం ఎస్ కోట జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉప కలెక్టర్ పద్మావతి మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తమయొక్క ఓటు హక్కును నమొదుచేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనువాసరావు ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కేశవరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి ,ఉప తహశీల్దార్ హరి, విధ్యార్దులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోప్ స్కిప్పింగ్ జట్టు మేనేజర్‌గా శ్రీను

**గరివిడి, జనవరి 25 ప్రభాతవార్త :**

రాష్ట్రస్థాయి అండర్ -19 స్కూల్ గేమ్స్‌కి సంబందించి రోప్ స్కిప్పింగ్ కోచ్ రోప్ స్ప్రిప్పింగ్ జట్టు మేనేజర్‌గా ఎస్.ఆర్.జె. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు నియామకమయ్యారు. ఈ నెల 28,29,30 తేదీల్లో బీమ వరంలో జరగనున్న రాష్ట్రస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు శ్రీనివాసరావు మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ మేరకు శ్రీరాంనగర్ శ్రీరాం జూనియర్ కళాశాల కార్యదర్శి టి.కమలాకరరావు, ప్రిన్సిపాల్ ఎం.బాస్కరరావు, ఎస్‌డిఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రిన్సిపాల్ రెక్టార్ జి.ప్రసన్నలక్ష్మి, ఎస్.జి.ఎస్.పాఠశాల ప్రిన్సిపాల్ బి.రవి హర్షం వ్యక్తం చేసి పి.డి బి.శ్రీనుని అభినందించారు. రోప్ స్కిప్పింగ్ బృందానికి సారథ్యం వహించే పి.డి పతకాలతో తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు.

## ప్రశాంతంగా అమ్మవారి అంపకోత్సవం



**మక్కువ, జనవరి 25 ప్రభాతవార్త :**

శంబర పోలమాంబ అమ్మవారిని బుధవారం ఉదయం మేళతాళాల నడుమ అమ్మవారి ఘటాలను గద్దె నుండి వనం గుడికి చేరవేశారు. అమ్మవారి ఘటాలను వనంగుడికి చేరవేయడం ప్రక్రియ పూర్తవడంతో అమ్మవారి అంపకోత్సవం పూర్తయినట్టు. అమ్మవారు ఇకనుండి పూర్తిగా వనంగుడిలోనే భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. శంబర పోలమాంబ అమ్మవారి రెండవ వారం 24వ తేదీన జరగనున్నట్టు కార్యనిర్వాహక అధికారి రాధాకృష్ణ తెలిపారు.

## ఫీడర్ ఛానల్ పనులతో రైతులకు ప్రయోజనం



**– పిడి ఉమా పరమేశ్వరి**

**గజపతినగరం, జనవరి 25 ప్రభాతవార్త :**

మండలంలోని గంగచోళ్ళపెంట పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న ఫీడర్ చానల్ పనులను జిల్లా పదసంచాలకులు జి. ఉమా పరమేశ్వరి మంగళవారం పరిశీలించారు. జిల్లాలో తొలిసారిగా ఉపాధి హామీ కింద ఫీడర్ ఛానల్ పనులు మండలంలోని గంగచోల్ల పెంట గ్రామంలో ప్రయోగాత్మకంగా చేపడుతున్నారు. ఈ పనులను పరిశీలించిన పదసంచాలకులు ఉమాపరమేశ్వరి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ గ్రామంలో బద్ది చెరువు నుండి సీతమ్మ చెరువు వరకు సుమారు కిలోమీటర్ పొడవునా పనులు చేపడుతున్నారు. ఈ రకమైన పనులు వల్ల రైతులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఈ రకమైన పనులను జిల్లాలోని అన్ని మండలాల్లో గుర్తించి చేపడితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆ విధంగా ఆలోచన చేస్తున్నామన్నారు. అనంతరం ఆమె కూలీలతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపిడి జనార్దన్, ఏపిఓ రామారావు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**గజపతినగరం, జనవరి 25 ప్రభాతవార్త :**

జాతీయ ఓటర్ల దినోత్సవం బుధవారం ఎన్నికల విభాగం ఉప తహశీల్దార్ సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింఇ. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి జాతీయ రహదారి మీదుగా విద్యార్థులతో బారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ ఆద్యంతం విద్యార్థుల నినాదాలతో దద్దరిల్లింది. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహశీల్దార్ మరడాన అరుణకుమారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలకు కల్పించిన అతివిలువైన ఓటు హక్కు అన్నారు. మంచి పాటలకును ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అనంతరం ఎక్కువ పర్యాయాలు ఓటుహక్కు వినియోగించుకున్న ముగ్గురు సీనియర్ సిటిజన్స్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ పప్పు సుదర్శన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రావాడ సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సూర్యకుమారి, ఎన్నికల ఉప తహశీల్దార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటీష్ పాలనగా మార్చిన ప్రభుత్వం

**వేపాడ, జనవరి 25 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ పాలన పూర్వ బ్రిటీష్ పాలనను తలపిస్తోందని ప్రజాస్వామ్యంలో ఇటువంటి పాలన శ్రేయష్కరం కాదని టిడిపి వేపాడ మండలం అధ్యక్షులు గొంప వెంకటరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధ వారం సాయంత్రం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా లోకేష్ పాదయాత్రకు కావాలనే బ్రిటీష్ పరిపాలనలో 1986వ సంవత్సరంలో అమలు పరిచిన జీవో నెంబర్ ఒకటిని ప్రవేశపెట్టిన పాదయాత్రను సజావుగా సాగకుండా కుయుక్తులతో షతరులతో కూడిన అనుమతి ఇవ్వడంలో వాస్తవం లేదని ఈ జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిచో ఆ జీవో వలన ప్రజలు ప్రశాంతంగా పాదయాత్రలో పాల్గొనకుండా ఆటంకాలు కల్పించడానికి ఈ పన్నాగం పన్నారని ప్రతి కార్యకర్త లోకేష్ పాదయాత్రలో సమన్వయంతో వ్యవహరిస్తూ పాదయాత్రను విజయవంతంగా నిర్వహించడానికి కార్యకర్తలంతా కృషి చేయాలని కోరారు.

## సామాన్యుని చేతిలో వజ్రాయుధం ఓటు హక్కు



**గంట్యాడ, జనవరి 25 ప్రభాతవార్త :**

మండలంలోని కొటారబిల్లి జంక్షన్లో ఫోర్ ఎస్ డిగ్రీకళాశాల విద్యార్థులతో తహశీల్దార్ ప్రసన్న రాఘవ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన నా ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని భారత రాజ్యాంగంలో ఇష్టమైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలంటే ఓటు హక్కు ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కొటారబిల్లి జంక్షన్ లో మానవహారం నిర్వహించారు. ఓటును మించిన ఆయుధం లేదు నేను తప్పక ఓటు వేస్తాను అనే నినాదాలు చేశారు. కళాశాలలో ఓటు హక్కు పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హరిప్రియ పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు కావడం బాధ్యత : ఆర్డీఓ



**చీపురుపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

ఓటరుగా నమోదు కావడం బాధ్యతగా తీసుకోవాలని ఆర్డీఓ అప్పారావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రైవేటు జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మాట్లాడారు. కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతి ఒక్కరూ 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరుగా నమోదు అయిన ప్రతి ఒక్కరూ మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో భాగస్వాములు కావాలని కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వృద్ధ ఓటర్లకు సన్మానం చేశారు. అంతకుముందు విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ ని ఆర్డీఓ అప్పారావు ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మామిడిపల్లి సురేష్, డిప్యూటీ తహశీల్దార్ సంతోష్, ఎన్నికల సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు సడలించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్
- రైతు కష్టపడి పండించడం తప్పంటారా?
- కొనుగోలు చేయడం ప్రభుత్వం బాధ్యత కాదా?



**వీరఘట్టం, జనవరి 25 ప్రభాతవార్త :**

తక్షణమే రైతు వద్ద ఉన్న ధాన్యం అంతటిని కొనుగోలు చేయాలి లేకుంటే రైతు రోడ్డున పడక తప్పదని అదే జరిగితే ఉద్యమం తప్పదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అన్నారు. బుధవారం వీరఘట్టం, జియమ్మవలస మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి రైతులతో కలిసి మాట్లాడారు. పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ఇచ్చిన వివరాలు ప్రకారం జిల్లాలో వరి సాగు ఉత్పత్తి 2022-23 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో పండిన పంటలో రైతులు అవసరాలను పోను మూడులక్షల 18వేల మెట్రిక్ టన్నులు మార్కెట్‌లో అమ్ముకోవడానికి అవకాశం ఉందని ముందస్తుగా ఆయా మండలాల నుంచి నివేదికలు రాగా, అందులో నుంచి 1,92,000 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరిస్తామని నిర్దేశించుకోవడం ఎంతవరకు సమంజసమని సంఘం జిల్లా కార్యదర్శి బుడిది అప్పలనాయుడు ప్రశ్నించారు. వాస్తవ ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకుని పండిన పంటనంతటిని రైతుల నుంచి సేకరణ చేపట్టి మిల్లర్లు, దళాలరీల దోపిడీ నుంచి రైతులను కాపాడాని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండగ ముందువరకు జిల్లాలో 1,80,000 మెట్రిక్ టన్నులు వరకు సేకరించినప్పటికీ ప్రస్తుతం వీరఘట్టం, పాలకొండ మండలాల్లో సుమారు 50000 మెట్రిక్ టన్నులు ధాన్యం పంట పొలాల్లో కుప్పలుగాను, మరియు రైతుల కల్లాల్లో బస్తాల్లో నెట్టి వేసి ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ నెల 21వ తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన దర్నా సందర్భంగా పౌరసరఫరాల శాఖ డిఎం పాలకొండ, వీరఘట్టం మండలాల్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యంలో భాగంగా తీసుకుంటామని హామీ ఇచ్చారని ఆ ప్రకారం రెండు రోజుల పాటు ఈ రెండు మండలాల్లో సుమారు 7వేల మెట్రిక్ టన్నులు సేకరించినప్పటికీ ఇంకా ఈ రెండు మండలాల్లో మరో 30వేల మెట్రిక్ టన్నులు వరకు పంట పొలాల్లో, కల్లాల్లో ధాన్యం బస్తాలతో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. అదే సందర్భంలో జిల్లా వ్యాప్తంగా సుమారు లక్ష టన్నుల వరకు రైతులు తమ వద్ద ఉన్న ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందని తెలిపారు. ఎప్పుడు ఏ ప్రభుత్వం కొనుగోలు చేయని పద్ధతుల్లో సంక్రాంతికి ముందు తాము పంటలు 80 శాతం పైగా కొనుగోలు చేసేశాం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం పెద్దలారా ఇంకా రైతు దగ్గర ఉన్న ధాన్యం కొనుగోలు పరిస్థితి ఏమిటి చెప్పండి. మాటలు కట్టిపెట్టి రైతు వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని కొనుగోలు చేయడానికి పెట్టిన నిబంధనలో భాగంగా కాల పరిమితిని పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేదంటే ధాన్యం రైతుల ఉద్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చలివేంద్రి గ్రామ రైతులు కలమట గణపతి నాయుడు, గర్భాన తవిటినాయుడు, బొత్స గౌర్నాయుడు, పోరెడ్డి వెంకటనాయుడు, కలమట చిట్టినాయుడు, గర్భాన సన్యాసినాయుడు, తదితరులు ఉన్నారు.

## ఓటు ప్రాధాన్యత అవగాహన



**వంగర, జనవరి 25 ప్రభాతవార్త :**

జాతీయ ఓటరుదినోత్సవం సందర్భంగా బుధవారం వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల విద్యార్థులు ఆధ్వర్యంలో వంగర మండల కేంద్రంలో ఓటు ప్రాముఖ్యత తెలియజేస్తూ మానవహారం నిర్వహించారు. వివేక్ మాస్టర్ మైండ్స్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ప్రజాస్వామ్యం లో ఓటు ప్రాముఖ్యత అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో యాజమాన్య సభ్యులు బి.ఈశ్వరరావు. కె.పారినాయుడు, లక్ష్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల ధర్నా



**గజపతినగరం, జనవరి 25 ప్రభాతవార్త :**

దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని అంగన్వాడీలు బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందన్నారు.సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం అంగన్వాడీలకు తక్షణమే గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. అంగన్వాడీల కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు .అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. అంగన్వాడీలను ముఖ హాజరు నుంచి మినహాయించాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పిఓ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.సన్యాసమ్మ, అనురాధ, సుభాషిని, సౌజన్య పాల్గొన్నారు.

# వెంకీ మూవీ టైటిల్ 'సైంధవ్'

విక్టరీ వెంకటేష్ తన ల్యాండ్ మార్క్ 75వ చిత్రం కోసం హిట్‌తో విజయాలను అందించిన టాలెంటెడ్ దర్శకుడు శైలేశ్ కొలనుతోచేతులు కలిపారు. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ పై వెంకట్ బోయనపల్లి ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమ గత చిత్రాలతో బ్లాక్‌బస్టర్‌లను అందించిన స్టార్, దర్శకుడు, నిర్మాత నుంచి దేశవ్యాప్తంగా ఆకట్టుకునేలా రూపొందిస్తున్న



ఈచిత్రంపై సహజంగానే అంచనాలు భారీగా ఉన్నాయి.. కాగా మేకర్స్ బుధవారం టైటిల్ పోస్టర్, గ్లింప్స్ ద్వారా ఈ ప్రాజెక్టును అధికారికంగా అనౌన్స్‌చేశారు. ఈ చిత్రానికి సైంధవ్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారుచేశారు. వెంకటేష్ పవర్‌ఫుల్ లుక్‌లో చేతిలో తుపాకీ పట్టుకుని టెర్రిఫిక్‌గా కన్పించారు. బ్యాగ్రౌండ్‌లో ఒక కారు, పేలుడును చూడవచ్చు. టైటిల్ పోస్టర్‌లో సైంధవ్ యాక్షన్‌లో ఎక్కువగా ఉంటుందని వెంకటేష్ ఇంటెన్స్ పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది.. వెంకటేష్ ఒక మెడిసిన్ వయాల్ ఉన్న కూల్‌బాక్స్‌తో చంద్రప్రస్థ అనే ఓడరేవు ప్రాంతంలోకి ఎంటరై, అక్కడ కంటైనర్ నుంచి తుపాకీని బయటకు తీస్తాడు.. చివరగా గూండాల గ్యాంగ్‌ను ఉద్దేశించి, నేనిక్కడే ఉంటారా. ఎక్కడికి వెళ్లను. రమ్మను.. అంటూ హెచ్చరించటం గ్లింప్స్‌లో ప్రజెంట్ చేశారు. ఈచిత్రం వెంకటేష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందుతోంది.. ఇతర వివరాలను త్వరలో ప్రకటించనున్నారు. సైంధవ్ చ్త్రిరాన్ని అన్ని దక్షిణాది భాషలతోపాటు హిందీలో కూడ విడుదల కానుంది.

# అప్పటి భావాలకు..ప్రతిరూపం..

## నాటు..నాటు ..నా బాల్యం, నా గ్రామం, నా కుటుంబం

ఆర్ఆర్ఆర్.. ఫిల్మ్‌ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని మూవీ టైటిల్.. ఈచిత్రంలో నాటు.నాటు సాంగ్ ఆస్కార్‌కి బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీకి నామినేట్ అయిన విషయం తెలిసిందే.. చాలా ఏళ్ల తర్వాత ఒక ఇండియన్ సినిమా ఆస్కార్‌కు నామినేట్ అవ్వటంతో ఇండియన్ మూవీ లవర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈచిత్రంలోని నాటు నాటు.. పాటుదేశ వ్యాప్తంగా మార్మోగుతోంది.. పాటలోని సాహిత్యం. డాన్స్, సంగీతం,, గానం..ఇలా అన్నీ అద్భుతంగా ఒనగూరాయి.. ఇదిలా ఉండగా ఈపాటకు సాహిత్యం అందించిన చంద్రబోస్ స్పందించారు.. నాటు నాటు ఆస్కార్‌కు నామినేట్ అవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన కీరవాణిగారికి , రాజమౌళిగారికి కృతజ్ఞతలు అని తెలిపారు. చిన్న పల్లెటూరు నుంచి వచ్చిన నాలాంటి రచయితకు ఇది గొప్ప విజయం అన్నారు. ఈ పాట రాయటానికి చాలా సమయం పట్టిందన్నారు.. పాటలోనేను



ఉపయోగించిన ప్రతి పదం కూడ నా బాల్యం, నా గ్రామం, నా కుటుంబం నుంచి నేర్చుకున్నదే అన్నారు. నా మనసులోని అప్పటి భావాలకు అక్షర రూపం ఇచ్చానన్నారు. షార్ట్‌లో చోటు దక్కించుకున్న సమయంలోనే ఆనందంగా కల్గిందన్నారు. అవతార్ లాంటి సినిమాలోని పాటతో నాటు..నాటు పోటీ పడటం గొప్పవిషయంగా చెప్పారు.. నాటు నాటు. పాటకు కీరవాణి స్వరాలు అందించారని, ప్రేమ్‌దీక్షిత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారని తెలిపారు.. రాహుల్ సిప్లిగంజ్ గాత్రం అందించారని పేర్కొన్నారు. రాజమౌళి ఈ పాటను అత్యంత విభిన్నమైన నేపథ్యంలో తెరకెక్కించటంతో పాటకు మరింత ఆకర్షణగా నిలిచిందనటంలో సందేహం లేదన్నారు.

# స్టార్‌భామ స్టన్నింగ్ లుక్

బాలీవుడ్ స్టార్‌భామ, టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి సతీమణి అనుష్క శర్మ.. రోజురోజుకీ తన గ్లామర్‌డోస్‌ను పెంచేస్తున్నారు.. రబ్‌నే బనాతే జోడీ మూవీతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ. వివాహం అనంతరం తల్లి అయ్యాక మరింత అందంగా కన్పిస్తోందని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఇదిలా ఉండగా ఆమె తన అభిమానులకు ఎప్పటికపుడు లేటెస్ట్ ఫొటోలను పోస్ట్ చేస్తూ పంచుకుంటున్నారు. 63 మిలియన్ల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్నారామె. లేటెస్ట్‌గా కొన్ని ఫొటోలను ఆమె షేర్ చేశారు. పసుపు రంగులో షాట్ టాప్ విత్ జీన్స్‌తో ట్రెండీ లుక్ కన్పించారామె.. వాతావరణం కూల్‌గా ఉన్నా లోపల అంతా హిట్‌గా ఉందని చెప్పారామె.. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌అయి



అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. లక్షల్లో లైకులు వేలల్లో కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. కెరీర్ పరంగా చూస్తే తాజాగా బాంబే వెల్వెట్ అనే మూవీతో బిజీగా ఉన్నారామె.



# సక్సెస్ సెలబ్రేషన్స్ డేట్ ఫిక్స్

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన తాజా చిత్రం వాల్తేరు వీరయ్య.. బాబీ దర్శకత్వం వహించారు. అవుట్‌అండ్ అవుట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా విడుదలై సంచలన విజయం అందుకుంది.. ఈచిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ పాత్రలో కన్పించిన సంగతి విదితమే. మైత్రీ మూవీ మేకర్స్‌పై నిర్మించారు. ఈచిత్రం ఇపుడు మెగాబ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. బాక్సాఫీసు వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తోంది.. ఈచిత్రం బ్లాక్ బస్టర్ విజయం సాధించటంతో యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ను ప్రారంభించనున్నారు. 'వీరయ్య విజయ విహారం' పేరుతో ఈనెల 28న వరంగల్ జిల్లాలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ హన్మకొండలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.. ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. కేథరిన్ థ్రెస్సా మరోపాత్రలో కన్పించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.




# 'ఋషి వనంలోన..'

## 'శాకుంతలం' నుంచి రొమాంటిక్ సాంగ్

స్టార్ హీరోయిన్ సమంత నటించిన తాజా పాన్‌ఇండియా మూవీ శాకుంతలం.. ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో విడుదల కానున్న సంగతి తెలిసిందే. కాళిదాసు రచించిన శాకుంతలం ఆధారంగా ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ రూపొందించిన పౌరాణిక ప్రేమకావ్యం శాకుంతలం.. ప్రతిఫ్రేమ్‌ను అత్యద్భుతంగా తెరకెక్కించే గుణశేఖర్ మరోసారి దీన్ని విజువల్ వండర్‌తో పాన్‌ఇండియా ప్రేక్షకులను మెస్మరైజ్ చేయటానికి సిద్ధమవుతున్నారు.. ఈమూవీ ప్రమోషన్స్ పెద్దఎత్తున సాగుతున్నాయి. అందులో భాగంఆ విడుదలైన మూవీ ట్రైలర్..మల్లికా మల్లికా.. సాంగ్ సోషల్‌మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది.. ఈ నేపథ్యంలో బుధవారం యూనిట్ ఈచిత్రం నుంచి ఋషి వనంలోన.. పాటను విడుదల చేసింది.. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. దుష్యంతుడు, శకుంతల మధ్య ఉండే ప్రేమను తెలియజేసే ఈ పాట అందరి హృదయాలను ఆకట్టుకుంటోంది..ఈ పాటలో కన్పించే ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్ విజువల్స్ ప్రేక్షకులను మైమరపింపజేస్తుంది.. ఈ ఇన్‌టెన్స్ క్యాచీ సాంగ్‌ను సిద్ శ్రీరామ్, చిన్మయి ఎంతోశ్రావ్యంగా ఆలపించారు. శ్రీమణి పాటను రాశారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజుసమర్పణలో గుణ టీం వర్క్స్ బ్యానపై నీలిమ గుణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# రా ఏజెంట్ పాత్రలో

షారూక్‌ఖాన్. ఇపుడు తన అభిమానులకు పఠాన్ రూపంలో ఒక బంపర్ ఆఫర్ వచ్చింది.. సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్షన్‌లో దీపికా పడుకొనే హీరోయిన్‌గా తెరకెక్కించిన చిత్రం పఠాన్ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన సంగతి విదితమే. ఈ మూవీలో జాన్‌అబ్రహం ప్రధాన పాత్రలో



నటిం చారు. ఈ మూవీని యష్‌రాజ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించారు.. తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో విడుదలైంది.. ఈసినిమా ఆద్యంతం ఆకట్టుకునే సాగిందని అంటున్నారు. ఇందులో ఆయన ఒక రా ఏజెంట్ పాత్రలో కన్పించారు. విడుదలైన అనంతరం ప్రేక్షకులకు విపరీతంగా నచ్చేసింది.. బాలీవుడ్‌తోపాటు ప్రేక్షకులందరూ ఇపుడు ఈసినిమా గురించే మాట్లాడుకుంటున్నారు.. మంచి పాజిటివ్ రివ్యూలు రావటంతో వసూళ్లు భారీస్థాయిలో ఉండవచ్చని అంటున్నారు.

# పోస్ట్‌ప్రొడక్షన్‌లో 'అగ్నినక్షత్రం'

లక్ష్మీప్రసన్న పిక్చర్స్, మంచు ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై కలెక్షన్ కింగ్ మోహన్ బాబు , మంచు లక్ష్మి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం అగ్నినక్షత్రం.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఫస్ట్‌టైమ్ డాక్టర్ మోహన్‌బాబు , ఎవర్ చార్మింగన మంచు లక్ష్మి ప్రసన్న కలసి తెర పంచుకుంటున్న ఈచిత్రంలో విలక్షణ నటుడు



సముద్ర ఖని కీలకపాత్రలో నటిస్తున్నారు. మలయాళంలో ఎన్నో విభిన్న పాత్రలు పోషించిన మలయాళ నటుడు సిద్ధిక్, ప్రముఖ యువ హీరో విశ్వంత్, చైత్రశుక్లతోపాటు భారీ తారాగణం కీలకపాత్రలు పోషించారు..వంశీ కృష్ణ మళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి అచ్చు రాజామణి సంగీతం అందిస్తున్నారు. శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈసినిమా ఒక సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ అని, ఇంట్రెస్టింగ్ ఫైట్స్‌తో ఆకట్టుకుంటుందని దర్శకుడు వంశీకృష్ణ తెలిపారు.

# నాని 'దసరా' టీజర్ రిలీజ్ డేట్

నాచురల్‌స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ మాస్ యాక్షన్ మూవీ 'దసరా'.. మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది.. నాని కెరీర్‌లో తొలి పాన్‌ఇండియా చిత్రమిది..నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమా ప్రొడక్షన్ పనులు ఇప్పటికే పూర్తికాగా, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి... తాజాగా మేకర్స్ బిగ్ అనౌన్స్‌మెంట్‌తో వచ్చారు. జనవరి 30న విడుదల కానున్న ఈసినిమా టీజర్‌కు సంబంధించిన అనౌన్స్‌మెంట్ ఇది.. అనౌన్స్‌మెంట్ వీడియోలో మధ్య వయస్కుడైన గ్రామస్థుడు బీడీ వెలిగించి, అగ్గిపుల్లను విసిరినపుడు మంటలు చెలరేగుతాయి.. ఆ మంటల్లో టీజర్ తేదీని రివీల్ చేయటం చాలా





ఆసక్తికరంగా ఉంది.. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దీక్షిత్‌శెట్టి కీలకపాత్రలో కన్పించనున్నారు.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈచిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ నటిస్తున్నారు. ఈచిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# సుకుమార్ ఇంట్రెస్టింగ్ పోస్ట్



ఆర్ఆర్ఆర్ మూవీతో హాలీవుడ్‌లోనూ రాజమౌళి పేరు మార్మోగుతోంది.. టాలీవ్రుకు చెందిన మరో దర్శకుడు సుకుమార్ మరోసారి రాజమౌళిపై ఆసక్తికరమైన పోస్ట్‌పెట్టారు. ఇపుడది వైరల్‌గా మారింది.. తాను ఎపుడు తన టీంతో డిస్కస్ చేసే టేబుల్ మీట్ వద్ద ప్రిన్సిపాల్ సీట్‌ను ఎపుడూ ఖాళీగానే వదిలేస్తూ ఉంటామని, అయితే అది ఎందుకు అనేది ఇపుడు అర్థమైందన్నారు. ఆ కుర్చీకి అర్హులు రాజమౌళి గారు మాత్రమే అని అది ఇపుడే కాదు. భవిష్యత్‌లో కూడ అది మీకు మాత్రమే చెందుతుంది అని సుకుమార్ తన ఉన్నత మనసుని చాటుకుని ..నాటు నాటు సాంగ్ ఆస్కార్‌కు వెళ్లిన సందర్భంగా యూనిట్‌కు కంగ్రాట్స్ తెలిపారు. సుకుమార్ పెట్టిన ఈ పోస్ట్ ఇపుడు ఆసక్తిగా మారింది.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా..

ప్రముఖ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం పొన్నియిన్ సెల్వన్... హిస్టారికల్ యాక్షన్ అడ్వంచరీగా రూపొందింది.. విక్రమ్, ఐశ్వర్యరాయ్ బచ్చన్, జయం రవి, కార్తీ, త్రిష, జయరామ్, ఐశ్వర్య లక్ష్మి, శోబిత దూళిపాళ్ల, ప్రభు, ఆర్.శరత్‌కుమార్, విక్రమ్ ప్రభు, ప్రకాష్‌రాజ్ తదితరులు నటించారు. ఈచిత్రం థియేటర్లలో విడుదల అయ్యి బాక్సాఫీసు




వద్ద భారీ వసూళ్లను రాబట్టుకోవటమే కాకుండా గొప్ప సెన్సేషన్‌ను క్రియేట్ చేసింది. ఈచిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది.. త్వరలో జెమినీ టీవిలో వరల్డ్ టెలివిజన్ , ప్రీమియర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.. మద్రాసు టాకీస్, లైకా ప్రొడక్షన్స్ పతాకంపై భారీస్థాయిలో నిర్మించారు.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు.

## ఓటరు విజ్ఞతే ప్రజాస్వామ్యానికి రక్ష

రణస్థలం జనవరి 25 ప్రభాతవార్త



విజ్ఞతతో ఓటుహక్కును వినియోగిస్తే ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవచ్చునని రణస్థలం మండల ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రం జెఆర్‌పురంలో తహసీల్దార్‌ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఓట్లేనవభారత్‌కు పునాదిగా నిలవడంతో పాటు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు ఇది అత్యంత శక్తివంతమైన సాధనమన్నారు. 18ఏళ్లు నిండే వారు ఓటరుగా నమోదుకు అర్హతగా పరిగణించబడుతోందని యువతను ఓటర్లుగా చేర్చేందుకుఎన్నికల సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. దేశ భవిత యువత చేతిలో ఉందని గుర్తించి యువత ఓటు హక్కు నమోదునుబాధ్యతగా భావించాలని వారు కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకోవడం ద్వారా ఓటింగ్ శాతం పెరిగిస్వచ్ఛమైన నాయకులను ఎన్నుకున్న అవకాశం ఉంటుందన్నారు. నోటుకు ఓటు వేసే విధానానికి స్వస్తి పలకాలని, నిజాయితీ గలవారు చట్టసభలకు వెళ్తే తమ ప్రాంతాలు త్వరితగతిన అభివృద్ధి సాధిస్తాయన్నారు. అనంతరం వారు యువతతో కలిసి ఓటునమోదుపై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసీ సభ్యులు టొంపల సీతారాం, కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ మురళీకృష్ణ, ఎంపిడిఓ ధనుంజయరావు, జెఆర్‌పురం ఎస్ఐ జి రాజేష్, పలువురు సర్పంచ్, ఎంపిటిసీలు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

సోంపేట, జనవరి 25 ప్రభాతవార్త



సంస్కారభారతి విద్యాసంస్థలు ప్రాంగణంలో సంస్కార భారతి డిగ్రీ మరియు జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యం నిమ్మన దాసు, దేవరాజు, శ్రీనుబాబు, ప్రిన్సిపాల్స్ శ్రీరామ్మూర్తి, కవిబాబు, ఎఓ పాపారావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య భారతదేశంలో మనకు లభించిన శక్తివంతమైన ఆయుధం ఓటుహక్కు, దేశ భవిష్యత్తును నిర్ణయించేది ఓటు మాత్రమే. అర్హులైన యువతి, యువకులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని తమ ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రారంభించింది. ఓటర్లందరూ పోలింగ్‌లో పాల్గొనేలా చేయడమే ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని విద్యార్థులకు తెలియజేశారు.

## గూనభద్ర మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన విద్యావేత్త 'సిరిపురం'

కొత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గూనభద్ర గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు గేదెల సంజీవరావు ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ మరణించిన సంగతి పాఠకులకు తెల్సిందే. ఇదిలా ఉండగా విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం మండలం సరాళి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త, నియోజకవర్గస్థాయి నాయకులు సిరిపురం తేజేశ్వరరావు బుధవారం తన మిత్రబృంద సభ్యులతో కలిసి మృతుడు గేదెల సంజీవరావు కుటుంబాన్ని పరామర్శించారు. గేదెల కుటుంబంలో జరిగిన ఘటనపై విచారాన్ని వ్యక్తం చేస్తూ గేదెల సంజీవరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో సిరిపురం తేజేశ్వరరావు వెంట గేదెల లక్ష్మినారాయణ, అంపిలి బుచ్చిబాబు, అంపిలి ప్రశాంత్‌కుమార్, రామినాయుడు, పడాల రాజారావులతో పాటు సిరిపురం మిత్ర బృందం సభ్యులు కూడా పాల్గొన్నారు.

## చురుగ్గా శాలిహుండం ఏర్పాట్లు

గార, జనవరి 25 ప్రభాతవార్త



శాలిహుండం పంచాయతీలో వెలసిన కాళీయ దుర్గ వేణుగోపాలస్వామి యాత్ర ఏర్పాట్లును ధర్మకర్త సుగ్గు మధురెడ్డి పనులును చురుగ్గా చేస్తున్నారు. ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ వరకు యాత్ర కార్యక్రమాలు జరుగునని దీనికి సంబంధించి తాగునీరు, చక్రతీర్థస్నానాల రహదారి, పోలీస్ బందోబస్తుకు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా ఓటరు దినోత్సవం

గార, జనవరి 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఓటరు దినోత్సవం ఘనంగా జరిగింది. తొలుత ఓటుహక్కు మన హక్కు అనే నినాదంతో ఊరేగింపు చేసి ఆ తర్వాత మూడు రోడ్ల కూడలిలో మానవహరం చేశారు. ఈ కార్యక్రమంలో గార రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రముక్కాంలో ఉచిత మెగా వైద్య శిబిరం

సోంపేట, జనవరి 25 ప్రభాతవార్త




మండలంలో ఎర్రముక్కాం గ్రామంలో నేతాజీ యువజన సంఘం మరియు గ్రామపెద్దల ఆధ్వర్యంలో జెమ్స్ హాస్పిటల్ రాగోలు అనుభవజ్ఞులైన వైద్యులచే గురువారం రిపబ్లిక్‌డే సందర్భంగా మెగా వైద్య శిబిరం జరుగుతుందని జెమ్స్ హాస్పిటల్ ఏరియా మేనేజర్ డొంక శ్రీధర్ తెలిపారు. ఈ శిబిరం నందు క్యాన్సర్, కిడ్నీ, గుండెకి సంబంధించిన మరియు అన్ని రకాల సాధారణ వ్యాధులను పరిశీలించి రోగులకు ఉచితంగా మందులు ఇవ్వబడతాయని నేతాజీ సంఘ ప్రతినిధులు రమేష్, శివ, వాసు, హరికృష్ణ తెలిపారు. ఉద్దాన ప్రాంతంలో ఉన్న సిరిమామిడి, గొల్లవూరు, మామిడిపల్లి, దున్నవూరు, లోహరిబంద పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంఘం ప్రతినిధులు తెలిపారు.

## పశువులకు అంబులెన్స్ సేవలు మరింత విస్తృతం

పలాస, జనవరి 25 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.240.69 కోట్ల వ్యయంతో మొత్తం 340 పశువుల అంబులెన్స్‌లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే మొదటి దశలో రూ.129.07 కోట్ల వ్యయంతో 175 పశు అంబులెన్స్‌ల ద్వారా 1,81,791 పశువులను ప్రాణాపాయం నుంచి రక్షించి 1,26,559 మంది పశు పోషకులకు లబ్ధి. రెండవ దశలో భాగంగా రూ.111.62 కోట్ల వ్యయంతో బుధవారం మరో 165 పశు అంబులెన్స్ వాహనాలను సీఎం క్యాంపు కార్యాలయం నుంచి జెండా ఊపి ప్రారంభించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్.ముఖ్యమంత్రితో కలిసి పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖామంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.

## ఆకాశలక్కవరంలో జనసేన కణితి పర్యటన

సంతబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త

పార్టీ బలోపేతంలో భాగంగా నేడుసంతబొమ్మాళి మండలం ఆకాశలక్కవరం గ్రామంలో బుధవారం జనసేన టెక్కలి ఇన్‌చార్జ్ కణితి కిరణ్ పర్యటించారు. ఈ పర్యటనలో మొదటగా ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన జనసైనికుడు పారపటి వైకుంఠరావుని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామంలో జనసైనికులతో, గ్రామపెద్దలతో గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామానికి సరైన రోడ్లు, కాలువలు లేవని తెలిపారు. అలాగే అన్ని అర్హతలు ఉన్నప్పటికి తమకు ఇళ్ల స్థలాలు మంజూరు కాలేదని తెలిపారు. ఈ సమస్యలపై స్పందించిన కణితి కిరణ్ త్వరలోనే రోడ్డు, మరుగునీటి కాలువల సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే ఇంటి స్థలాల కోసం తహశీల్దార్‌తో మాట్లాడతామని తెలిపారు. ఈ పర్యటనలో టెక్కలి జనసేన నాయకులు లింగుడు కుమారస్వామి, చిరంజీవి, ఆబోతు వెంకటరమణ, సంజీవరెడ్డి, బాలు, శివ, గ్రామపెద్దలు, జనసైనికులు పాల్గొన్నారు

## తెదేపా అధికార ప్రతినిధి శ్రీనివాస్‌కి పితృవియోగం

సంతబొమ్మాళి, జనవరి 24 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా తెదేపా అధికార ప్రతినిధి పుక్కళ్ల శ్రీనివాస్ తండ్రి సన్యాసిరావు (65) బుధవారం మృతి చెందారు. సంతబొమ్మాళి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన మృతుడు గత కొద్ది రోజులుగా అనారోగ్యం బారిన పడి ఇంటి వద్దే తుది శ్వాస విడిచారు. సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పదవిలో ఉన్న శ్రీనివాస్ తండ్రి మృతికి పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, పార్టీ మండల అధ్యక్షులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, సి.హెచ్.ధర్మార్జునరెడ్డి, కర్రి విష్ణు, మెండ అప్పారావు, కూచెట్టి కాంతారావు, పలువురు తెదేపా నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆదిత్య కళాశాలలో ఓటర్ల అవగాహన సదస్సు

మందస, జనవరి 25 ప్రభాతవార్త



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హరిపురంలో గల ఆదిత్య కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు సమస్యలపై నిలదీయాలంటే ఓటు ఆయుధం అని తెలిపారు. ఓటర్ల నమోదు కార్యక్రమంపైన విస్తృత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణప్రసాద్, బొంగి ప్రవీణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలంటూ యూనియన్ల డిమాండ్

కొత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త



అంగన్వాడీలకు ఫేస్‌యాప్ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ కార్యకర్తలు సహాయకుల యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కొత్తూరు యూనియన్ నాయకుల ఎడి.రజనీ, ఎస్.ధనలక్ష్మి కె.బోడమ్మ, అమ్మాయమ్మలు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పేద గర్భిణీలకు, బాలింతలకు చిన్న పిల్లలకు అనేక సేవలు అందిస్తున్న అంగన్వాడీల కార్యకర్తలు మరియు ఆయాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని అదే మాదిరిగా అంగన్వాడీలకు కనీస వేతనం కింద రూ.26 వేల రూపాయలు ఇవ్వాలనికోరారు. వీటితో పాటు పేస్ యాప్ రద్దు చేయాలని పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ రిటైర్మెంట్ బెన్ఫిట్ కింద రూ.5లక్షలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం కొత్తూరు ఐసిడిఎస్ ప్రోజెక్ట్ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతిపత్రంను అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ఇందుమతి, శ్రీలత, సరస్వతి, కళ్యాణి, జలజాక్షి, మధుబాలలతో పాటు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఓటర్ల దినోత్సవ ర్యాలీ

సంతబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లను చైతన్యం పర్చడం కోసం ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ చలమయ్య, ఎంపీడీఓ ఉమాసుందరి ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీలో విద్యార్థులతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్‌లో మానవహారం నిర్వహించారు. ఓటే మీ ఆయుధం, ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. భారతదేశ పౌరులుగా మన రాజ్యాంగాన్ని రక్షిస్తూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకుంటామని పలువురు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు, ఈఓపిఆర్‌డి శశిభూషణరావు, విఆర్వోలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం

ఆమదాలవలస, జనవరి 25 ప్రభాతవార్త



13వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆమదాలవలసలో జాతీయ సేవా పథకం అధికారి జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో ఓటర్ల ప్రతిజ్ఞ విద్యార్థినీ విద్యార్థులచే చేయించబడింది. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బొమ్మలాట శ్యాంసుందర్ పర్యవేక్షణలో కళాశాల నుంచి మండల రెవెన్యూ కార్యాలయం వరకు అక్కడ నుంచి గాంధీ విగ్రహం వరకు ఓటరు తీర్పు తెస్తుంది మార్పు ఓటరు మేలుకో, ఈ జగతిని ఏలుకో, వయోజన ఓటింగ్, ప్రయోజన ఓటింగ్, ఓటు బాట నడవరా ప్రగతిబాట సాగరా అంటూ పలు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించబడింది. ముందుగా గాంధీ విగ్రహానికి టి.సవరమ్మ, విఆర్వో పుష్పమాల అలంకరణ చేసి విద్యార్థినీ విద్యార్థులతో మరియు అధికారులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె ప్రసంగిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుని కలిగి ఉండి స్వచ్ఛమైన ప్రజాస్వామ్యాన్ని, నాయకులను ఎన్నుకునే బాధ్యత వారిపై ఉందని అవగాహన కల్పించారు. వృద్ధ ఓటరులైన వూన చిన్నసుందరరావు మరియు గాడి అప్పన్నలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తహశీల్దార్ ఎస్.గణపతిరావు, డిప్యూటీ తహశీల్దార్ మురళీధర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## మినుము పంటలో పెస్ట్ సర్వేలైన్

ఆమదాలవలస, జనవరి 25 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం చేపెనపేట గ్రామంలో మినుము పంటలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెస్ట్ సర్వేలైన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో పంటల్లో వచ్చే తెగుళ్లు మరియు పురుగులపై సమగ్రంగా నిఘా పెట్టడం అంటారు. ఈ విధంగా పంటలలో ప్రతి వారం సర్వేలైన్స్ చేపట్టి పంట యొక్క తెగుళ్లు మరియు పురుగులు వచ్చినట్లయితే వాటికి ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మెరుగైన పద్ధతులను రైతులకు వివరించడం జరుగుతుందని అలాగే ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి వ్యవసాయం చేసినటువంటి పంటలకు అలాగే రసాయన వ్యవసాయ చేసినటువంటి పంటలకు తేడాను రైతులకు వారి క్షేత్రాల వద్ద వివరించవచ్చుని మండల యాంకర్ అయిన నక్క చిరంజీవిరావు వివరించారు. ఈకార్యక్రమంలో సురేష్, కృష్ణవేణి, మల్లేస్ పాల్గొన్నారు.

## హమాలీలను తొలగించడం సరికాదు

కంచిలి, జనవరి 25 ప్రభాతవార్త

ఎంఎల్ఎస్ పాయింట్లలో హమాలీలను రాష్ట్ర ప్రభుత్వం తొలగించడం సరికాదని హమాలి సంఘం సభ్యులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డులో గల ఎంఎల్ఎస్‌పాయింట్ వద్ద హమాలీలందరూ నినాదాలు చేస్తూ 30 సంవత్సరాలుగా ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా విధులు నిర్వహిస్తున్నామని గతంలో గల ప్రభుత్వం హమాలీలకు గుర్తింపుకార్డులు కూడా అందజేసిందని అన్నారు. రోజూ పని చేస్తే వచ్చిన డబ్బులతో కుటుంబంతో గడుపుతున్నామని, అర్ధాంతరంగా ప్రభుత్వం తొలగిస్తే జీవనాధారం కోల్పోతామని అన్నారు. కూలీలంతా రోడ్డు పాలై కుటుంబం చిన్నాభిన్నమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో కూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత

కంచిలి, జనవరి 25 ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలని కంచిలి తహశీల్దార్ ఎస్.హైమావతి కోరారు. బుధవారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా మఠం కంచిలి నుంచి రైల్వేస్టేషన్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె యువతకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఓటు కోసం ఆన్‌లైన్‌ద్వారా గాని, సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయంలో గాని నమోదుచేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్సింగ్ క్రీడకు నిమ్మాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక

కోటబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త



మండలం నిమ్మాడ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పెన్సింగ్ క్రీడకు ప్రధానోపాధ్యాయులు పాగోటి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 నుంచి 29 వరకు కర్నూలులో జరుగు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జెఎఫ్) 17 సంవత్సరాలు, 14 సంవత్సరాలు విభాగంలో బాల బాలికలు పెన్సింగ్ క్రీడలో పాల్గొంటారని యు17 విభాగంలో కొంచాడ కోటమ్మ, నెయ్యిల హరికృష్ణ, యు14 విభాగంలో రేగులపాటి కళ్యాణి, కొంచాడ కోటమ్మ, ఇప్పిలి తేజస్వినిలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల ఎంపిక పట్ల ఉపాధ్యాయులు గండెపిల్లి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కె.అనితశ్రీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

## విద్యార్థులకు క్రాప్స్ టీంలు ఏర్పాటు చేయాలి

కోటబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీకళాశాలల్లో విద్యార్థులచే క్రాప్స్ టీంలు ఏర్పాటు చేయాలని ఎస్సై షేక్ ఖాదర్‌భాషా కోరారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పలు విషయాలపై పోలీసులకు సహకరించాలని, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. అలాగే విద్యార్థులు చెడు ప్రవర్తనలో నడవకుండా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రిన్సిపాళ్లపై ఉందని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాకుమారి, ఆదిత్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.చలపతిరావు, వంశధార, విక్టరీ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకున్న బగ్గు



సారవకోట, జనవరి 25 ప్రభాతవార్త

సారవకోట మండలం కిన్నెరవాడ గ్రామంలో జరుగుతున్న శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణమహోత్సవాలకు మాజీ శాసనసభ్యులు బుధవారం సాయంత్రం హాజరయ్యారు. శ్రీవీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు సిద్దయ్యస్వామి బగ్గు రమణమూర్తికి పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కస్తూరి వెంకటరమణ, మాజీ జెడ్పీటిసి సభ్యులు నామగిరి జగన్నాధదాసు దొర, కిన్నెరవాడ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years

## వైసీపీ టిక్కెట్ స్థానికులకే కేటాయించాలి

పాతపట్నం, జనవరి 25 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ అధిష్టానం నియోజకవర్గం నుంచి స్థానికులకే టికెట్ కేటాయించాలని హిరమండలం ఎంపీపీ తూలుగు మేనక అధ్యక్షతన బుధవారం పాతపట్నం తన స్వగృహం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమెతో పాటు కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాద్ మరియు కిరణ్మయి విద్యాసంస్థ మేనేజింగ్ డైరెక్టర్, విద్యావేత్త తూలుగు తిరుపతిరావు, ఎల్ఎన్‌పేట జెడ్పీటిసి వర్గీయులు మరియు హిరమండలం, పాతపట్నం, కొత్తూరు మండలాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు సమావేశమై స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి వ్యతిరేక వర్గంగా ఏర్పాటై వైసీపీ తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా తూలుగు తిరుపతిరావు మాట్లాడుతూ పాతపట్నం జెడ్పీటిసి లింగాల ఉషారాణి వర్గీయులు కూడా తమకు మద్దతు ఇస్తున్నారని త్వరలో మెళియాపుట్టి మండలంలో వైసీపీ అసంతృప్తి వర్గీయులు కూడా తమతో కలిసి వస్తారని పేర్కొన్నారు. అందరూ కలిసి పార్టీ ప్రతిష్టకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ స్థానికులకే టిక్కెట్ కేటాయించాలని గడపగడపకు కార్యక్రమాలు చేపడుతూ మండలాల వారీగా సభలు, సమావేశాలు ఏర్పాటు చేస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అధిష్టానం స్థానికులకే టిక్కెట్ కేటాయించాలని కేటాయించని ఎడల తమలో ఒకరు వైసీపీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అప్పగిస్తామని నొక్కి వక్కాణించారు. దీనిలో మరో ఎజెండా లేదని దీనికి అందరం కట్టుబడి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీఓ సలాన చిరంజీవి, శివాల చిన్నయ్య, నందిగాం ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్య ధోరణి ఆరోపణల పర్వమే బదిలీకి కారణమా?

కొత్తూరు, జనవరి 25 ప్రభాతవార్త



కొత్తూరు మండల తహశీల్దార్ పాము బాలను కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేస్తూ జిల్లాకలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఆమదాలవలస తహశీల్దార్ వై.వి.పద్మావతిని డిప్యూటేషన్‌పై కొత్తూరు తహశీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ ఉత్తర్వులపై కొత్తూరు తహశీల్దార్ పాము బాల బుధవారం తన విధుల నుంచి బదిలీపై వెళ్లిపోయారు. ఇంత వరకు దీర్ఘకాలంగా సెలవులో ఉన్న ఆమదాలవలస తహశీల్దార్ వై.వి.పద్మావతి రెండు మూడు రోజుల్లో కొత్తూరు ఎఫ్ఎసి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు కొత్తూరు తహశీల్దార్ కార్యాలయ వర్గాలు ద్వారా తెలిసింది. మండలంలో ఇటీవల చోటు చేసుకున్న రెండు, మూడు భూవివాదాల్లో ఆమెపై కలెక్టర్‌కు పలు ఫిర్యాదులు అందడంతో ఆకస్మిక బదిలీ అయినట్లు గుసగుసలు వినబడుతున్నాయి. ఇటీవల మెట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మెట్టూరు బిట్ 1లో స్థలం కేటాయింపులో ఒక నిర్ణయానికి రాకపోవడం అధికార పార్టీలో రెండు వర్గాల ఒత్తిడి వలన జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణి అవలంభించిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. నిర్వాసితులు కాని వారికి అడ్డగోలుగా పట్టాలు మంజూరు చేసినట్లు జిల్లా అధికారులకు స్పందనలో పలువురు పలుమార్లు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా జిల్లా అధికారులు ఆదేశాలు అమలు చేయడంలో ఆమె నిర్లక్ష్య వైఖరి అవలంభించారన్న ఆరోపణలు కూడా ఉండనే ఉన్నాయి.

## ఓటు అనేది వజ్రాయుధం లాంటిది

జలుమూరు, జనవరి 25 ప్రభాతవార్త



మండలంలోని 13వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో చల్లవానిపేట కూడలి వరకు ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ర్యాలీ నిర్వహించిన స్థానిక ఎమ్మార్వో బి.సత్యం. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో బి.సత్యం మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని, ఓటు అనేది ప్రజాస్వామయ్యంలో వజ్రాయుధం లాంటిదని ఎమ్మార్వో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, ఎమ్మార్వో సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులు, సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి పౌరుని బాధ్యత



ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త

18ఏళ్లు వయస్సు నిండిన యువతీ యువకులు ఓటుహక్కు పొందడం ప్రతి పౌరుని బాధ్యత అని కోనేరు రంగారావు సంస్కరణ కమిటీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల అధికారి సుమబాల అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బిఎల్ఓలు, విఆర్వోలు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్‌లు బలివాడ శ్రీహరి, సదాశివుని గురుప్రసాద్, ఆర్ఐ కంచరాన శ్రావణ్‌కుమార్, విఆర్వో ఉప్పాడ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ, అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రొబిన్‌కుమార్‌పాడి, ఎ.రామకృష్ణ, పాండవ సంతోష్‌కుమార్, సీతమ్మ, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, లోకేష్, వరప్రసాద్, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాసెజ్ కోసం జనసేన పోరాటం

ఇచ్ఛాపురం, జనవరి 25 ప్రభాతవార్త



రత్తకన్న ఎల్‌సి గేటు రైల్వే నార్త్ కేబిన్ వద్ద అండర్ పాసెజ్ నిర్మాణం చేయాలని కోరుతూ జనసేన పార్టీ పోరాటం చేస్తుందని నియోజకవర్గ జనసేన నాయకులు దాసరి రాజు అన్నారు. రైల్వేగేటు సమస్యపై పార్టీకార్యాలయ ఆవరణలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి 15 నిమిషాలకు ఒక ట్రైన్ వస్తుండడంతో రైల్వే గేటు తరచూ వేస్తుండడం వల్ల ఆంధ్రా ఒరిస్సా సరిహద్దులోని సుమారు వంద గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, జనసైనికులు, వీరమహిళలు దృష్టికి తీసుకు రావడంతోఈ నెల 27 నుంచి అన్ని గ్రామాలకు వెళ్లి సంతక సేకరణ చేయాలని ఈ నెల 30న ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ డిఆర్ఎంకు భువనేశ్వర్ రైల్వే జిఎంకు, ఎంపి కింజరాపురామ్మోహన్‌నాయుడుకు వినతిపత్రాలుఅందించాలని నిర్ణయించారు. అండర్ పాసెజ్ నిర్మాణం కోసం శాంతియుతంగా ధర్నా చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, మత్స్యకార కార్యదర్శి నాగుల హరిబెహరా, రోకళ్ల భాస్కర్‌రెడ్డి, సంతోష్ మహర్ణ, ఢిల్లీ బిసాయి, కలియా గౌడో, కుమార్‌రాజు, డొంబురు, మోహన్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇలా వండితే పిల్లలు ఎలా తింటారు

### -నిర్వాకులను ప్రశ్నించిన అధికారులు

సంతబొమ్మాళి, జనవరి 25 ప్రభాతవార్త

రుచి పచి లేకుండా వంటలు చేస్తే విద్యార్థులు ఎలా తింటారని తహశీల్దార్ చలమయ్య, ఎంపీడిఓ ఉమాసుందరి వంట ఏజెన్సీ సభ్యులను నిలదీశారు. సంతబొమ్మాళి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పనితీరును పరిశీలించారు. ముందుగా వంటశాలలో వంట రుచులు అధికారులు స్వయంగా పరిశీలించి బాగులేకపోవడంతో పెదవి విరిచారు. ఇక మీదట ఇలా వండితే మీపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లులు భోజనాలు సమయంలో వచ్చి పిల్లలకు ఆహారం అందించి ఇబ్బంది పెడుతున్నారని హెచ్ఎం రామారావు అధికారులు దృష్టికి తేగా మీరెందుకు వస్తున్నారని కొంతమందిని అడిగారు. పిల్లలకు చాలి చాలని అన్నం పెడుతున్నారని అది కూడా రుచిగా ఉండడం లేదని పలువురు పిల్లలు తల్లులు అధికారులుకు తెలిపారు. ఇక మీదట ఇలా జరగకుండా చూడాలని ఉపాధ్యాయులను అధికారులు సూచించారు.

26-01Pg10exHMNWJQECS:Layout 1 1/26/23 1:09 AM Page 1






# ఉమన్ ప్రీమియర్‌లీగ్‌కు ఫ్రాంచైజీలు రూ.4670 కోట్ల బిడ్లు

**న్యూఢిల్లీ, జనవరి 25:** మహిళల ఐపిఎల్‌కోసం ఫ్రాంచైజీలనుంచి అనూహ్యస్పందన లభించింది. ఐదు ఫ్రాంచూజీల విజేతలు కలిపి బిసిసిఐ సైతం ఊహించనిస్థాయిలో 4669.99 కోట్లకు బిడ్లు దాఖలుచేసాయి. 2008లో పురుషులైపిఎల్‌ప్రారంభం కాగా అపుడు ఎనిమిది ఫ్రాంచైజీలకోసం దాఖలుచేసిన బిడ్లకంటే మహిళల ఐపిఎల్‌కు వచ్చిన బిడ్లమొత్తం ఎక్కువని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించారు. క్రికెట్‌చరిత్రలో ఇది చరిత్రాత్మకమైన రోజన్న జైషా మహిళల ఐపిఎల్ 2008లో ప్రారంభం అయిన పురుషుల ఐపిఎల్ రికార్డులను బద్దలు కొట్టిందన్నారు. మహిళల క్రికెట్‌లో విప్లవాత్మక మార్పులకు ఇది ఆరంభం అన్న ఆయన మహిళాక్రికెటర్లను మాత్రమే కాకుండా యావత్‌క్రీడా సమాజాన్ని ఇది మార్చివేస్తుందన్నారు. ఇప్పటి వరకూ డబ్ల్యు ఐపిఎల్ అని పిలుస్తున్న ఈలీగ్‌కు బిసిసిఐ విమెన్స్ ప్రీమియర్‌లీగ్‌గా పేరుపెట్టింది. ఈలీగ్ తొలిసీజన్‌లో ఐదు ఫ్రాంచైజీలు బరిలోకి వస్తున్నాయి. ఇందుకోసం అహ్మదాబాద్, ముంబయి, ఢిల్లీ, బెంగళూరు, లక్నో నగరాలను ఎంపికచేసారు. గౌతమ్ ఆదానికి చెందిన ఆదాని స్పోర్ట్స్‌లైన్‌ప్రైవేట్ లిమిటెడ్ అహ్మదాబాద్ ఫ్రాంచైజీని 1289 కోట్లకు దక్కించుకుంది. ముంబయి ఫ్రాంచైజీని 912 కోట్లకు ఇండియా వన్ స్పోర్ట్స్ సంస్థ రాబట్టింది బెంగళూరు ఫ్రాంచైజీని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు చెందిన రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ సంస్థ 901 కోట్లకు రాబట్టింది. ఢిల్లీ ఫ్రాంచైజీని జెఎస్‌డబ్ల్యు జిఎంఆర్‌క్రికెట్ సంస్థ 810 కోట్లకు కైవసంచేసుకుంది. లక్నోను రూ.757 కోట్లకు కాప్రి గ్లోబల్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ చేజిక్కించుకున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. 2008లో ఐపిఎల్ తొలి ఎడిషన్‌ప్రారంభం కాగా 8 ఫ్రాంచైజీలు కలిసి 2894కోట్లకు బిడ్లువేసాయి. 15 ఏళ్ల తర్వాత ఐదు ఫ్రాంచైజీల కోసమే భారీ స్థాయిలో 4669 కోట్లు బిడ్లు దాఖలుచేయడం విశేషం. 2023నుంచి 2027 వరకూ వుమన్‌ప్రీమియర్‌లీగ్ మీడియా హక్కులను బిసిసిఐ ఇదివరకే విక్రయించింది. వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.951 కోట్లకు ఈ లీగ్‌ప్రసార హక్కులను దక్కించుకుంది. మార్చినెలలో వుమన్‌ప్రీమియర్‌ను ప్రారంభించే అవకాశం ఉంది. తొలిసీజన్ సక్సెస్ అయితే భవిష్యత్తులోఫ్రాంచైజీలను పెంచడంతోపాటు లీగ్‌ను విస్తరించేఛాన్స్ ఉందనిజైషా వెల్లడించారు.

# రాహుల్ అతియాలకు ఖరీదైన బహుమతులు!

**ముంబయి:** టీమిండియా స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ తన చిరకాలప్రేయసి బాలివుడ్‌బ్యూటీ అతియా శెట్టిని పెళ్లిచేసుకున్న సంగతి తెలిసిందే. మహారాష్ట్రలోని ఖండాలలో జరిగిన ఈ వివాహానికి సన్నిహితులు స్నేహితులు హాజరయ్యారు. సునీల్‌శెట్టికి సన్నిహితంగా ఉండే షారూక్ ఖాన్, సల్మాన్‌ఖాన్‌లతోపాటు రాహుల్ సహ చరులు వరుణ్ ఆరోన్, ఉమేష్ యాదవ్‌లు పెళ్లికి వచ్చారు. అత్యంత అద్భుతమైన డిజైన్‌లు ఉన్న దుస్తులు ధరించిన ఈ జంట ఒక క్యాప్షన్ ఇచ్చింది. నీ వెలుగులో ఎలా ప్రేమించాలో నేర్చుకుంటా. ఈ రోజు మాకు అత్యంత విలువైనరోజు మాకెంతో ఇష్టమైన సన్నిహితులమధ్య మేం ఒక్కటయ్యాం. ఇది మా జీవితంలో మరిచిపోలేని రోజు. మీ ప్రేమ ఆశీర్వాదాలు మా ప్రయాణంలో తోడుగా ఉంటాయని అనుకుంటున్నామని రాసుకొచ్చారు. ఈ నూతన వధూవరులకు సినీ రాజకీయ క్రీడారంగ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. పెళ్లికి వెళ్లకపోయినా టీమిండియా మాజీ కెప్టెన్లు మహేంద్రసింగ్‌ధోనీ, విరాట్‌కోహ్లీలు భారీ బహుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. వీరితోపాటు పలువురుప్రముఖులు కూడా ఖరీదైన బహుమతులు ఇచ్చారని పలుఛానెల్స్ వెల్లడించాయి. ధోనీ తనకు ఎంతో ఇష్టమైన నింజా బైక్‌ను రాహుల్‌కుగిఫ్ట్‌గా ఇచ్చారు. దీని విలువ 80 లక్షలు. ఇక కోహ్లీ రూ.2.17 కోట్లవిలువచేసే బిఎండబ్ల్యు లగ్జరీకారు బహుమతిగా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక కట్నం కింద ముంబయిలోని రూ.50 కోట్లవిలువైన విలాసవంతమైన అపార్టుమెంట్‌ను సునీల్‌శెట్టి ఇచ్చాడని పలుకథనాలు వెలువడ్డాయి. జాకీష్రాఫ్ 30 లక్షల వాచ్, సల్మాన్‌ఖాన్ 1.64 కోట్ల ఆడికారు, అర్జున్‌కపూర్ 1.15 కోట్ల విలువైన వజ్రాల బ్రాస్‌లెట్‌లు వచ్చాయి. 2019నుంచే పీకల్లోతు ప్రేమలో పడిన ఇద్దరూ చివరకు ఒక్కటయ్యారు.

# వన్డేర్యాంకింగ్స్‌లో సిరాజ్ అదుర్స్

## స్టార్ బౌలర్లను వెనక్కినెట్టిన నంబర్‌వన్‌బౌలర్



**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి విడుదలచేసి వన్డేర్యాంకింగ్స్‌లో టీమిండియా యువపేసర్ మహ్మద్ సిరాజ్ అగ్రస్థానంలో నిలిచాడు. శ్రీలంక, కివీస్‌జట్లతో జరిగిన వన్డేసిరీస్‌లో సత్తాచాటిన ఈ హైదరాబాద్ పేసర్ ట్రెంట్ బైల్ట్, హేజిల్‌వుడ్‌లాంటి స్టార్ బౌలర్లను వెనక్కినెట్టి నంబర్‌వన్‌గా నిలిచాడు. 729 రేటింగ్ పాయింట్లతో సిరాజ్ తొలిస్థానంలో ఉంటే ఆస్ట్రేలియా పేసర్ హేజిల్‌వుడ్ 727 రేటింగ్ పాయింట్లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ 708 పాయింట్లతోమూడోస్థానంలోను నిలిచారు. భీకరఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్ నాలుగు వన్డేల్లో రెండుసెంచరీలు, ఒడబుల్‌సెంచరీ చేసి ర్యాంకింగ్స్‌లో టాప్‌పదిలోకి వెళ్లాడు. కివీస్‌పై తొలి వన్డేలోనే డబుల్‌సెంచరీమూడో వన్డేలో సెంచరీ బాదిన గిల్ ఏకంగా 20 స్థానాలు ఎగిసిపడి ఆరోస్థానంలోనిలిచాడు. కివీస్‌తోమూడు వన్డేల సిరీస్‌లో విఫలమయిన టీమిండియా మాజీ కెప్టెన్ కోహ్లీ ఒకస్థానం తగ్గి ఏడోస్థానానికి పడిపోగా సెంచరీతో రోహిత్‌శర్మ రెండుస్థానాలు మెరుగుపరుచుకుని ఎనిమిదోస్థానానికి చేరాడు. ఈ విభాగంలో పాక్ బ్యాటర్ బాబర్ ఆజమ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. కివీస్ సిరీస్‌ను 3:0తేడాతో పట్టేసిన టీమిండియా వన్డేరాంకింగ్స్‌లో ఇంగ్లండ్‌ను వెనక్కినెట్టినసంగతి తెలిసిందే.



# సూర్యభాయ్..ఐసిసి టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్

**న్యూఢిల్లీ:** భారత క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ చరిత్ర సృష్టించాడు. ఐసిసి టి20 ప్లేయర్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికైన తొలిభారతక్రికెటర్‌గా సూర్యనిలిచాడు. 2022లో 31 టి20 మ్యాచ్‌లు ఆడిన సూర్య 187.43 స్ట్రైక్‌రేట్, 46.56 సగటుతో 1164 పరుగులుచేసాడు. గత ఏడాది రెండు సెంచరీలు తొమ్మిది అర్ధసెంచరీలు బాదిన మిస్టర్ 360, ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోకొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత జట్టులో ఆలస్యంగా చోటు దక్కించుకున్న సూర్య అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదుర్కొన్న తొలి బంతికే సిక్స్‌బాది తన ఉద్దేశం ఘనంగా చాటాడు. మిగతా బ్యాటర్లుభయపడే ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సూర్య సిక్స్ బాదడం విశేషం. 2021లో భారత జట్టులోకి వచ్చిన సూర్య 2022లో జట్టుపై తన ముద్రవేసాడు. గతంలో ఎవ్వరూ ఆడని రీతిలో తనదైన శైలి షాట్లతో ఆకట్టుకున్నాడు. క్యాలెండర్‌సంవత్సరంలో టి20ల్లో వెయ్యికిపైగా పరుగులుచేసిన రెండో ఆటగాడు సూర్యకావడం గమనార్హం. బౌలర్ ఎలాంటి వాడయినా ఎంతటి కష్టమైన బంతిని వేసినా స్టాన్స్ మార్చుకుని అలవోకగా సిక్స్‌లుబాదే సూర్య గత ఏడాది 68 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఫార్మాట్ చరిత్రలో ఒక బ్యాటర్ అన్ని సిక్స్‌లు బాదడం ఇదే తొలిసారి. ఆసీస్‌గడ్డపై జరిగిన టి20 వరల్డ్‌కప్‌లోనూ సూర్య సత్తా చాటాడు. ఆరు ఇన్నింగ్స్‌లో మూడు అర్ధసెంచరీలుచేసాడు. మెగా టోర్నీలో దాదాపు 60 సగటు, 189.68 స్ట్రైక్‌రేట్‌తో 239 పరుగులుచేసాడు. టి20 ప్రపంచకప్ ముగిసాక భారత జట్టు న్యూజిలాండ్ జట్టు పర్యటనకువెళ్లగా కివీస్‌గడ్డపై సెంచరీతోమెరిసాడు. ఈ ఏడాదికూడా సూర్య శ్రీలంకతో జరిగిన టి20లో సెంచరీబాది తన ఘనతను మరోసారి చాటిచెప్పాడు.

# వన్డేల్లో టాప్ టీమిండియా

## -ఐసిసి ట్వీట్



**ముంబయి:** న్యూజిలాండ్‌తోజరిగిన వన్డేసిరీస్‌లోభారత్ మూడు మ్యాచ్‌లు నెగ్గి క్లీన్‌స్వీప్‌సాధించింది. శ్రీలంకను కూడా అదే మార్జిన్‌తో ఓడించిన టీమిండియా వరుసగా రెండు సిరీస్‌లు క్లీన్‌స్వీప్‌చేయడంతో వన్డేల్లో అగ్రస్థానానికి చేరింది. ఇండియా నంబర్‌వన్ ర్యాంక్డ్ వన్డే అంటూ ఐసిసి ట్వీట్‌చేసింది. భారత్ చేతిలో కివీస్ రెండో వన్డేలోను ఓడినతర్వాత ఇంగ్లండ్ మొదటి స్థానంలో ఉంది. కానీ మూడో వన్డేలో ఇంగ్లండ్‌నోడించిన రోమిత్‌సేననంబర్‌వన్ స్థానానికిపోయింది. భారత్‌చేతిలో మూడు మ్యాచ్‌ల్లో ఓడిన కివీస్ నాలుగోస్థానానికి పడిపోయింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో 114 రేటింగ్‌పాయింట్లు ఉంటే రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఖాతాలో 113రేటింగ్ పాయింట్లు ఉన్నాయి.

112 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా మూడోస్థానానికి చేరుకోగా కివీస్ 111 పాయింట్లతో నాలుగోస్థానానికి పడిపోయింది. దక్షిణాఫ్రికాతో ఇంగ్లండ్ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే ఇంగ్లీష్‌జట్టు భారత్‌ను వెనక్కినెట్టి వన్డేల్లో అగ్రస్థానానికి చేరింది. టి20ల్లో ఇప్పటికే అగ్రస్థానంలో ఉన్న భారత్ టెస్టుల్లోను నంబర్‌వన్ పొజిషన్‌కు చేరితే ఏకకాలంలో మూడు ఫార్మాట్లలో అగ్రస్థానంలో ఉండే అవకాశం వస్తుంది. రోహిత్‌సేన లాంగ్ ఫార్మాట్‌లోకూడా అగ్రస్థానానికి వెళ్లాలంటే ఫిబ్రవరి 9న ప్రారంభం అవుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాపై 2:0తేడాతో గెలవాల్సి ఉంటుంది. నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆసీస్ ఒక్క మ్యాచ్‌లో గెలిస్తే భారత్ 3:1తేడాతో ఆసీస్‌ను ఓడించాల్సి ఉంటుంది. అప్పుడు మూడు ఫార్మాట్లలోనూ నంబర్‌వన్‌జట్టుగా నిలుస్తుంది. ఈలోపు దక్షిణాఫ్రికాపై వన్డేల్లో ఇంగ్లండ్ క్లీన్‌స్వీప్‌చేయకుండా ఉండాలి. టి20ల్లోను ఇంగ్లండ్ భారత్ వెనకాలే ఉంది. భారత్‌ఖాతాలో 267 రేటింగ్ పాయింట్లు ఉంటే ఇంగ్లండ్‌ఖాతాలో 266 రేటింగ్ పాయింట్లున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో నంబర్‌వన్‌స్థానానికి రావాలంటే కివీస్‌పై టి20 సిరస్‌లోను భారత్ వన్డేసిరీస్ ఫలితాన్నే రిపీట్‌చేయాల్సి ఉంటుంది.

# వాణిజ్యం

# రెడ్ జోన్‌లో అదానీ స్టాక్స్

**ముంబై, జనవరి 25:** భారత వ్యాపార దిగ్గజం దశాబ్దాలుగా స్పష్టమైన స్టాక్ మానిప్యులేషన్, అకౌంటింగ్ మోసాల్లో పాల్గొన్నట్లు హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదించింది. దీనికి తోడు అదానీ గ్రూప్ కంపెనీ షేర్లను షాట్ చేయాలని సూచించింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదిక పెను సంచలనానికి దారితీసింది. దీంతో బిలియనీర్ అదానీకి చెందిన కంపెనీల షేర్లు రెడ్ జోన్‌లో ట్రేడ్ అవుతున్నాయి. పైగా ఇన్వెస్టర్లకు చెందిన వేల కోట్ల సంపద ఆవిరైంది. ఈ వ్యవహారంలో రెండేళ్లుగా ఫోరెన్సిక్ ఫైనాన్షియల్ రీసెర్చ్ సంస్థ తన విచారణను నిర్వహిస్తోంది. హిండెన్‌బర్గ్ ప్రకారం అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ గౌతమ్ అదానీ నికర విలువ సుమారు 120 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. పైగా గడచిన మూడేళ్లకాలంలో కుబేరుడి సంపద ఏకంగా 100 బిలియన్ డాలర్లకుపైగా పెరిగిందని నివేదిక తెలిపింది. ప్రధానంగా గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీ షేర్ ధరలు పెరుగుదల అదానీ సంపదను పెంచింది. కంపెనీల షేర్లు సగటున 819 శాతం పుంజుకున్నాయి. అదానీ గ్రూప్ వాస్తవ పరిస్థితులను లెక్కగట్టేందుకు రీసెర్చ్ సంస్థ అదానీ గ్రూప్ మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా అనేక మంది వ్యక్తులు పరిశోధన కోసం ఇంటర్వ్యూ చేసింది. కంపెనీకి చెందిన అనేక మంది వ్యక్తులు పరిశోధన కోసం ఇంటర్వ్యూ చేసింది. కంపెనీకి చెందిన అనేక డాక్యుమెంట్లను పరిశీలించింది. వీటిని పక్కనపెట్టి గ్రూప్ ఆర్థిక స్థితిని ఫేస్ వ్యాల్యూతో తీసుకున్నప్పటికీ ఏడు కీలకమైన లిస్టెడ్ కంపెనీలు 85శాతం నష్టాలను కలిగి ఉన్నాయి. కంపెనీల వాల్యుయేషన్ కూడా ఆకాశానికి తాకినట్లు అభిప్రాయపడింది. ఇంత భారీగా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ పవర్, అదానీ విల్మార్ షేర్లు 1-4శాతం నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఈ వార్తల నేపథ్యంలో ఏడుఅదానీ గ్రూప్ కంపెనీలు బుధవారం ఏకంగా రూ.46,086 కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. అదానీ టోటల్ గ్యాస్ రూ.12,366 కోట్లు, అదానీపోర్ట్స్ 8,342 కోట్ల రూపాయలు, అదానీ ట్రాన్స్‌మిషన్ 8,039 కోట్ల రూపాయల మేర బుధవారం ట్రేడింగ్‌లో నష్ట పోయాయి.



# రెండు ఐపిఒలకు సెబి అనుమతి

**న్యూఢిల్లీ, జనవరి 25:** సెబితాజాగా రెండు కంపెనీల పబ్లిక్ ఇష్యూలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటిలో ఎలక్ట్రానిక్ తయారీ సర్వీసులు అందించే ఎవలాన్ టెక్నాలజీస్, నిర్మాణ రంగ కంపెనీ ఉదయ్‌శివకుమార్ ఇన్‌ఫ్రా ఉన్నాయి. అయితే బీటూబీ పేమెంట్స్, సర్వీసుల సంస్థ పేమేట్ ఇండియా పబ్లిక్ ఇష్యూకి తాత్కాలికంగా బ్రేకులు వేసింది. ఈ నెల మొదట్లో మొబైల్ తయారీ కంపెనీ లావా ఇంటర్నేషనల్, ఓయో బ్రాండ్ ట్రావెల్ టెక్ సంస్థ ఒరావెల్ స్టేస్ లిమిటెడ్ ఐపిఒ దరఖాస్తులను కూడా తాజా సమాచారం కోసం సెబి తిప్పిపంపిన విషయం విదితమే. ఐపిఒలో భాగంగా ఎవలాన్ టెక్నాలజీస్ రూ.400 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీచేయనుంది. వీటిఇ జతగా మరో రూ.625 కోట్ల విలువైన




షేర్లను కూడా కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. ఈక్విటీ జారీ నిధులను రుణ చెల్లింపులు, వర్కింగ్ కేపిటల్, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. 1999లో ఏర్పాటైన ఎవలాన్ ఎండ్ టు ఎండ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ సర్వీసులను అందిస్తోంది. క్లయింట్ల జాబితాలో క్యోసన్ ఇండియా, జోనర్ సిస్టమ్స్ ఇంక్, కొలిన్స్ ఏరోస్పేస్, ఈఇన్ఫోచిప్స్, మెగ్గిట్, సిస్టెక్ కార్పొరేషన్ తదితరాలున్నాయి. బీటూబీ పేమెంట్స్, సర్వీసుల కంపెనీ పేమేట్ ఇండియా ఐపిఒ దరఖాస్తుకు సెబి బ్రేక్ వేసింది. కొన్ని అంశాలలో తాజా సమాచారంతో కూడిన మరో దరఖాస్తును తిరిగి దాఖలుచేయమంటూ ఆదేశించింది. కంపెనీ తొలుత 2022 మే నెలలో సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను దాఖలుచేసింది. తద్వారా రూ.1,500 కోట్ల సమీకరణ యోచనలో ఉంది. ప్రతిపాదిత దరఖాస్తు ప్రకారం, రూ.1,125 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. అంతేకాకుండా మరో రూ.375 కోట్ల విలువైన షేర్లను కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత ఇన్వెస్టర్లు విక్రయానికి ఉంచనున్నారు. కంపెనీ క్రెడిట్ కార్డు దిగ్గజం వీసాతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, జనవరి 25:** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్ని ఆర్థిక మాంద్య పరిస్థితులు బంగారం ధరలపై ప్రభావం చూపి కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక తాజాగా ఇండియన్ మార్కెట్లో బంగారం ధరలు 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.350 పెరిగింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.380 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.57,490గా ఉంది. హైదరాబాద్‌లో జనవరి 15వ తేదీన రూ.52,010గా ఉండగా, 10 రోజుల్లో రూ.690 పెరిగి రూ.52,700వద్ద ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,850 గా ఉండగా, 24క్యారెట్ల బంగారం ధర రూ.57,650గా ఉంది. ముంబైలో బంగారం ధర 22 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.52,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.57,490గా ఉంది. ఇక అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ ధర ఔన్స్‌కు 1938 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతో, జాతీయంగాను ధరల ప్రభావం కనిపిస్తుంది. గత రెండు నెలల్లో బంగారం దాదాపు 7వేల రూపాయలకు పైగా పెరగడం విశేషం. ఇక బంగారం ధరలు దూకుడు ఈ విధంగానే కొనసాగుతుందని, మరింత బంగారం ధర పెరిగే అవకాశం ఉందని తాజా పరిణామాలను బట్టి నిపుణులు విశ్లేషిస్తున్నారు. బంగారం



కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు ధరలు ఆలోచించుకొని నిర్ణయం తీసుకోవాలని సలహా ఇస్తున్నారు.

# స్టార్టప్స్‌ల్లో తగ్గిన విదేశీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జనవరి 25:** దేశీయ స్టార్టప్స్‌లోకి వెంచర్ కేపిటల్ (విసి) పెట్టుబడులు గతేడాది 38శాతం క్షీణించాయి. ఆర్థిక అనిశ్చితి, మార్కెట్ ఒడుదుడుకులవల్ల నిధుల సమీకరణ, పెట్టుబడుల కార్యకలాపాలపై ప్రభావం పడడమే ఇందుకు కారణం. డేటా అనలిటిక్స్ సంస్థ గోబల్ డేటా విడుదల చేసిన ప్రకటనలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 2021లో 33.8బిలియన్ డాలర్ల విలువ చేసే 1,715 డీల్స్ కుదరగా 2022లో 1,726 ఒప్పందాలు కుదిరినా పెట్టుబడుల పరిమాణం 20.9 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. విసి పెట్టుబడుల పరిమాణం, విలువపరంగా చైనా తర్వాత ఆసియా-పసిఫిక్ దేశాల్లో భారత్ కీలక మార్కెట్‌గా ఉందని గ్లోబల్‌డేటా లీడ్ అనలిస్ట్ అరోజ్యోతి బోస్ అన్నారు. అంతర్జాతీయంగా టాప్ 4 మార్కెట్లలో ఒకటిగా ఉందని పేర్కొన్నారు. 2022లో అంతర్జాతీయంగా విసి ఫండింగ్‌లో విలువపరంగా 5.1శాతం, పరిమాణం పరంగా 6.3 శాతం మేర భారత్‌వాటా దక్కించుకుంది. అమెరికా, బ్రిటన్, చైనాలో 2022లో డీల్స్ పరిమాణం క్షీణించగా, భారత్ మాత్రం 0.6శాతం వృద్ధితో ప్రత్యేకంగా నిలిచింది. గ్లోబల్‌డేటా ప్రకారం 2021లో విసి ఫండింగ్ డీల్ సగటు విలువ 19.7బిలియన్ డాలర్లుగా ఉండగా, 2022లో 12.1 మిలియన్ డాలర్లకు తగ్గింది. అలాగే 100 మిలియన్ డాలర్లపైగా విలువ చేసే ఒప్పందాల సంఖ్య 2021లో 86గా ఉండగా, గతేడాది 42కి తగ్గింది. ఇన్వెస్టర్లకు గణనీయంగా రాబడులు ఇవ్వగలిగే కంపెనీల కొరత కూడా విసి పెట్టుబడుల తగ్గుదలకు కారణమైందని బోస్ వివరించారు.

# మైక్రోసాఫ్ట్ సేవలకు బ్రేక్..

**వాషింగ్టన్, జనవరి 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా అంతరాయం కలిగింది. భారత్ సహా పలు దేశాల్లో అవుట్‌లుక్, ఎంఎస్ టీమ్స్, అజ్యూర్, మైక్రోసాఫ్ట్ 365 వంటి సేవలు బుధవారం పనిచేయలేదు. దీంతో వేలాది యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై మైక్రోసాఫ్ట్ దర్యాప్తు చేపట్టింది. అయితే ఎంతమంది యూజర్లపై దీని ప్రభావం పడిందనేది సంస్థ వెల్లడించలేదు. భారత్‌తోపాటు జపాన్, ఆస్ట్రేలియా, బ్రిటన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లో ఈ సేవలకు అంతరాయం కలిగింది. అవుట్‌లుక్ వెబ్‌సైట్ రీఫ్రెష్ అవడం లేదని, ఇ-మెయిల్లు రావడం లేదని పలువురు యూజర్లు సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదులు చేశారు. మైక్రోసాఫ్ట్ టీమ్స్ పని చేయడం లేదని భారత్‌లో 3700 మంది యూజర్లు ఫిర్యాదులు చేసినట్లు డౌన్‌డిటెక్టర్‌డాట్‌కామ్ వెబ్‌సైట్ వెల్లడించింది. జపాన్‌లో 900 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపింది. టీమ్స్ నుంచి కాల్స్, మెసేజ్‌లు చేయలేక పోతున్నామని పలువురు ట్వీట్లు చేస్తున్నారు. అవుట్‌లుక్, టీమ్స్ మాత్రమే కాకుండా, మైక్రోసాఫ్ట్‌లోని ఇతర సేవలు కూడా పనిచేయడం లేదని కొందరు యూజర్లు ఆరోపిస్తున్నారు. దీనిపై మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ స్పందించింది. సమస్యకు గల కారణాలను అన్వేషిస్తున్నట్లు తెలిపింది. సాంకేతికలోపం కారణంగా ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోం ది. ప్రపంచ వ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ టీమ్స్‌కు 28 కోట్లకుపైగా యూజర్లు ఉన్నారు. బిజినెస్‌లు, స్కూళ్లలో దీన్ని ఎక్కువగా వినియోగిస్తున్నారు.




# అమెరికాలోనూ గూగుల్‌కు చిక్కులే!

**వాషింగ్టన్, జనవరి 25:** టెక్ దిగ్గజం గూగుల్‌కు అమెరికాలోనూ చిక్కులు మొదలయ్యాయి. భారత్ తరహాలోనే అమెరికా ప్రభుత్వం కూడా గూగుల్ ఆన్‌లైన్ యాడ్ మార్కెట్ విధానాలను తప్పుబట్టింది. ఈ మేరకు ఎనిమిది రాష్ట్రాలతో కలిసి అక్కడి కేంద్ర ప్రభుత్వ న్యాయ విభాగం కోర్టులో దావా వేసింది. ఆన్‌లైన్ యాడ్ మార్కెట్‌లో ప్రత్యర్థులను తొలగించేందుకు గూగుల్ ప్రయత్నిస్తోందని ప్రభుత్వం దావాలో ఆరోపించింది. పోటీ సంస్థల్ని కొనుగోలు చేయడం లేదా వారి ఉత్పత్తులను వినియోగించే ప్రక్రియను కస్టమర్లకు కష్టతరం చేయడం ద్వారా గూగుల్ తమ బాధ్యతాయుతమైన పాత్రను దుర్వినియోగం చేస్తోందని పేర్కొంది. గత దశాబ్దాన్నర కాలంగా హద్దులేని వృద్ధిని సాధించిన టెక్ కంపెనీల గుత్తాధిపత్యాన్ని నియంత్రించేందుకు అమెరికా సిద్ధమైంది.




ఈ మేకు అనుసరిస్తున్న విధానంలో భాగంగానే గూగుల్ పై తాజా చర్యలకు ఉపక్రమించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ స్వేచ్ఛామార్కెట్ విధానాలపైనే ఆధారపడి ఉందని అటార్నీ జనరల్ మెరిక్ గార్లాండ్ అన్నారు. కానీ గూగుల్ గుత్తాధిపత్యం వల్ల అది దెబ్బతింటోందని వాపోయారు. ఇలాంటి లోపభూయిష్ఠ విధానాలు ఆవిష్కరణలను అణచివేస్తాయన్నారు. అధిక ధరలు ఉత్పత్తి దారులు, కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తాయని పేర్కొన్నారు. గత 15యేళ్లుగా గూగుల్ పోటీ వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఫలితంగా ప్రత్యర్థి టెక్నాలజీల పురోగతిని నిలువరించిందని తెలిపారు. ప్రకటనదారులు, పబ్లిషర్లు తమ ఉత్పత్తులు మాత్రమే వినియోగించేలా ఆన్‌లైన్‌విధానాలను తారుమారు చేసిందని ఆరోపించారు.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 25:** దేశీయస్టాక్ మార్కెట్లు బుధవారం అనూహ్యంగా నష్టాల్లో కూరుకుపోయాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు అదే ధోరణిని కొనసాగించాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 800 పాయింట్లకుపైగా నష్టపోయింది. నిఫ్టీ కూడా 17,900 దిగువన ట్రేడయింది. బుధవారం ప్రధానంగా బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, మెటల్, ఫార్మా రంగాల్లోని షేర్లలో తీవ్ర అమ్మకాల ఒత్తిడి నెలకొంది. ఈ కారణంగా ఇన్వెస్టర్లు దాదాపుగా రూ.4 లక్షల కోట్లు కోల్పోయారు. బిఎస్‌ఇ మార్కెట్ విలువ ఆవిరికావడంతో మార్కెట్లు కుప్పకూలాయి. లక్షల కోట్లు పోగొట్టుకున్న ఇన్వెస్టర్లు షాక్‌లో ఉన్నారు. చివరికి సెన్సెక్స్ 773.69 పాయింట్లు నష్టపోయి 60,205.06 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 226.35 పాయింట్లు క్షీణించి17,891.95 పాయింట్ల వద్ద నిలిచింది. హిండాల్కో, మారుతీ సుజుకీ, బజాజ్ ఆటో, హిందుస్థాన్ యూనిలీవర్, ఓఎన్‌జిసి, ఐటిసి, టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హీరోమోటోకార్ప్, బ్రిటానియా, ఎన్‌టిపిసి, ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, సిప్లా, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్‌అండ్‌టి, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు మరిన్ని కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. జనవరిలో ఎఫ్‌అండ్‌ఒ గడువు ముగిసే రోజున భారతీయ మార్కెట్లు భారీ క్షీణతను చవిచూస్తున్నాయని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రీసెర్చ్ హెచ్ తెలిపారు. దీనికి తోడూ యూనియన్ బడ్జెట్‌కు ముందు మార్కెట్లలో కొంత గందరగోళం నెలకొందని ఆయన అభిప్రాయపడ్డారు. 2022లో కూడా మార్కెట్లు జనవరి చివరి వారాల్లో క్షీణతను నమోదు చేసినట్లు గుర్తుచేశారు. బడ్జెట్ తర్వాత వచ్చే పదునైన ర్యాలీకి ముందు మార్కెట్ల పతనం ఇన్వెస్టర్లకు కొనుగోలు అవకాశాలను కల్పించవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.